ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, ఫిబ్రవరి 22, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- II నంబరు -- 4

శక సంవత్సరము - 1929, ఫాల్గుణం - 3

## FRIDAY, THE 22nd FEBRUARY, 2008

## 12 L.A. XIII S. VOL-- II No. - 4

**3 - Phalgun, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాథరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

(పదమూడవ సమావేశము : పదవ రోజు)

శుక్రవారము, ఫిబ్రవరి **22, 2008**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. ప్రకటన

టి.ఆర్.ఎస్. పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము –1)

5. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రము

6. సభా సమక్షము నందు పెట్టబడిన పత్రము

7. సంతాప ప్రతిపాదనలు

8. **2008-2009** సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ (మూడవ రోజు)

9. అనధికార తీర్మానములు


శ్రీ పాటూరు రామయ్య : అధ్యక్షా

"ఎస్.సి.లు, ఎస్.టి.లు, బి.సి.లకు, అల్ప సంఖ్యాక వర్గాల వారికీ జనాభాలో వారి వారి నిష్పత్తికి అనుగుణంగా నిధులను కేటాయించేందుకూ ఎస్.సి.లు, ఎస్.టి.ల విషయంలో చేసిన విధంగా అల్ప సంఖ్యాక వర్గాలకు కూడా ఉప ప్రణాళిక రూపొందించేందుకూ, మహిళల, వికలాంగుల ప్రత్యేక సమస్యలను దృష్టిలో వుంచుకుని ప్రస్తుత బడ్జెటులో వారికి కేటాయింపులను పెంచేందుకూ తక్షణ చర్యలను తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది. "

శ్రీ సున్నం రాజయ్య :

"వృత్తులను పరిరక్షించేందుకు, చేతి వృత్తుల వారి సంక్షేమం కొరకు బడ్జెటులో నిధులను పెంచేందుకూ, వారి ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలను రూపొందించేందుకూ, చేతి వృత్తుల వారి సమస్యలను అధ్యయనం చేసేందుకు నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయుటకూ, ప్రతి కుటుంబానికి గృహాన్ని , **2.5** ఎకరాల మాగాణి భూమి లేదా **5** ఎకరాల మెట్టభూమిని ఇచ్చేందుకూ, పింఛనులు ఇచ్చేందుకూ, పని షెడ్లు, ఉమ్మడి షెడ్లు నిర్మించేందుకూ, పావలా వడ్డీకే ఋణాలను ఇచ్చేందుకూ, వృత్తులపై విధిస్తున్న పన్నును రద్దు చేసేందుకూ, ఉచిత బీమా సౌకర్యం కల్పించేందుకూ, ప్రమాదాలలో మరణించిన వారికి రూ. **2.00** లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేందుకూ, వారిపై జరుగుతున్న సామాజిక దాడులను, అత్యాచారాలను, సాంఘిక బహిష్కరణలను నిరోధించేందుకూ తక్షణ చర్యలను తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది. "

------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR SPEAKER: Adjournment motions have been received quite number today. The first adjournment motion given notice of by Smt Padala Aruna Garu and others regarding problems being faced by women due to shortage of cooking gas and cylinders in the State is disallowed.

The second adjournment motion given notice of by Dr G Vijay Rama Rao Garu and others regarding the need to adopt a resolution for separate Telangana State is disallowed.

The third adjournment motion given notice of Sri Nomula Narsimhaiah Garu and others regarding the abnormal increase of prices of essential commodities and shortage of cooking gas and cylinders causing inconvenience to the people is also disallowed.

The fourth adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the measures to be taken for regularization of the services of contract employees working in all sectors is disallowed.

The fifth adjournment motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the ban to release "Al-Risala" film in Andhra Pradesh State which is against Islam and hurting the sentiments of the Muslims is disallowed.

The sixth adjournment motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding provision of budget for providing pension and reservations in education and employment for disabled persons in the State is disallowed.

The seventh adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the drinking water problem in all villages in Metpally constituency is disallowed.

The eighth and last adjournment motion given notice of by Sri Gummadi Narsaiah Garu regarding the demolition of houses of poor people who are staying for more than 15 years at Muzafer Ahmed Nagar (Miyapur) Village in Sherilingampally-Mandal is also disallowed.

All these issues can be answered in the Budget. Leave it to Budget and continue. We will give it under 344. 344 will be taking up. Earlier, it was 304, now it is 344.

డా.ఎన్ జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూల్)ః సార్ గ్యాస్ కనెక్షను ఇవ్వడం లేదు. మహిళలు ఇబ్బందులు పడుతున్నారు……

డా.జి.విజయరామారావు(ఘనాపూర్)ః ఈ రోజైనా తెలంగాణాపై ప్రభుత్వాన్ని తీర్మానం ప్రవేశపెట్టమనండి సార్…… ఎన్ని రోజులు పెండింగ్‌లో పెడతారు సార్? …….

(ఈ దశలో తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు ప్లకార్డులు చేతపట్టుకొని స్పీకర్‌పోడియం వద్దకు చేరుకుని జై తెలంగాణా……. జై జై తెలంగాణా……అంటూ నినాదాలు చేయసాగారు.)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు " గ్యాస్ కనెక్షన్ల జాడ లేదు - మహిళల కష్టాలకు అంతు లేదు" అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ తమ స్థానాల వద్ద నిలబడ్డారు)

Mr Speaker: We will take it up under 344. జనార్ధన రెడ్డి గారూ, మనం దానిగురించి304 క్రింద చర్చించటానికి మొదటి రోజునే నిర్ణయం తీసుకున్నాము. గతంలో 304 ఏదైతే వుందో ఇప్పుడు అది 344 ఐంది. కనుక 344 క్రింద దానిని టేకప్ చేద్దాము.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి సార్......

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి): సార్, కంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులు రెగ్యులరైజ్ చేయడం లేదు సార్ ఈ ప్రభుత్వం.......

Mr Speaker: Khan Saab, the Home Minister will have a meeting with you. Then, we will sort it out. Dayakar Rao Garu గ్యాస్ ఇష్యూ రెయిజ్ చేయటానికి మీకు రెండు ఆప్షన్స్ వున్నాయి. ఈ రోజు జరిగే బడ్జెట్ డిస్కషన్‌లో మీ పార్టీకి చెందిన దేవేందర్ గౌడ్‌గారే ఫస్ట్ స్పీకర్. అందులో మీ పార్టీ అభిప్రాయాలు చెప్పవచ్చు. ఇక రెండవ ఆప్షన్ 344 క్రింద కూడా దానిని టేకప్ చేద్దాము. అప్పుడు కూడా మీరు మాట్లాడవచ్చు. You have two options. One- 344can be taken up and the 2nd-You can take in budget. In 344 you can take up. .Please sit down. You have option in budget. దయచేసి కూర్చోండి. Khan Saab, you discuss with Home Minister. I will request the Home Minister to have a meeting with you. It will be sorted out. The Minister will have a meeting with you.

Vijay Rama Rao Garu, the same Issue.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఈ రోజు సినిమా విడుదలను నిలుపుదల చేసి మనం ఒకసారి సినిమాను చూసిన తరువాత దాని గురించి పరిశీలిస్తాం. We will have a meeting.

(పోడియం వద్దనున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు "2004 ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పొత్తు అధికారం కోసమా తెలంగాణా కోసమా" అని నినాదాలు చేయసాగారు)

డా.జి.విజయరామారావు: తెలంగాణాపై తీర్మానం చేయమనండి సార్ గవర్నమెంటును...... తెలంగాణ కావాలని గతంలో తమరు కూడా చెప్పారు సార్......

మిస్టర్ స్పీకర్: మీరు తీర్మానం కావాలంటున్నారు. నేను సభ నడవాలంటున్నాను. సభ నడిచేసమయంలో మీ తీర్మానం గురించి ప్రస్తావించండి...... మీరు దాని గురించి డిమాండ్ పెట్టండి...... నేను నిన్న చెప్పాను...... మొన్నచెప్పాను..... ఈ రోజు కూడా అదే చెబుతున్నాను.

మీరు సభలో చర్చలు జరిగేటట్లు సహకరించి ఆ చర్చల్లో మీరు పాల్గొని మీ డిమాండ్లు ఆ చర్చలో పెట్టండి. Vijay Rama Rao Garu This has become a routine. It is not good. Avail the

opportunity, make use of all this. Try to focus your issues through debate and discussions, not through disruptions

(స్పీకర్ పోడియం వద్దనున్న తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు " తెలంగాణా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు నోరు విప్పాలి"...... ' జై తెలంగాణా........ జైజై తెలంగాణా'...... అంటూ నినాదాలు చేశారు)

డా. జి.విజయరామారావుః సార్ గతంలో తెలంగాణా కావాలని తమరు కూడా సంతకం పెట్టారు..... ఢిల్లీకి వెళ్లిన బృందంలో తమరు కూడా వున్నారు సార్.......

మిస్టర్స్పీకర్ః మీరు మాట్లాడిన విషయాలు రికార్డులపై రావటం లేదు. దాని వల్ల ఉపయోగం వుండదు. ఇదే శాసనసభలో జరిగేచర్చలలో పార్టిసిపేట్ చేసి మీ డిమాండ్స్ చెప్పమని నేను మొదటి రోజు నుంచీ చెబుతున్నాను. ఈ రోజు కూడా చెబుతున్నాను. మీకు మాట్లాడే అవకాశముంది. ఈ రోజు బడ్జెట్పై జరిగే చర్చలో మీరేసెకండ్స్పీకర్. దేవేందర్ గౌడ్ గారు మాట్లాడిన తరువాత మీరే మాట్లాడతారు. కావాలంటే పది నిమిషాల టైం ఎక్కువ తీసుకొని మీరు ఏమి మాట్లాడాలనుకున్నా అప్పుడు మాట్లాడండి.

ఉ.8.40

(గ్యాస్ సబ్సిడీకి దిక్కేది – ఇచ్చిన హామీలకు విలువేది, గ్యాస్ మాటలు కట్టిపెట్టండి – మహిళలకు మేలు తలపెట్టండి, గ్యాస్ కనెక్షన్ల జాడే లేదు – మహిళల కష్టాలకు అంతే లేదు అని వ్రాసివున్న పేపర్ బ్యానర్లను తెలుగుదేశం పార్టీ సభ్యులు సభలో ప్రదర్శించారు.)

(2004 ఎన్నికలలో కాంగ్రెస్–టిఆర్యస్ పొత్తు అధికారం కోసమా, తెలంగాణా కోసమా, అసెంబ్లీలో తెలంగాణాపై తీర్మానం చేయాలి, తెలంగాణా అడిగితే సస్పెండ్ చేస్తారా, మంత్రి పదవులు కావాలా, మాతృభూమి కావాలా తేల్చుకోండి, జై తెలంగాణా, జై జై తెలంగాణా – అంటూ పోడియం దగ్గర వున్న టిఆర్యస్ పార్టీ సభ్యులు గట్టిగా నినాదాలు చేస్తున్నారు. )

డా. జి. విజయరామారావు ః అధ్యక్షా, ఇది మీరు గతంలో లేవనెత్తిన అంశమే సార్, మేము కొత్తగా అడగడం లేదు.

మిస్టర్ స్పీకర్ ః నేను కేవలం మిమ్ములను అప్పీలు చేయగలుగుతాను, మీకున్న అవకాశాల గురించి అవగాహన కల్పించగలుగుతాను . దయచేసి ఆ అవకాశాలను వినియోగించుకోమని మనవి చేస్తున్నాను. You avail the opportunity, this is wonderful opportunity.

డా. జి. విజయరామారావు ః తెలంగాణాపై ఈ అసెంబ్లీలో తీర్మానం చేయడం ద్వారా మా grievance ను address చేయండి సార్.

MR. SPEAKER : Today's Agenda is very clear. Immediately after Question Hour, మీ అంశమే వుంది. You discuss that. ఏమీ జరగదంటే nothing I can do. Kindly go back to your seats.

డా. జి. విజయరామారావు ః గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 41 మంది శాసనసభ్యులు తెలంగాణా గురించి అడగలేదా సార్? గతంలో కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన అంశమే కదా ఇది .

మిస్టర్ స్పీకర్ ః విజయరామారావుగారూ, ఈరోజు శుక్రవారం . Friday is supposed to be the Members' day. ఈరోజు నాన్ అఫీషియల్ రెజల్యూషన్స్‌లో కొన్ని మూవ్ అయి వున్నాయి. వాటిల్లో మాట్లాడండి. If you are a particular insistent on a Resolution, you can always move your own Resolution. మీకు ఆ ప్రొవిజను వుంది. Nobody is stopping you. ఈ సభలో ఆ రెజల్యూషన్ గతంలో కూడా మూవ్ అయింది. Non-official Resolution has been moved. You avail that opportunity

డా. జి. విజయరామారావు ః గతంలో కాంగ్రెస్ పార్టీ కూడా ఈ అంశాన్ని లేవనెత్తింది, మీరు కూడా ఆవిధంగా అడిగిన వారిలో వున్నారు సార్.

MR. SPEAKER : Today is your day, you have an opportunity, avail it.

డా. జి. విజయరామారావు ః మీరు మా రక్షణకు రావాలి సార్ , ఆనాడు సంతకాలు చేసిన వ్యక్తిగా మీరు మారక్షణకు రావాలి , మీరు కూడా ఈ అంశాన్ని గతంలో లేవనెత్తారు సార్.

మిస్టర్ స్పీకర్ ః విజయరామారావుగారూ, నేను మీ రక్షణకు వస్తున్నాను, ఈ సభలో మీకు ఏఏ అవకాశాలున్నాయో అవగాహన కలుగజేస్తున్నాను. you have to avail . When can I come to your rescue? when you respond to my suggestions , నేను ఇచ్చి న సలహాలలో ఏదో ఒకటి మీరు పాటిస్తే కదా . You can move a Non-official Resolution, nobody is stopping you. Kindly think about it. Friday is a day where you have an option to move a Non-official Resolution. Use it, avail it. Already we lost 15 minutes.

(పోడియం దగ్గర వున్న టిఆర్‌యస్ పార్టీ సభ్యులు – తెలంగాణా కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా నోరు విప్పండి, తెలంగాణా కాంగ్రెస్ మంత్రుల్లారా నోరు విప్పండి, తెలంగాణా అంటే టెర్రరిస్టులంటారా, తెలంగాణాలో అసెంబ్లీపై తీర్మానం చేయాలి – అంటూ గట్టిగా నినాదాలు చేశారు. )

మిస్టర్ స్పీకర్ ః ప్రొద్దున నేను వచ్చి ఇక్కడ కూర్చోగానే రోజూ similar appeal. This is not good, let us move on with the Agenda. మీరు ఇచ్చిన ఎజెండానే కదా ఇది ! ముందు ప్రశ్నోత్తరాలు కానివ్వండి, తర్వాత బడ్జెటుపై చర్చ వుంటుంది. బడ్జెటులో you can avail your opportunity.

డా. జి. విజయరామారావు ః గతంలో మీరు అడిగిన అంశమే కదా సార్ ఇది, మీరు లేవనెత్తిన అంశమే కదా సార్ . మీరు ఢిల్లీకి తీసుకెళ్లిన అంశమే కదా సార్ . గతంలో మీరు డిమాండ్ చేసిన అంశమే కదా సార్. ఆనాడు మీరు కూడా సంతకం చేశారు సార్.

MR. SPEAKER : Well, I tried my best. Let us sort it out. Now, the House is adjourned for 15 minutes.

(The House, then adjourned at 8.45 a.m. for 15 minutes.)

(The House re-assembled at 9.03 a.m., with Hon'ble Speaker in the Chair)

(టిఆర్ఎస్ సభ్యులు జై తెలంగాణా జై జై తెలంగాణా, తెలంగాణా అడిగితే సస్పెండ్ చేస్తారా అని పోడియం వద్ద నినాదాలుచేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR.SPEAKER: Question Hour will be continued. Now first Question. I request the Hon'ble Members near the Podium to go back to their seats)

DR. G.VIJAYARAMA RAO: We demand resolution Sir. There is no change in our demand.

(టిఆర్ఎస్ సభ్యులు 2004 ఎన్నికలలో కాంగ్రెసు, టిఆర్ఎస్ పొత్తు అధికారం కోసమా, తెలంగాణా కోసమా అని పోడియం వద్ద నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్: మీరు సభలో ఉండి మాట్లాడండి. In spite of my appeal you say that there is no change in your stand. Then there is no option. We have appealed to you, but you refused. Do you want to continue with your attitude in spite of my appeal?

(డా.ఎ . చంద్రశేఖర్, శ్రీ ఇ.రవీందర్ రెడ్డి పోడియం వద్ద పడుకొని నిరసన తెలిపారు.)

Kindly understand. You participate in the demand. You put forward your views. This is an opportunity for you. Whatever your demand is, kindly put forward during discussion, not through disruption.

(టిఆర్ఎస్ సభ్యులు 2004 ఎన్నికలలో కాంగ్రెసు, టిఆర్ఎస్ పొత్తు అధికారం కోసమా, తెలంగాణా కోసమా అని పోడియం వద్ద నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

Please go back to your seats. Minister Garu, well, the House has no option but to name the Hon'ble Members. Minister Garu, please move the motion.

(టిఆర్ఎస్ సభ్యులు తెలంగాణా అడిగితే ఆంధ్ర మంత్రితో సస్పెండ్ చేయిస్తారా అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా అనేక వర్గాలకు సంబంధించిన ప్రజల సమస్యలను ప్రస్తావించడానికి సభలో ఉండే సభ్యులు సమాచారం రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు ప్రతి రోజు సభా సమయం వృధా కావడం సభ్యులకు చాలా ఆందోళన కలిగిస్తుంది. ఇది ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించడంలో అడ్డుకోవడం తప్ప ఇంకొకటి కాదని భావిస్తూ, ఇటువంటి పరిస్థితికి దారి తీయడానికి కారణమైన టిఆర్ఎస్ సభ్యులు విరమించుకోవాలని పదే పదే విజ్ఞప్తి చేసినా సభను అడ్డుకుంటున్నారు. అందుచేత ఇది మాకు ఇష్టం లేకపోయినా రాష్ట్ర ప్రజలందరి ప్రయోజనాల కోసం సభలో చేస్తున్న ప్రయత్నానికి విఘాతం కలగకుండా ఉండడం కోసం ఈ తీర్మానం .

# ప్రకటన

## టి.ఆర్.ఎస్. పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

Sir, I beg to move:

"That under sub-rule (2) of rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for two days, i.e., 22nd and 25th February, 2008.

Sri A.Chandrasekhar
Sri V.Laxmikantha Rao
Sri K.Nagesh
Sri N.Narsimha Reddy
Smt. M.Padma Devender Reddy
Sri E.Rajender
Sri E.Ravindra Reddy
Sri G.Vijayarama Rao
Sri T.Harish Rao"

MR.SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for two days, i.e., 22nd and 25th February, 2008.

Sri A.Chandrasekhar
Sri V.Laxmikantha Rao
Sri K.Nagesh
Sri N.Narsimha Reddy
Smt. M.Padma Devender Reddy
Sri E.Rajender
Sri E.Ravindra Reddy
Sri G.Vijayarama Rao
Sri T.Harish Rao"

(Pause)

The motion was adopted and the Members named were suspended from the service of the House for two days on 22nd and 25th February, 2008.

మిస్టర్ స్పీకర్ః గౌరవ సభ్యులు దయచేసి ప్లీజ్ లీవ్ ది హౌస్. Members who have been suspended, kindly leave the House.

(Marshals entered the House and took the Members out of the House)

ఉ.9.10

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, వంట గ్యాస్ కు సంబంధించి గవర్నమెంట్ హామీ ఇచ్చింది.

మిస్టర్ స్పీకర్: మిగతా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ పైన బడ్జెట్ పైన మాట్లాడేటప్పుడు చెప్పండి. వంట గ్యాస్ పైన, కాంట్రాక్ట్ లేబర్ పైన, ఇష్యూ ఏదైనా సరే మీకు మాట్లాడడానికి స్కోప్ ఉంటుంది.

(అంతరాయం)

ఇప్పటికే నలభై అయిదు నిమిషాలు అయ్యింది. వెంకట్ రెడ్డి గారికి మరియు ఇతర సి.పి.ఐ సభ్యులకి నా అపీల్ ఏమిటంటే, మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌పై మీకు మాట్లాడడానికి స్కోప్ ఉంది.

(అంతరాయం)

You are all aware. పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో మీరు చూస్తున్నారు. ఈ విధంగా చేస్తే nothing will going on record.

(అంతరాయం)

కిషన్ రెడ్డి గారు! మీరు హక్కుల గురించి మాట్లాడతారేంటి? మీకు మాక్సిమమ్ ఆపర్ట్యూనిటీస్ ఇచ్చాము. మీరు రికార్డ్‌లో చూడండి. గవర్నర్ ప్రసంగం పై మీరు నలభై నిమిషాలు మాట్లాడారు. సమస్య పరిష్కారం కాకపోతే మీరు ఆవేదన చెందండి.

(అంతరాయం)

మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. గత పది రోజుల నుండి అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వస్తున్నాయి. Each and every adjournment motion has been addressed. కొన్ని స్టేట్‌మెంట్ రూపంగా, కొన్ని రూల్. 344 క్రింద చర్చించడానికి రెడీగా ఉన్నాయి. మీకు స్కోప్ చూపించాను. Same thing for Kishan Reddy garu also. మీరు బడ్జెట్ పైన మాట్లాడేటప్పుడు అడగండి. మీరు ఆ సబ్జెక్ట్ ఇంపార్టెంట్ అనుకున్నప్పుడు బడ్జెట్ పైన మాట్లాడేటప్పుడు లేవనెత్తండి. మినిస్టర్ గారు రిప్లై ఇస్తారు. ఈ ఆప్షన్స్ అన్నీ ఎగ్జాస్ట్ కాలేదు కదా! సభలో చర్చల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయి. సభలో చర్చించాలి.

(అంతరాయం)

What is that you want to say? నేను చెప్పిన ఇష్యూ పై మళ్లీ చర్చా? సభాపతి, సభ ముందుకు నడిపించడానికి సూచనలు చేస్తారు. నేను చెప్పిన అంశం పైన చర్చ అంటే ఎట్లా? మీరు లేవనెత్తిన అంశాల పై చర్చించాలని చెబుతున్నాను. దానికి పరిమితం కావాలి. We will leave it here.

(అంతరాయం)

వెంకట రెడ్డి గారు! అడ్జర్న్‌మెంట్ మోషన్ మేము ఇచ్చాము, దాని పై రెండు నిమిషాలు మాట్లాడతామంటే ఎట్లా? మళ్లీ గవర్నమెంట్ జవాబు చెప్పాలి. ఈ విధంగా అయితే హౌస్ ముందుకు వెళ్లదు. మీరు బడ్జెట్‌లో మాట్లాడండి. ఆ తరువాత గవర్నమెంట్ రిప్లై వినండి. తరువాత మీరు యాక్షన్ తీసుకోండి.

You are all senior Members. నేను పదే పదే చెబుతున్నాను. ఈరోజు బడ్జెట్ పైన మీరందరూ మాట్లాడతారు. అప్పుడు లేవనెత్తండి. Avail that opportunity. మీ బాధ్యత ఏమిటంటే, సభ ముందు సబ్జెక్ట్‌ని తీసుకురావడం. పరిష్కారం చేసే బాధ్యత ప్రభుత్వానిది. వారిని ఒప్పిస్తారా, మెప్పిస్తారా, ఉద్యమిస్తారా అనేది మీ పైన ఉంటుంది. That is the way the House has to function. Kindly leave the matter here.

(అంతరాయం)

వెంకటరెడ్డి గారు! దయచేసి వినాలి. మనకు రూల్స్, రెగ్యులేషన్స్ ఉన్నాయి. ఈ సభ సరిగ్గా నడవడానికి వీలు లేకుండా పోతుందని మీకు అనిపిస్తే పాయింట్ అఫ్ ఆర్డర్ అని మీరు రూల్ చూపించండి. లేదూ అంటే కౌల్ అండ్ షెక్దర్ ఉంది. ఇవన్నీ పక్కన పెట్టాము. చాలా పార్టీలున్నాయి కాబట్టి ఆ స్ఫూర్తితో నడిపించే ప్రయత్నాలలో ఉన్నాము. Kindly understand the limitations. In spite of the limitations, we are trying to accommodate every one. దానిని మీరు అప్రీషియేట్ చెయ్యాలి. Please, kindly understand it. మళ్లీ ఉ. 9.30 గంటలకి సింగిల్ సప్లిమెంటరీస్ అంటారు. మళ్లీ అప్పుడు కూడా మాకు అవకాశం రాలేదు, మాకు అవకాశం రాలేదని మీరు అంటారు. This is not done.

(అంతరాయం)

As far as legislative matters are concerned, I can come to your rescue but in respect of administrative matters, the Government has to react.

(అంతరాయం)

వెంకట్‌రెడ్డి గారు! మీరు నా ఛాంబర్స్‌లో కలవండి నేను చెబుతున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## క్లబ్బులు, పబ్బులలో అసభ్యకర నృత్యాలు

ప్రశ్న నెం. 81(8827)

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు(తాడికొండ) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో వీకెండ్ పార్టీల పేరిట క్లబ్‌లు, పబ్‌ల అశ్లీల నృత్యాలను ప్రోత్సహిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ. అయితే, అట్టి ధోరణులను నివారించడానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి)**

అ. లేదండీ. బుక్ చేసిన కేసుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| సంవత్సరం | హైదరాబాదు | సైబరాబాదు |
|---|---|---|
| 2005 | ---- | 3 |
| 2006 | 3 | ----- |
| 2007 | 2 | ----- |

ఆ.	ప్రభుత్వం అట్టి ధోరణులను నివారించడానికి తీసుకొంటున్న చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

1. హైకోర్టు ఉత్తరువు ప్రకారం అశ్లీల నృత్యాలను నిషేధించడమయింది.
2. ఎక్సైజ్, ఎంసిహెచ్, పోలీసు లైసెన్సు పోలీసు లైసెన్సు రెన్యువల్‌తో బార్లు, పబ్‌ల రిజిస్ట్రేషన్ తప్పని సరి చేయడమయింది.
3. బార్ల నిర్వహణా సమయాలను పోలీసులు నిర్ణయిస్తారు.
4. బార్లు మూసి వేసే సమయంలో పెట్రోలింగును తీవ్రతరం చేయడం ద్వారా రాత్రి వేళ పెట్రోలింగు పై తగిన జాగ్రత్తలను తీసుకోవడమయింది.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు: అధ్యక్షా, హోంమినిస్టర్ గారి సమాధానం చూస్తే చాలా బాధాకరంగా ఉంది. ఈ అశ్లీల నృత్యాల సంస్కృతి ఎంత విశృంఖలంగా ఉందో రోజూ పత్రికలలో చూస్తే అర్థం అవుతుంది. యువతను ఏ విధంగా పీడిస్తుందో మనకు అర్థం అవుతుంది. యువత అంతా పాడైపోతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న అశ్లీల నృత్యాలు చేసే వారి మీద పోలీసులు దాడి చేస్తున్నారు. పట్టణాలలో క్లబ్బులలో, పబ్స్‌లో, డ్యాన్స్ పార్టీలలో విశృంఖలంగా సెక్స్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. వాటిని కళ్లుండి చూస్తూ ఊరుకుంటున్నామా? ప్రభుత్వం ఏమి చేస్తుంది?

గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక కార్యక్రమాల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధిపరుస్తున్నారు. అభివృద్ధితోబాటు మన సంస్కృతిని, సమాజాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. పట్టణాలలో మన సంస్కృతి పాడైపోతుంది. పోలీస్ యంత్రాంగం చాలా స్ట్రిక్ట్‌గా వ్యవహరించాలి. దీనికి సంబంధించిన సరైన చట్టాలు తీసుకురావలసిన అవసరం ఉంది. మొన్న అయెషా హత్య దరిగింది. చాలా దుర్మార్గమైన సంఘటన. ఇలాంటి సంఘటనలకు కారణాలు ఏమిటి? విశృంఖల సంస్కృ తిని ప్రోత్సహించడం వల్ల ఇలాంటివి జరుగుతున్నాయి. సమాజంలో జరిగే అనేక అనర్థాలకు ఇలాంటి సంస్కృతి కారణం. దీనికి చట్టపరమైన చర్యలు ఏమిటి? పోలీస్ యంత్రాగం ఏ విధంగా ప్రిపేర్ అవుతారు అనే విషయాల పై హోం మినిస్టర్ గారు రిప్లై ఇవ్వాలని అడుగుతున్నాను.

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి: అధ్యక్షా, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో పాశ్చాత్య సంస్కృతి వచ్చింది. చాలా ఘోరంగా ఉంది. అర్థరాత్రి ఒంటి గంట, రెండు గంటల వరకూ క్లబ్బులు తెరిచే ఉంటున్నాయి. దీనిని ప్రభుత్వం అరికట్టవలసిన అవసరం ఉంది. యువత పెడదోవ పట్టకుండా వారిని సన్మార్గంలో పెట్టడానికి చర్యలు తీసుకోవాలి. గతంలో ఇదే హౌస్‌లో కంట్రీ క్లబ్ గురించి చర్చించుకున్నాము. అది హోంమినిస్టర్ గారు వెళ్లే తోవలోనే ఉంది. ప్రతి జిల్లాలో ఒక రూం ఒక టేబుల్, పెట్టి లక్షలాది రూపాయలు అమాయకుల నుండి దోపిడీ చేస్తున్నారు. క్లబ్బుల నియంత్రణకు ప్రభుత్వం ఏ విధమైన చర్చ తీసుకుంటుంది? హోంమినిస్టర్ గారు క్లబ్బులను విజిట్ చెయ్యమని కోరుతున్నాను.
ఉ.9-20

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, నేను తమరిద్వారా హోం మంత్రిగారిని అడుగుతున్న విషయం చాలా ప్రధానమైనది. ఇది మంత్రిగారి దృష్టికి వచ్చిందో, లేదో నాకు తెలియదు. ఈ విషయాన్ని అన్ని వార్తాపత్రికలు, వార్తా ఛానళ్లు బయటపెట్టాయి. మన సభలోని కొంత మంది సభ్యులు పార్టీ సందర్భంగా అశ్లీలమైన నృత్య కార్యక్రమాలు జరిపిస్తుంటే, పోలీసులు ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో ఉన్నారని

మీడియాలో స్పష్టంగా వచ్చింది. అసలు అటువంటి సంఘటన ఏమైనా జరిగినట్లు హోం మంత్రిగారి నోటీసుకు వచ్చిందా? లేదా? శాసనసభ్యుల ప్రవర్తనకు నైతిక విలువల కమిటీ ఉంది కావున శాసనసభ్యులు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతవరకు సబబు. గతంలో రాజుల కాలంలో సభలో నృత్యాలు చేయించినట్లుగా ఇప్పుడు చేయిస్తే ఈ సభకు ఏమి విలువ ఉంటుంది? మీరు శాసనసభ్యులను హాస్టళ్లకు వెళ్లి నిద్రించి, విద్యార్థుల కష్ట సుఖాలు తెలుసుకోవాలని చెబుతున్నారు. అందుకు చాలా సంతోషం. కానీ సభ్యులు ఈ విధంగా ప్రవర్తించడాన్ని సీరియస్‌గా తీసుకోండి. రాష్ట్రంలో నేరాలు ఎక్కువ జరగడానికి వైన్ షాపులకు ఎక్కడికక్కడ రూములకు అనుమతులిచ్చి ఎక్కడ పడితే అక్కడ తాగడానికి అనుమతించడం వలననే జరుగుతున్నాయి. పోలీసులు కూడా ప్రభుత్వం ఇచ్చే జీతం రాళ్లు సరిపోక ఏదో నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనే ఉద్దేశంతో వారు కూడా ఈ వ్యవహారాలను చూసీ, చూడనట్లు వెళుతున్నారు. ఈ విషయాన్ని పరిశీలించి, చర్యలు తీసుకొన్నచో నేరాల సంఖ్య తగ్గుతుందని తెలియజేస్తూ, ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవలసిందిగా హోంమంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, గతంలో వచ్చిన సినిమాలలో డ్యాన్సరు ఏదో ఒక పాట మీద నృత్యం చేసేది. తరువాత ఇప్పుడు కథానాయికలు డ్యాన్సర్లు లాగా దుస్తులు ఉండీ లేనట్లు అసభ్యంగా నృ త్యం చేస్తున్నందువల్ల, ఆ దృశ్యాలు యువత మీద చాలా ప్రభావం చూపిస్తున్నాయి. సినిమాలకు వెళ్లకుండా, ఇంట్లో కూర్చుని టీవీ చూస్తున్నా అదే దృశ్యాలు రిపీట్ అవుతున్నాయి. దీనితో కుటుంబ వ్యవస్థ పూర్తిగా పతనం కావడం, యువత చెడుమార్గాన పట్టడం, దానితో యువతలో పాశ్చాత్య సంస్కృతి పెరుగుతోంది. హైదరాబాదులో క్లబ్బులు, పబ్బుల సంస్కృతి పెరిగింది. కొంత మంది వ్యక్తులు క్లబ్బులు, పబ్బుల పేరిట అశ్లీల నృత్యాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అంటే లేదు అంటూ, కొన్ని కేసులు బుక్ చేసినట్లు హోంమంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలో మరీ ముఖ్యంగా హైదరాబాదు నగరంలో ఆధునిక యువత పబ్బులకు వెళ్లకపోతే వారి స్థాయి తగ్గినట్లు భావిస్తున్నారు. కావున ఈ పబ్బుల సంస్కృతిని పూర్తిగా అణచివేసి, భారతీయ సంస్కృతిని పరిరక్షించవలసిన అవసరముందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.కళా వెంకటరావు(వనుకూరు): అధ్యక్షా, ఈ మధ్య నగరాల్లో పట్టణాల్లో క్లబ్బుల, పబ్బుల సంస్కృ తి పెరిగింది. నేను రోజూ అయిదు పేపర్లు చదువుతాను. ఆ పత్రిక పేరు చెప్పను గానీ పబ్బులకు వెళ్లేవారిని వయసులవారీగా చూపిస్తున్నారు. ఫలానా పబ్‌లో పరిస్థితి ఈ విధంగా ఉందని చూపిస్తున్నారు. ఆ విషయాల గురించి తోటి సభ్యులు కూడా చెప్పారు. కానీ మంత్రిగారు ఏమి చెబుతున్నారంటే హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పబ్బులకు ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చిందా, లేదా? చట్టం తన పని తాను చేసుకపోవడానికి హైకోర్టు చెప్పాల్సిన పనిలేదు. క్లబ్బులు, పబ్బుల గురించి సభ్యులలోనూ, ప్రజలలోనూ, యువత తల్లితండ్రులలోనూ ఆందోళన ఉంది కావున ఈ విషయాలన్నీ పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందా? మంత్రిగారు చెప్పినట్లు హైకోర్టు ఉత్తర్వులు వచ్చిన తరువాత ఏ ఏ జిల్లాలో ఎన్ని కేసులు నమోదు చేశారు? లైసెన్స్ ఇచ్చిన పబ్బులు, క్లబ్బులు జిల్లాల్లో ఎన్ని ఉన్నాయి? వీటి వివరాలు తెలియాలు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పెద్దలను విడచిపెట్టి, రికార్డు డ్యాన్సు చేసుకొని జీవనం సాగించే వారిమీద దాడులు చేస్తున్నారు. వారు బతుకును అల్లరిపెట్టి, పెద్ద మనుషులు నిర్వహిస్తున్న క్లబ్బులను మూసివేయకపోవడం ఏమాత్రం హర్షించలేని విషయం కాబట్టి ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకొంటుందా అని నేను మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డిః అధ్యక్షా, నేను క్లబ్బుల గురించి విన్నాను, పబ్బుల పదం నాకు కొత్తగా అనిపిస్తుంది. ఆ పదాన్ని నేనెప్పుడూ వినలేదు. పబ్బుల్లో ఏమి నడుస్తుందో, నాకు తెలియదు కావున తెలుసుకోవాలని అనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః మీ వయసు పబ్బులకు వెళ్లేది కాదు.

(సభలో నవ్వులు)

శ్రీ చాడ వెంకటరెడ్డిఃప్రభుత్వం తరపున మంత్రిగారి సమాధానంలో అశ్లీల నృత్యాలను ప్రోత్సహించడంలేదు అన్నారు. హైకోర్టు ఉత్తర్వులమేరకు కేసులు బుక్ చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. హైకోర్టు ఉత్తర్వులు లేకపోతే ప్రభుత్వం చర్యలు తీసుకునే పరిస్థితి లేదా అని అడుగుతున్నాను. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుంది. ఎక్కడ పడితే అక్కడ రోడ్లమీద నిలుచుని మద్యం తాగుతున్నారు. అటువంటి చోట్ల పరిస్థితి చాలా గందరగోళంగా ఉంది. పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని ఇటువంటి విషయాలను కంట్రోల్ చేయవలసిన అవసరముంది. పరిస్థితి ఇలానే ఉంటే లా అండ్ ఆర్డర్ దెబ్బతింటుంది. అశ్లీల నృత్యాలు మన సంస్కృతి, సాంప్రదాయాలను మంటగలిపే పరిస్థితి వస్తుంది కాబట్టి మన నాగరికతను దెబ్బ వాటిల్లే పరిస్థితి ఉంది కాబట్టి ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో మహిళా సంఘాలు కూడా ఉద్యమిస్తున్నాయి కావున ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ కిషన్‌రెడ్డిగారు ఒక విషయాన్ని గమనించాలి. అశ్లీల నృత్యాలను ఎవరు ప్రోత్సహిస్తున్నారని సభ్యులు అడిగారు. అశ్లీల నృత్యాలను ఎవరైనా సభ్యులు ప్రోత్సహిస్తున్న విషయం మా దృష్టికి రాలేదు. కానీ అటువంటి సంఘటనలు జరిగినట్లు మా దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులు దాడి చేయడం, అటువంటి సంఘటనలకు బాధ్యులైనవారిపై కేసులు బుక్ చేయడం జరిగిందని నేను సభకు తెలియజేశాను. ఆ తరువాత శ్రీ నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ ఎవరో కొంత మంది గౌరవ పెద్దలు అశ్లీల నృత్యాలు చేయించడం గురించి ప్రశ్నించారు. అటువంటివి ప్రభుత్వ దృష్టికి రాలేదని చెప్పాను. ప్రభుత్వ దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్య తీసుకుంటాం .

(పేపర్లలో, టీవీల్లో వచ్చిందని శ్రీ నోముల నర్సింహయ్య అన్నారు)

పేపర్లలో వచ్చినా కూడా తగిన సమాచారం లభించకపోవచ్చు. మీదగ్గర ఉన్న ఆధారాలు అందజేస్తే బాధ్యులపై తగిన చర్య తీసుకుంటాం. శ్రీ జనార్ధనరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం లేదు. వారు ప్రస్తావించిన విషయం అబ్‌సీన్ (అశ్లీలత). వారు అడిగిన ఉద్దేశాన్ని నేను గమనించాను. ఆ విషయంలో తప్పకుండా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే విధానం మా దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్య తీసుకుంటాం. వారు ఏదైనా సమాచారం అందజేసినచో తగిన విధంగా చర్యలు తీసుకోడానికి ఏర్పాటు జరుగుతుంది. మీ సమాచారం కోసం మేం వేచి ఉండమని, మాకు సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

ఉ 9.30

కాని మేము మీరు అడిగినటువంటి పరిస్థితులలో స్పందించి మేము మా సమాచారం ద్వారా లేదా మా నిఘా ద్వారా లేక మా పోలీసింగ్ ద్వారా విషయాలను సేకరిస్తాము, చర్యలు తీసుకుంటాము. ఆ తరువాత మన వెంకట రెడ్డి గారు ఈ పబ్స్ విషయమై మాట్లాడుతూ ఇదంతా చేసినారు అన్నారు. గౌరవసభ్యులు ఇక్కడ ఒక విషయం గమనించాలి. ఏది ఏమైనా ఇది వరప్రసాదరావు గారు మరియు అందరి యొక్క ఉద్దేశ్యము ఏమంటే అశ్లీల నృత్యాలు జరగకూడదు, ఆ విధంగా జరగడం ఈ సంస్కృతి అంటే మన భారతీయ సంస్కృతికి సరైంది కాదు, మన యువకులు చెడిపోకూడదు, సమాజం సక్రమంగా వుండాలనేది వారి ఆందోళన, ఆవేదన. ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా లేదా అనేది వారి అనుమానం. ఇందులో అనుమానించవలసిన అవసరం లేదు. మీరు ఏదైతే వెలిబుచ్చారో ప్రభుత్వం దానితో పూర్తిగా ఏకీభవిస్తూ, ఈ విషయంలో ప్రభుత్వం చాలా గట్టి చర్యలు తీసుకోనుంది. అందుకనే మీరు ఒకసారి గమనిస్తే మూడు సంవత్సరాలలో కేవలం 6,7,8 కేసులు మాత్రమే హైదరాబాద్, సైబరాబాద్‌లలో బుక్ అయినవి.

( అంతరాయం )

అధ్యక్షా, ఈ విషయంలో మీరందరూ ఒకటి గమనించాలి. 2005వ సంవత్సరంలో ఆర్కెస్ట్రా నృత్యం చేయడానికి అవకాశం ఇవ్వవలసిందిగా చాలా మంది కోర్టుకు వెళ్లారు. 30,40 కేసులను ప్రభుత్వం పైన వేస్తే ప్రభుత్వం దానిని సీరియస్‌గా తీసుకొని హైకోర్టు వరకూ వెళ్లింది. ఆ మధ్య కాలంలో కోర్టు ఆర్డర్స్ ద్వారా 30,40 బార్లు, రెస్టారెంట్‌లలో, పబ్‌లలో ఈ కార్యక్రమాలు జరిగాయి. కాని ప్రభుత్వం చాలా స్ట్రింజెంట్‌గా తీసుకున్నటువంటి యాక్షన్ మూలంగా ఆ తరువాత హైకోర్టు జడ్జిమెంట్ గవర్నమెంట్‌కు ఫేవర్‌గా వచ్చింది. అటువంటి నృత్యాలను రిజెక్ట్ చేసేటటువంటి అధికారం, లేక వాటి పైన చర్యలు తీసుకొనేటటువంటి అధికారం కమీషనర్‌కు వుంది అని చెప్పిన దాని మూలంగా ఎక్కడైనా పర్మిషన్ ఇచ్చే ప్రసక్తి లేదు ఇవాళ హైదరాబాద్‌లో. ఎటువంటి పర్మిషన్స్ లేకుండా ఎక్కడైనా జరిగితే ఎప్పటికప్పుడు పోలీసులు పెట్రోలింగ్ చేసి, దాడులు చేసి పట్టుకున్నటువంటి పరిస్థితి వుంది. అందులో 8 పట్టుకున్నాము, ఇంకా ఎక్కడైనా మాకు సమాచారం అందకుండా వున్నా, లేక అసలు నిర్లక్ష్యంగా వున్నా ఆ ప్రాంతాన్ని మరొకసారి సూపర్‌వైజ్ చేస్తాము. ఆ తరువాత ఏదైనా సమాచారం వుంటే ఈ సభలో చెప్పుకున్నా, కాగితం రూపేణా మాకు పంపిస్తే తప్పనిసరిగా యాక్షన్ తీసుకుంటాము. ఒక్క విషయం అధ్యక్షా, హైదరాబాదు, సైబరాబాద్‌లలో పబ్‌లు, రెస్టారెంట్‌లు వున్నాయి. పన్నెండు గంటల దాకా అక్కడ ఇతర కార్యకలాపాలు జరుగుతున్నాయి కానీ అబ్‌సీన్స్ లేనటువంటి విషయాన్ని గమనించాలి. అటువంటిది ఎక్కడైనా దొంగతనంగా జరిగితే వెంటనే రెయిడ్ జరుగుతుంది అనే విషయాన్ని గమనించాలని చెప్పి తెలియజేస్తూ, ఏదైనా మీరు వెలిబుచ్చిన ఈ అంశాలను దృష్టిలో వుంచుకొని ఇంకా చాలా గట్టిగా వీటిని నివారించి, అరికడతామని సభకు హామీ ఇస్తున్నాను.

శ్రీ ముత్తా గోపాల కృష్ణ (కాకినాడ)ః స్పీకర్ సర్, హోం మినిస్టరు గారు ఈ అశ్లీల నృత్యాలు నిషేధించడంలో కఠినంగా వుంటామని చెప్పినందుకు ఆయనను అభినందిస్తున్నాను. కాని ఈ క్లబ్‌లలో, పబ్బులలో కన్నా సినిమాలలో, టివిలలోను ఇవి చాలా ఎక్కువగా వుంటాయి. అంతేగాకుండా జిల్లాలకు వెళ్లి యస్‌పి గారి దగ్గర పర్మిషన్ తీసుకొని బహిరంగ ప్రదేశాలలో డ్యాన్స్ బేబీ డ్యాన్స్ అనేటటువంటి నృత్యాలు షూట్ చేస్తున్నారు. యస్‌పి గారు చీఫ్ గెస్ట్‌గా వెళుతున్నారు. జిల్లాలలో పర్మిషన్ ఇస్తున్నారు. మరి పబ్బులలో, క్లబ్‌లలో

ఇస్తే పొరపాటు ఏమిటి సార్. అక్కడికి యస్‌పి గారు చీఫ్ గెస్ట్‌గా వెళుతున్నారు. వాటిని నిషేధించే ఆలోచన గానీ, అవకాశాలు గానీ, చట్టాలు గానీ రాష్ట్ర పరిధిలో వున్నాయా అని చెప్పి అడుగుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ హోం మంత్రిగారు చాలా ఎఫీషియంట్ హోం మంత్రిగా హోం మంత్రిత్వ శాఖ పట్ల చాలా నిబద్ధతతో పనిచేసే మంత్రిగా రాష్ట్ర చరిత్రలో నిలబడతారు. అయితే నా ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం రాలేదు. నా రిక్వెస్ట్ ఏమంటే ఈ సంస్కృతి విశృంఖలంగా వుంది. దీనిని ప్రభుత్వపరంగా ఏమి చేస్తారు, ఎలాంటి చర్యలు తీసుకుంటారు, మీ కన్‌సర్న్‌డ్ ఏమిటి అనేది నా ప్రశ్న. నా సూచనలు కూడా వున్నాయి. 2006వ సంవత్సరంలో మూడు కేసులు పెట్టామని హోం మంత్రిగారు చెప్పారు. 2007వ సంవత్సరంలో రెండు కేసులు పెట్టామని అంటున్నారు. ఈ రోజు పత్రికలలో చూస్తున్నట్లుగా విశృంఖలంగా ఫలానా క్లబ్బులో ఫలానా వ్యవహారం ఫలానా రోజు జరుగుతుందని చెప్పి, ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అడ్వర్టయిజ్‌మెంట్‌లు ఇస్తున్నారంటే మీరు రండి, ఈ ప్రోగ్రాంకు రండని ఇన్విటేషన్ ఇస్తున్నారు. గ్రామాలలో, మా విలేజెస్‌లలో చిన్న రికార్డు డ్యాన్సులు అయితే పోలీసువాళ్లు విరుచుకుపడుతున్నారు. పాపం వాళ్లేదో జీవనోపాధి కోసం చేసుకొనే వారిపైన చాలా ధైర్యంగా విరుచుకుపడి మీ పోలీసు వాళ్లంతా వారి మీద కేసులు పెడుతున్నారు కాని పట్టణాలలో పట్టించుకోవడం లేదు. నా సూచనలు ఏమంటే హోం మంత్రిగారు ఈ విషయం పట్ల ఒక చట్టాన్ని తీసుకువస్తే, ఇలాంటి సంస్కృతిని అరికట్టడానికి ఒక చట్టాన్ని తెచ్చే ఆలోచన చేయాలని నా సూచన. అదే విధంగా దీనిని నివారించడానికి ఒక ప్రత్యేక బృందాన్ని, ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి లేకపోతే ఇది నివారించలేము అధ్యక్షా. ప్రత్యేక యంత్రాగం వుండాలి. పత్రికల ద్వారా గానీ, నాటకాల ద్వారా గానీ, కళల ద్వారా గానీ సంస్కృతిని, మన యొక్క వారసత్వాన్ని ప్రతిబింబించే విధంగా, ఎలా బిహేవ్ చేయాలో యువతకు నేర్పే విధంగా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం తీసుకోవాలి. కనుక హోం మంత్రిగారు ఆ విధమైన యంత్రాగాన్ని చట్ట పరంగా తీసుకురావాలి. పత్రికల ద్వారా గానీ, నాటకాల ద్వారా గానీ చర్యలు తీసుకుంటే కొంత ఎదుర్కోవచ్చు గానీ వూరికే మేము కేసులు పెట్టామంటే ఎలా?

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, వరప్రసాదు గారు ఏదైతే అడిగారో, వారి ఉద్దేశ్యం ఏమంటే పట్టణాలలో నృ త్యాలను అలౌ చేస్తున్నారు గానీ చిన్న చిన్న అవగాహన లేనటువంటి గ్రామాలలో వేస్తున్నటువంటి వాటి మీద చాలా తీవ్రంగా యాక్షన్ తీసుకుంటున్నారు అనేది. ఇక్కడ సభ్యులు ఒకటి గమనించాలి. ఎమ్యూజ్‌మెంట్ ఏదైతే వున్నదో దానికి పర్మిషన్ ఇవ్వాలి, లైసెన్స్ ఇవ్వాలనేది వున్నది. కానీ ఎప్పుడూ సింగింగ్ కొరకు అభ్యంతరం లేదు, డ్యాన్సింగ్ కొరకు అభ్యంతరం లేదు, అశ్లీలం అనేది వుండకూడదు అనేది అక్కడ అర్థం. ఎటువంటిది బ్యాన్ చేయాలో అటువంటిది చేయడానికి మీరు నాకు సూచించండి. టివిలలో వుండే డ్యాన్స్‌స్ మీద, ఆ తరువాత సినిమాలలో డ్యాన్స్‌స్ మీద ఇప్పటికే చాలామంది అడుగుతున్నారు. ఇటువంటి సినిమాలు, టివిలను మీరు అలౌ చేస్తూ, 24 గంటలు చేస్తూ వుంటే, ఏదో గంటా, రెండు గంటలు అమ్యూజ్‌మెంట్‌ను కంట్రోల్ చేస్తున్నారనేటటువంటి విషయం కూడా వున్నది. ఇప్పుడు వరప్రసాద్ గారు చెప్పిన విషయం ఏదైతే వుందో అటువంటిది అలౌ చేసి ఏదైనా సింగింగ్ పేరుతో అశ్లీలం జరిగితే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వచ్చి అనేక రకాలైన ఇబ్బందులు వస్తాయని చెప్పి అక్కడ పర్మిషన్ ఇవ్వడం లేదు. అంతవరకే గానీ సింగింగ్ కొరకు అక్కడా ఇస్తున్నాము, ఇక్కడా ఇస్తున్నాము. పబ్‌లలో కూడా కేవలం ఆర్కెస్ట్రా సింగింగ్ కొరకు పర్మిషన్ వుంది కాబట్టి ఇస్తున్నారు గానీ అశ్లీల నృత్యాలకు లేదనేటటువంటి అంశాన్ని మీరు గమనించాలి. ఎంటర్‌టైన్‌మెంట్‌కు తప్పకుండా ఇవ్వాలనేది కోర్టు ఇచ్చినటువంటి డైరెక్షన్. పబ్ ఏమిటనేటటువంటి విషయం ఒకసారి సభ్యులందరికీ తెలవడానికి వీలుగా చదివి చెబుతాను.

ఉ.9.40

The popular name of the Pub is derived from the term 'public house' which is a place of entertainment where drinking, eating and singing are allowed after obtaining amusement license. లైసెన్స్ ఉంటే ఈ పనులన్నీ చేసుకోవచ్చు, కానీ అశ్లీలం మాత్రం వీలు కాదు. అశ్లీలం ఎక్కడ ఉన్నా అరికడతాం. అశ్లీలం ఉంటే మాత్రం దాడులు చేస్తున్నారు. ఇక పబ్బులు, రెస్టారెంట్ల విషయం మాత్రం సభ్యులు అందరికీ తెలుసు. అశ్లీలం మాత్రం అరికట్టడానికి వీలు ఉన్నది, మిగతావన్నీ కంట్రోల్ చేయాలా? లేదా? ఆలోచించాలి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : మీటింగ్ పెట్టండి.

శ్రీ కె.జానారెడ్డి : తప్పకుండా పెడతాం. మారుతున్న పరిస్థితుల్లో నిన్ననే ఒక రాష్ట్ర ప్రభుత్వం తెల్లవార్లు బార్లు తెరిస్తే బాగుంటుందని ఆలోచన చేసినట్లుగా వార్తల్లో చూసాం.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అధ్యక్షా, సభ్యులు ఈ విషయాల్లో పోలీసులు నిర్వహించాల్సిన విధుల్లో గానీ లేదా అశ్లీలాన్ని అరికట్టే విషయంలో గానీ, లేదా అవగాహన కల్పించే విషయంలో గానీ వారి సూచనలు, సలహాలు ఏవైనా ఉంటే తప్పనిసరిగా ప్రభుత్వానికి అందజేస్తే వాటిని దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకొంటాము. మాతో మీటింగ్ పెట్టండి అని కిషన్‌రెడ్డి గారు చెబుతున్నారు, ఆ విధంగా వారితో మీటింగు పెట్టడానికి కూడా మాకు అభ్యంతరం లేదు.

MR.SPEAKER : Question No.9367 (82) stands postponed - ఎందుకంటే మంత్రిగారు ఈరోజు సమ్మక్క, సారక్క జాతరకు వెళ్లారు.

(శ్రీ నాగం జనార్ధన్‌రెడ్డి చే సభకు అంతరాయం)

Janardhan Reddy garu, what I will do దయచేసి మీరు వినండి, నా మాట పూర్తి కాలేదు, he has requested me, so, immediately in the next round I will get it posted.

శ్రీ నాగం జనార్ధన్‌రెడ్డి : మంత్రిగారికి మేడారంలో సమ్మక్క, సారక్క జాతరకు వెళ్లడానికి అనుమతి ఇచ్చారు. జాతరకు వెళ్లడానికి పర్మిషన్ ఇచ్చారు. ఈ ప్రభుత్వానికి నేను సవినయంగా మనవి చేసేదేమంటే, ఈరోజు మా నాయకుడు హెలికాప్టర్‌లో సమ్మక్క, సారక్క జాతరకు వెళ్లాలనుకుంటే, హోం మినిస్టర్ గారు, పోలీసులు అనుమతించడం లేదు, సెక్యూరిటీ ఇవ్వలేమని చెబుతున్నారు. నేను సవినయంగా మనవి చేసేదేమంటే, రోడ్డు మీద వెళ్లడానికి అనుమతి ఇస్తున్నారు, రోడ్డు మీద వెళ్లడానికి ఎంత సెక్యూరిటీ కావాలి? అందుకని అక్కడ ట్రాఫిక్ జామ్ అవుతుంది, మేము పోలేము, మంత్రిగారు వెళ్లివచ్చారు, ముఖ్యమంత్రిగారు సాయంత్రం 4 గంటలకు వెళుతున్నారు. మా నాయకులు కూడా ఇప్పుడు 10 గంటలకల్లా హెలికాప్టర్‌లో వెళ్లి ముఖ్యమంత్రిగారు వెళ్లే లోగా తిరిగి వస్తారు. అక్కడ హెలిపాడ్ కూడా ఇబ్బంది లేకుండా ఉంటుంది. కాబట్టి నేను హోం మినిస్టర్‌గారికి మనవి చేస్తున్నాను, దయచేసి అనుమతి ఇవ్వండి, ప్రతిపక్ష నాయకులకు కూడా గౌరవం ఇవ్వండి, దేవుణ్ణి దర్శించుకునే భాగ్యాన్ని కల్గించమని నేను హోం మినిస్టర్ గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

MR.SPEAKER : Now that you have raised the matter. The Home Minister will look into it. ఇది క్వశ్చన్ అవర్‌కి సంబంధం లేదు, any way you have made an appeal, he will look into it.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, జనార్ధన్‌రెడ్డి గారి విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని నేను అక్కడ ఉన్న పరిస్థితిని, సమయాన్ని ఆలోచించి తిరిగి గంట, రెండు గంటలలోగా సభ్యులకు తెలియచేస్తాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులచే సభకు అంతరాయం)

కనీసం పది నిముషాల సమయం అన్నా కావాలి కదా, అక్కడి పరిస్థితి తెలుసుకోవాలి, కాబట్టి అక్కడి పరిస్థితి తెలుసుకొని
పది, ఇరవై నిముషాలలో మాట్లాడతాను.

## జిల్లాలలో అసైన్డు భూముల దురాక్రమణ

**ప్రశ్న నెం.83(8760)**

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు)– గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నగరాలుగా విస్తరించిన జిల్లాలలో అనేక అసైన్డ్ భూములు ఆక్రమణకు గురైన విషయం వాస్తవమేనా;

ఆ) అసైన్డ్ భూముల సర్వే పూర్తి చేసినట్టి జిల్లాల సంఖ్య ఎంత?

ఇ) సర్వే పూర్తయిన అట్టి జిల్లాలలోని ఆక్రమణకు గురైన అసైన్డ్ భూముల జిల్లా వారీ విస్తీర్ణం ఎంత?

**రెవెన్యూ శాఖా మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) :**

అ మరియు ఆ) అసైన్డ్ భూముల ఆక్రమణలకు 1977, ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల (పిఒటి) చట్టంలోని నిబంధనలు వర్తిస్తాయి. అన్ని జిల్లాలలోనూ, 1977, ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల బదిలీ నిషేధ చట్టాన్ని ఉల్లంఘిస్తూ బదిలీ చేసిన అసైన్డ్ భూముల పరిశీలనను చేపట్టడమయింది. మొత్తం 52,00,901.54 ఎకరాల అసైన్డ్ భూమి విస్తీర్ణంలో 1977, ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల (పిఒటి) చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఇప్పటి వరకు 4,54,230.81 ఎకరాల విస్తీర్ణాన్ని బదిలీ చేసినట్లుగా కనుగొనడమయింది. భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి సంబంధించిన ప్రక్రియను ప్రారంభించడమయింది. 1,45,570.03 ఎకరాల వీస్తీర్ణాన్ని తిరిగి స్వాధీనం చేయడమయింది. 31,358.99 ఎకరాల విస్తీర్ణాన్ని వాస్తవ అసైనీలకు తిరిగి స్వాధీనం చేయడమయింది. 84,052.5 ఎకరాల వీస్తీర్ణాన్ని ఇతర భూమిలేని పేదలకు కేటాయించడమయింది. 1977, ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల (పిఒటి) చట్టంలోని నిబంధనలననుసరించి 30,158.54 ఎకరాల విస్తీర్ణం గల భూమిని ప్రజా ప్రయోజనం కోసం రిజర్వు చేయడమయింది.

ఇ) 31.12.2007 తేదీ వరకు గమనించిన ఉల్లంఘనలకు సంబంధించిన జిల్లావారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

శ్రీ దేవినేని రాజశేఖర్ : ఈరోజున అసైన్డ్ భూముల గురించి జిల్లాల వారీగా మంత్రిగారు వివరాలు ఇచ్చారు. కృష్ణా జిల్లాలో అసైన్డ్ భూములు కొనుక్కొన్న ఎస్సీలకు అధికారులు నోటీసులు ఇస్తున్నారు, కానీ పెద్ద రైతాంగానికి మాత్రం నోటీసులు ఇవ్వకుండా వదలి వేస్తున్నారు. కృష్ణా జిల్లాలోనే దాదాపు అరవై శాతం భూమి పెద్ద రైతుల దగ్గర ఉంది. చిన్న, చిన్న రైతులు, ఎస్సీ, బీసీలకు చెందిన వారిని ఎప్పుడు ఖాళీ చేస్తారు? అని నోటీసులు ఇస్తున్నారు. అదీ కాక ఎస్సీ, బీసీలకు చెందిన అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన ఎస్సీ, బీసీల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కు తీసుకోమని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీ ద్వారా యాక్ట్ చేస్తారా? లేదా? అని నేను మంత్రి గారిని మీద్వారా అడుగుతున్నాను, పెద్ద, పెద్ద రైతాంగం దగ్గర ఉన్న భూములను ప్రభుత్వం వెనక్కుతీసుకొని వాటిని ఎస్సీలకు, బీసీలకు ఎప్పటిలోగా పంచుతారో చెప్పవలసిందిగా నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 1977వ సంవత్సరంలో వచ్చిన చట్టం. ఒరిజినల్ చట్టంలో ఇట్లాంటి భూములు భూమిలేని పేదవారి దగ్గర ఉన్నా కూడా ట్రాన్స్‌ఫర్ వర్తించే అవకాశం లేదు. అందుచేతనే గడచిన కాలంలో చాలా ప్రభుత్వాలు ఈ వయొలేషన్లు గుర్తించడానికి గానీ అవి సరిదిద్దడానికి గానీ ప్రయత్నం చేసే సందర్భం లేకుండా పోయింది. నేను సమాధానం చెబుతూ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా కేటగారికల్ గా ఎంత మంది వ్యక్తుల దగ్గర నుంచి ఎంత విస్తీర్ణంలో వయొలేషన్ జరిగినాయో చెప్పాను. ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి ఒక విషయం వచ్చింది. చాలా ప్రాంతాల్లో అసైన్డ్ చేయబడ్డ భూములు బీదవారికి భూమిలేని నిరుపేదలకు కొంత ట్రాన్స్‌ఫర్ జరిగినట్లుగా గుర్తించడం జరిగింది. అనేక రాజకీయ పార్టీలు గానీ సభ్యులు గానీ, ప్రజా సంఘాలు గానీ, ప్రజలు గానీ కోరింది ఏమిటంటే ఏ బీద ప్రజల కొరకు ఈ భూమిని పంచి హోదా ఇచ్చే కార్యక్రమం చేసారో చట్టం తెలియక దాని గురించి అవగాహన లేక ఇలాంటి ట్రాన్స్‌ఫర్లు జరిగాయి, ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వం ఒక సానుకూల నిర్ణయం తీసుకోవాలి, ఇట్లాంటి బీద వారికి ఇబ్బంది కలుగకుండా చూడాలి, ఏ బీదవారి ప్రయోజనాల కోసం చేసారో ఆ బీద వారి వద్ద తీసుకొని మరో బీద వారికి ఇవ్వడం అంత సముచితంగా ఉండదనే నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ సవరణ తీసుకు రావడానికి నిర్ణయం తీసుకొంది. దీన్ని అసెంబ్లీలో కూడా ప్రవేశ పెట్టడం జరిగింది. దీని ప్రకారం భూమిలేని పేదవారు ఎవరు ఉంటారో వారు ఎవరి దగ్గరైనా అసైన్డ్ చేయబడ్డ భూమి కొనుక్కోవడమో, ట్రాన్స్‌ఫర్ కాబడడమో జరిగితే భవిష్యత్తులో ఈ సవరణ ద్వారా దానిని అనుమతించడానికి అవకాశం వస్తుంది.
ఉ. 09.50

పర్టిక్యులర్‌గా కృష్ణా జిల్లాలో ఇలాంటివి జిల్లా యంత్రాంగం చేస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటికే అన్ని జిల్లాల కలెక్టర్లకు, రెవిన్యూ యంత్రాంగానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సవరణ వచ్చేంతవరకు బీదల దగ్గర వున్న భూమిని వెనక్కుతీసుకునే ప్రక్రియ చేయవద్దు, తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకూ ఆగమని చెప్పడం జరిగింది. ఏదైనా ఒకటి, రెండు కేసుల్లో క్రింది అధికారులు తెలియకచేసిన పొరపాట్లు ఉంటే వుండవచ్చు, మళ్లీ కృష్ణా జిల్లా రెవిన్యూ యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది, ఇట్లాంటి వారి దగ్గర నుంచి సేకరించవద్దని, సవరణలు తదుపరి ఆదేశాలు వచ్చిన తరువాత మాత్రమే ఇది చేపట్టమని చెప్పడం జరుగుతుంది. పెద్ద వాళ్లకు సంబంధించి సభ్యులు చెప్పారు, రాజశేఖర్ చెప్పారు. ఇది పూర్తిగా గుర్తించినటువంటి భూమి. ఏదైతే అసైన్డ్ చట్టానికి వ్యతిరేకంగా ఉల్లంఘనలు జరిగాయో, అవన్నీ కూడా తీసుకోవడం జరుగుతుంది, సభ్యులు కూడా స్పెసిఫిక్‌గా ఏదైనా మా దృష్టికి తీసుకువచ్చినా మేము కూడా ఆదేశించడం జరుగుతుంది. లేకపోయినప్పటికీ కూడా ఏ ఒక్క అనర్హుల దగ్గర వుండేటువంటి భూమిని

అనుమతించే అవకాశమే లేదు. ఇది పూర్తి ప్రక్రియ సాగుతుంది. ఈ సాహసం నిజానికి ఈ రాష్ట్రంలో ఇతర ప్రభుత్వాలు అసైన్డ్ చేయబడ్డ భూముల విషయంలో పైలేషన్ జరిగిందనే విషయాన్ని గుర్తించడానికి కూడా సాహసం చేయలేదు. ఈ చట్టాన్ని అంత నిర్లక్ష్యం చేసారు. 1977 తరువాత కూడా మొట్టమొదటగా ప్రతి గ్రామంలోను ఎంతెంత మొత్తం, ఎంతెంత విస్తీర్ణం పైలేషన్ జరిగిందన్నది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సమగ్రంగా సర్వే చేయించడం జరిగింది. నిజానికి ఇలాంటి సర్వే జరిపించడం ద్వారా పెద్దల దగ్గర వుండేటువంటి, చట్టానికి వ్యతిరేకంగా వెళ్లే భూమిని వెనక్కుతీసుకుని మళ్లీ పేద వాళ్లకు ఇవ్వాలనే లక్ష్యంలో వుండేటువంటి చిత్తశుద్ధిని వ్యక్తం చేస్తుంది. అందుచేత ఏ ఒక్క అనర్హుల దగ్గర వుండే భూమిని అనుమతించడం జరగదు, దాని కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : Question No. 9384, Minister for Revenue, Relief and Rehabilitation.

## హైదరాబాద్, షేక్‌పేట మండలంలోని స్థలాలకు పట్టణ భూ గరిష్ఠ పరిమితి నుండి మినహాయింపు

ప్రశ్న నెం. 84 (9384)

సర్వశ్రీ పి. కేశవ్(ఉరవకొండ), టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్), నాగం జనార్ధన రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ), ఇ. దయాకర్ రావు(వర్ధన్నపేట), జి. సాయన్న –గౌరవనీయులైన రెవిన్యూ, పట్టణ భూ గరిష్ట పరిమితి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ) కొంతమంది ప్రైవేటు వ్యక్తులకు ప్రయోజనం కల్పించేందుకు హైదరాబాదు, షేక్‌పేట మండలంలోని పట్టణ భూ గరిష్ట పరిమితిని మించి స్థలాలకు మినహాయింపులను ఇచ్చిన మాట వాస్తవమేనా?

ఆ) జిల్లా కలెక్టరు కొన్ని స్థలాలను ప్రజా ప్రయోజనాల కోసం రిజర్వ్ చేసినప్పటికీ, నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవమేనా?

ఇ) అట్టి ఉల్లంఘన విషయంలో ప్రభుత్వం విచారణను నిర్వహించిందా?

ఈ) విచారణ నివేదికల ప్రకారం, అధికారులపై చర్య తీసుకోవడమయిందా, అయితే, ఆ వివరాలేమిటి?

**రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు ):**

అ) లేదండీ.

ఆ) లేదండీ. ఎటువంటి నియమాలను, మార్గదర్శకాలను గాని ఉల్లంఘించలేదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR. SPEAKER : Yes, Janadhana Reddy garu.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, ఈ ప్రభుత్వం ఒక్కసారన్నా ప్రమాణం చేసిందా సార్, సత్యాలు తప్ప ఏమి మాట్లాడమని. సత్యం ఒక్కటన్నా చెప్పరు సార్ వీళ్లు. ఇక్కడ సార్ వీళ్లు..............

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

మళ్లా మీరు దానికి సమాధానం చెప్పమంటే చాలా సుధీర్ఘంగా చెప్పాల్సి వస్తుంది, దయచేసి రెచ్చగొట్టొద్దు.

మిస్టర్ స్పీకర్ : జనార్ధనరెడ్డి గారు..... you just address the Chair.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్ వాళ్ల కామెంట్లు ఏమిటి సార్, కోర్టు ఆర్డర్ సస్పెండ్ చేసింది. సబ్-జుడిస్ వున్నాయని చెప్పాను. చర్చకు పెట్టండి. హౌస్‌లో చర్చిద్దాము. దానికి వెనక్కుపోను. మీరు బియ్యం రెడ్డి అన్నారు, దాన్ని కూడా చర్చిద్దాం.

MR. SPEAKER : You are deviating from the main subject.

డా. నాగం జనార్ధనరెడ్డి : ఇప్పటికే నాలుగేళ్లు అయిపోయింది, దాన్ని కూడా ఇంతవరకూ తేల్చలేకపోయారు. అంత అసమర్థులు మీరు.

మిస్టర్ స్పీకర్ : జనార్ధనరెడ్డి గారూ..... మీరేం కొంచెం టెంపో బిల్డప్ చేసుకుంటున్నారా ఏంది ? ఏదో సీదా మాట్లాడి ఖతం పట్టియ్యండి. కానివ్వండి.

డా. నాగం జనార్ధనరెడ్డి : టెంపో నేనెందుకు బిల్డప్ చేసుకుంటాను సార్, ఎప్పుడు ఇట్లాగే వుంటాను. సార్, నేను మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. 1984లో సార్ ఈ యొక్క కృష్ణారెడ్డి అనే వ్యక్తి 1000 చ.మీ. పోను, మిగిలిన 8,600 చ.మీ. భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. చేసుకున్న తరువాత అప్పటి నుండి ఇది ప్రభుత్వ ఆధీనంలో వుంది. అక్కడ కలెక్టరు గారు ఒక సెక్యూరిటీ కూడా పెట్టారు. అది బంజారాహిల్స్ రోడ్ నెం. 10 లో వుంది. ఆ భూమి ఈ రోజు దాదాపు రు. 80 కోట్ల విలువ చేస్తుంది. ప్రభుత్వ ఆధీనంలో వున్న భూమిని, 1984 లో వెయ్యి గజాలు మాత్రమే ఆ భూముల వారు ఎవరైతే వున్నారో వారికి ఇచ్చేసి, మిగిలింది 8,609 చ.మీలు ప్రభుత్వ ఆధీనంలో వుంచుకున్నారు. తరువాత కాలంలో రాష్ట్రంలో ధరలు విపరీతంగా పెరిగిపోయినాయి. పెరిగిన ధరల దృష్ట్యా 2006 లో భూ యజమాని కృష్ణారెడ్డి ఈ రోజు దాన్ని క్రమబద్ధీకరించాలని కోరితే రు. 80 కోట్ల విలువైనటువంటి భూమిని రు. 1.59 కోట్లకు మాత్రమే ఇచ్చినారు. దానికి జి.ఓ. నెంబరు 1082 జారీ చేసినారు. ఇది చట్టవిరుద్ధం కాదా? ఇది లిటిగేషన్‌లో లేదా అని మంత్రిగారిని నేను సూటిగా అడుగుతున్నాను. అదేవిధంగా సర్వే నెంబరు. 129/11 పాతది, 150 కొత్తది. ఇది కూడా బంజారాహిల్స్ రోడ్ నెంబరు. 2 లో వుంది. ఇది కూడా 3 ఎకరాల స్థలం. ఈ భూమికి సంబంధించి గతంలోనే పి. సత్యనారాయణ రావు అనే వ్యక్తి రు. 2,74,84,000 చెల్లించి, భూమిని స్వాధీనం చేసుకుని కొద్దికొద్దిగా విక్రయించినాడు. అది కూడా లిటిగేషన్‌లో వుంది. అటువంటి భూమిని కూడా 10,000 చ.మీ. భూమిని కూడా మినహాయిస్తూ జి.ఓ. నెంబరు. 68, జనవరి 19, 2007 న ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు ఈ భూమిని కూడా రిలీజ్ చేసినారు. గతంలో మంత్రిగారికి మూడు వేల చ.గ. వరకు రిలాక్స్ చేసే అధికారం వుండేది, ఇలాంటి అవకతవకలు జరిగిన తరువాత ఆ పరిధి మంత్రిగారి దగ్గర నుండి తీసివేసి ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చింది. ఈ 3 ఎకరాల భూమిని ఎవరు కొన్నారు సార్. ఇవాళ ఆ భూమి కూడా బినామీ సార్.

మిస్టర్ స్పీకర్ : జనార్ధనరెడ్డి గారు మీరు స్పెసిఫిక్‌గా అడిగారు. దానికి జవాబు చెబుతారు.

డా. నాగం జనార్ధన రెడ్డి : సార్ ఒక్క నిమిషం. ఇవాళ చూదగాని మల్లేశ్వర రావు. కారు డ్రైవర్ అతను. అతని వార్షిక ఆదాయం రు. 18,000 సార్. దేవినేని అవినాష్ మన ఎమ్.ఎల్.ఏ. దేవినేని నెహ్రూ గారి

కుమారుడు సార్, అక్కినపల్లి దుర్గారావు, ఏ గ్రేడు రౌడీషీటర్, ఈయన వార్షిక ఆదాయం రు. 25,000 కోట్లు, కడియం ధనబాబు సార్ నెహ్రూ అనుచరులు, కంబాల వర ప్రసాద్, ములకపల్లి తిరుపతిరావు రావు గారు, బాల్కం ప్రాజెక్టు వీళ్లంతా కూడా ఎవరు సార్ బినామీ ట్రాన్సాక్షన్స్ చేసిన వాళ్లు. వాళ్లకున్న ఆదాయమెంత, వాళ్ల ఆస్తులెంత, ఈ రోజు దాదాపు రు. 160 కోట్ల విలువైనటువంటి భూమిని అన్యాక్రాంతంగా ఈ ప్రభుత్వం తన అనుయాయులకు కట్టబెడుతోంది. కాబట్టి, దాన్ని తక్షణం క్యాన్సిల్ చేస్తారా? చేయరా? అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

MR. SPEAKER : One minute. I will come to you. Yes. Minister Garu........ నెహ్రూ గారు మీరు కూర్చోండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు జనార్ధనరెడ్డి గారికి ఈ ప్రశ్నలో మాట్లాడానికి ఏమీ లేక వారు ఏదేదో మాట్లాడేస్తున్నారు. ఈ పట్టణాలలో వుండేటువంటి భూమిని రెగ్యులరైజ్ చేయడానికి రెండు జి.ఓ.లు విడుదల చేయడం జరిగింది. వ్యక్తులు కొనుగోలు చేసి, ఆక్రమణలో వున్న భూములు వారికి తిరిగి కేటాయించడానికి, జి. ఓ. 450 విడుదల చేసారు. ఈ జి.ఓ. ఎప్పుడు విడుదల చేసారు? 2002 లో చేసారు. ఇది వారి ప్రభుత్వం ఉండగానే, వారు కూడా మంత్రిగా వుండగానే విడుదల చేసింది. రెండవది భూస్వామి ఆధీనంలో వున్నటువంటి భూములు తిరిగి వారికి క్రమబద్ధీకరించడానికి జి.ఓ.ఎం.ఎస్.నెం. 456 క్రింద 29.07.2002 న ఇది కూడా వారు అధికారంలో వున్నప్పుడే విడుదల చేసారు. ఇప్పుడు వారు ప్రస్తావించిన రెగ్యులరైజేషన్ కూడా ఈ జి.ఓ. ల క్రింద చేసినటువంటిదే. వారనేది ఏమిటి, కేవలం వెయ్యి మీటర్లు మాత్రమే రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం వున్నప్పుడు, ఈ ఎనిమిది వేల మీటర్లు ఎట్లా చేసినారు అనేటువంటిది. ఈ నిర్ణయం కూడా ఈ ప్రభుత్వం తీసుకున్నది కాదు. గతంలో, నేడు ప్రతిపక్ష నాయకునిగా వున్న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారే ఆ సాంప్రదాయాన్ని నెలకొల్పడం జరిగింది. వారే దాని మీద ప్రతి ఇండివిడ్యువల్ కేసులో ఇది అతిక్రమించడానికి, అదనంగా వుండేటువంటి ఎక్స్టెంట్ ను రెగ్యులరైజ్ చేయడానికి, ఆ విధంగా రెగ్యులరైజ్ చేసినారు, అవకాశం కల్పించినారు. ఇది ఆ పరిధిలో మాత్రమే, చట్ట పరిధిలో మాత్రమే జరిగింది తప్ప ఎక్కడా దీనిలో వైలేషన్స్ లేవు. ఇట్లాంటి ఎలిగేషన్సే గతంలో కూడా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం గడిచిన శాసనసభలో చేస్తే, అప్పుడు పాండురంగా రావు గారు అనే జడ్జితో ముఖ్యమంత్రి గారు ఒక కమీషన్‌ను నియమించారు. వారు ఎంక్వైరీ చేసి ఇచ్చినటువంటి నివేదికలో కూడా ఎట్లాంటి ఉల్లంఘనలు గాని, రూల్స్‌కు వ్యతిరేకంగా జరగలేదనేటువంటి రిపోర్టు ప్రభుత్వానికి వచ్చింది, అది శాసనసభలో పెట్టడం కూడా జరిగింది. ఏదైనా స్పెసిఫిక్ కేసులో, ఉల్లంఘన జరిగిందనేటువంటిది ఎక్కడైనా చెప్పుంటే, తప్పకుండా ఎక్కడ పొరపాటు జరిగింది, ఏ స్థాయిలో జరిగింది అని వారి మీద చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంటుంది. లేని విషయాన్ని పట్టుకొని, అన్ని వేల కోట్లు, ఇన్ని వేల కోట్లు అని చెబితే ఒకసారి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తరువాత, ఒక ఆర్డరు విడుదల చేసిన తరువాత, ఆ ఆర్డరు క్రింద వచ్చినపుడు మనము రెగ్యులరైజ్ చేయడమనేది సాంప్రదాయంగా కొనసాగుతుంది, ఒక పర్టిక్యులర్ కేసులో ఆ భూమి ఎంత వుందనే వివరాలు ఇక్కడ అప్రస్తుతం, దానికి సంబంధం లేదని మనవి చేస్తున్నాను. ఈ కేసులో కూడా ఎక్కడా రూల్స్‌ను అతిక్రమించి గాని, చట్టాన్ని అతిక్రమించి గాని ఎలాంటి రెగ్యులరైజేషన్ జరుగలేదు, ఇది సవ్యంగానే వుంది అధ్యక్షా.

ఉ. 10.00

MR. SPEAKER : Yes, Question No. 8954 Minister for School Education;

(INTERRUPTIONS FROM DR. NAGAM JANARDHAN REDDY )

That is enough now. We will leave it here. Question No. 8954.

**కేంద్ర పథకం " సక్సెస్ " క్రింద పాఠశాలల అభివృద్ధి**

ప్రశ్న నెం.**85(8954)**

Sri R. Suryaprakasa Rao (Rajahmundry)- Will the Hon'ble Minister for School Education be pleased to state:

a) Whether it is a fact that High Schools in the State will get a face lift under a Central Financing Scheme called ' SUCCESS' during the 11th five year plan; and
b) If so, the details of the scheme and the number of schools in the State going to be benefited under the scheme?

**MINISTER FOR SCHOOL EDUCATION :(SRI C. DAMODAR RAJANARASIMHA) :**

a) Yes Sir,
b) The State Government is awaiting the detailed guidelines from Government of India in this regard. Government is considering to upgrade a total of 6500 High Schools in the State (including Government, Zilla Parishad and Municipal Schools) in equitably distributed manner in all the districts of the State Geographically and by population density.

(INTERRUPTIONS FROM DR. NAGAM JANARDHAN REDDY)

మిస్టర్ స్పీకర్: జనార్దనరెడ్డిగారు మీరు ఒక్క నిముషం కూర్చోండి. నెహ్రూ గారు మీరు కూడా please sit down. నెహ్రూ గారు జనార్దనరెడ్డిగారు మాట్లాడిన సందర్భంలో మీ పేరు, మీ కుటుంబ సభ్యుల పేర్లు ప్రస్తావనకు తీసుకువచ్చారు. But, in the interest of completing the Question Hour, we will leave it here అనే మాట చెప్పాను మీకు. అలాగే జనార్దనరెడ్డిగారు మీరు అడిగే సమయంలో కూడా మీరు కొన్ని స్పెసిఫిక్ ఇష్యూస్ మీద స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ కోట్ చేశారు. దానిమీద చట్టపరంగా ఏవిధంగా చేశారనేదాని మీద మంత్రిగారు వివరణ ఇచ్చారు. Under what G.O., they had given, the Minister clearly stated. Now we will leave it here. You will be getting enough options.

(INTERRUPTIONS FROM DR. NAGAM JANARDHAN REDDY)

One single supplementary and then I will close it.

డా. నాగం జనార్దనరెడ్డి: అధ్యక్షా, 2002వ సంవత్సరంలో జి.వో. ఇష్యూ చేశారు, వాస్తవమే, నేను కాదనడం లేదు. ఈ భూమి మొదట యశ్పాల్ అనే ఆవిడ పేరు మీద ఉంది . 1984 వ సంవత్సరంలో వెయ్యి గజాలు చట్ట పరంగా ఆమెకు ఇచ్చి మిగిలిన 8,609గజాలు ప్రభుత్వం స్వాధీన పరుచుకుంది. ఈ విషయాన్ని తెలుసుకొని హైదరాబాదు కలెక్టరు గారు 2005వ సంవత్సరం నవంబరులో 2006వ సంవత్సరం మార్చిలో యు.ఎల్.సి ప్రత్యేక అధికారికి ఇది ప్రభుత్వ భూమి అని లేఖలు వ్రాశారు. 2004 వ సంవత్సరంలో ఎమ్.ఆర్.ఓ కూడా ఇది ప్రభుత్వ భూమి అని నివేదిక పంపించారు సార్.

మిస్టర్ స్పీకర్ ః మీరు ఆ కాగితాలు ఫార్వర్డ్ చేయండి. Janardhan Reddy garu, you just forward those documents.

డా. నాగం జనార్ధనరెడ్డిః ఈ రెండు లేఖలను కూడా ప్రత్యేక అధికారి బుట్ట దాఖలు చేసింది సార్. 2006వ సంవత్సరం జూన్‌లో హైదరాబాదు కలెక్టరు ఆ భూమి క్రమబద్ధీకరణను వ్యతిరేకిస్తూ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ గారికి మళ్లా లేఖలు వ్రాశారు. ఇన్ని జరిగినా కూడా అన్ని చట్టాలను ఉల్లంఘించి ఈ రోజు ఆ భూమి తన వాళ్లకు కట్ట బెట్టినందుకు మంత్రిగారు దీనికి సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ ః చెబుతారు. రాజశేఖర్ గారు మాట్లాడండి.

శ్రీ డి. రాజశేఖర్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇందాక మెన్షన్ చేశారు మొట్టమొదట టి. సత్యనారాయణ అనే ఆయన పేరు మీద రెగ్యులరైజ్ అయింది, నా పేరు మీద కాదు . ఆ తరువాత నేను కొన్నాను. ఈ విషయంలో నేను ఒకటే అడుగుతున్నాను శాసన సభలో అన్ని పక్షాల వారు ఉన్నారు. ఫైల్ తెప్పించుకొని చూడండి అందులో ఏదైనా తప్పు జరిగితే ఇవాళ కూడా నేను దాన్ని వదులకోవడానికి సిద్ధంగా ఉన్నాను. వాళ్లకు తెలియదేమో, 1991 లో నాకంటే ముందు ఆ స్థలాన్ని గౌరవనీయులు శ్రీ ఎన్.టి. రామారావు గారు కొన్నారు. కావాలంటే రికార్డ్సు తెచ్చుకోమనండి . రికార్డ్సులో మొత్తం ఉంది.

డా. నాగం జనార్ధనరెడ్డిః ఫైల్స్ తెప్పించండి.

MR. SPEAKER : Now, we will leave it here. Janardhana Reddy garu, Nehru garu please sit down. Yes, Minister for Revenue.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః సర్, జనార్ధనరెడ్డి గారికి ఈ చట్టం గురించి పూర్తి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. కలెక్టరుకు భూమిని రెగ్యులరైజ్ చెయ్యాలి, వద్దు అనే అధికారం ఉండదు. ఆ అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.

డా. నాగం జనార్ధనరెడ్డిః అంటే కలెక్టరు ప్రభుత్వం కాదా? ప్రభుత్వం వేరు, కలెక్టరు వేరా? ఏం మాట్లాడుతున్నారు మీరు?

శ్రీ ధర్మాన ప్రసాదరావుః రెగ్యులరైజ్ చెయ్యాలా వద్దా అనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుంది. ఒక పర్టిక్యులర్ పర్పస్‌కు కేటాయించాలా వద్దా అనే నిర్ణయం ప్రభుత్వ స్థాయిలో జరుగుతుంది. కృష్ణారెడ్డికి భూమి ఎలా వచ్చిందంటే అది కోర్టు ఆర్డరు. సుప్రీం కోర్టు ఇచ్చిన ఆర్డరు ప్రకారం అతనికి దఖలు పడింది. దఖలు పడిన తరువాత ఆయన అది కోరుకున్నారు. కోర్టు ఇంకొక ఆర్డరు ఇచ్చింది. కోర్టు ఆయనకు అనుకూలంగా చెప్పింది తప్ప వ్యతిరేకంగా కాదు. ఈ రెగ్యులరైజ్ చేసే కార్యక్రమం ప్రభుత్వానికి సంబంధించినటువంటిది, కలెక్టరుకు సంభంధించినటువంటిది కాదు. ఇది సవ్యంగా జరిగింది . ఇందులో ఎలాంటి వైలేషన్స్ లేవని మీకు మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ నిరసన వ్యక్తం చేశారు)

MR . SPEAKER : That is enough. You cannot go on like this.

DR. NAGAM JANARDHAN REDDY : Sir, we want to protest.

MR. SPEAKER : Complete it in a minute.

డా. నాగం జనార్ధనరెడ్డిః సర్, మంత్రిగారు ఒక కొత్త నిర్వచనం ఇచ్చారు అదేమిటంటే కలెక్టరు ప్రభుత్వం కాదని. కలెక్టరు కాదు ముఖ్య కార్యదర్శి ఫైలు ను ఎస్.ఓకు ఫైలు తిప్పి పంపించారు. కోర్టు ఆర్డరు అని చెబుతున్నారు కానీ ఈ ప్రభుత్వానికి అసత్యాలు మాట్లాడడం అలవాటైపోయింది.

MR. SPEAKER : Now please register your protest. మీ చూపు ఛైర్ పైన ఉంచి కంప్లీట్ చెయ్యండి.

డా. నాగం జనార్ధనరెడ్డిః ఫైల్స్ సభ ముందు పెట్టండి. మీ అవినీతిని నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఈ రోజున రాష్ట్రంలో యు.ఎల్.సి పేరు చెప్పుకొని భూములన్నింటిని ఆక్రమించుకొంటున్నారు.

MR. SPEAKER : Janardhan Reddy garu, your protest is registered. Next question, yes Surya Prakash garu...

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావుః అధ్యక్షా, ప్రాధమిక దశ నుండి ప్రైవేటు పాఠశాలలలో మౌళిక సదుపాయాలు బాగా ఉండడం వల్ల, ఆ పాఠశాలలో ఉండే విద్యార్థులు మంచి విద్యా ప్రమాణాలు సాధిస్తున్నారు. కానీ, మధ్య తరగతి, వెనుకబడిన ప్రాంతాలలో ఉండేటువంటి పిల్లలకి సరైనటువంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేక మెరుగైన విద్యా ప్రమాణాలు అందుకోలేకపోతున్నారు. గౌరవ ప్రధానమంత్రిగారు ఇండిపెండెన్స్ డే రోజున అనౌన్స్ చేసిన "సక్సెస్'' ప్రోగ్రామ్ వల్ల రాబోయే రోజులలో విద్యార్థుల సంఖ్య పెరగడానికి మరియు విద్యా ప్రమాణాలు పెరగడానికి బాగా దోహద పడుతుంది. పాఠశాలలో లాబ్ సౌకర్యం గానీ, భవన నిర్మాణానికి గానీ ఈ "సక్సెస్'' ప్రోగ్రాం చాలా చక్కగా దోహదపడుతుంది. ఈ కార్యక్రమం మొదలు పెట్టి ఆరు నెలలు కావస్తున్నది. స్కూళ్లల్లో డ్రాపవుట్స్ కూడా ప్రాథమిక స్థాయి నుండి హై స్కూలుకు వచ్చేసరికి 30 శాతం తగ్గిపోతోంది. ఈ పరిస్థితులలో "సక్సెస్'' ప్రోగ్రామ్ వల్ల ఈ ఏడాది ఎన్ని స్కూల్స్ కు ఇటువంటి సౌకర్యాలు మెరుగు పరచాలని నిర్ణయించారో తెలియచేయమని అడుగుతున్నాను. అలాగే, ఈ కార్యక్రమం క్రింద విడుదలయ్యే నిధులు ఖర్చు చెయ్యడానికి ఏఏ స్కూల్స్ ను మార్గదర్శకాలు ఎంచుకున్నారు? ఎందుచేతనంటే చాలా చోట్ల అధికారులు చెప్పేదేమంటే ఎక్కువ శాతం పర్సెంటేజ్ ఉన్నచోట సెలెక్ట్ చేస్తున్నట్లుగా తక్కువ పర్సంటేజ్ ఉన్నచోట స్కూల్స్ యొక్క అభివృద్ధిని విడిచి పెట్టేటువంటి పరిస్థితి గనక ఉంటే ఈ కార్యక్రమానికి సరైన న్యాయం జరగదు. అలాగే విద్యాబోధనకు ఎన్ని స్కూల్స్ ఉన్నాయి? ఈ పథకం క్రింద స్కూల్స్ ను ప్రారంభించడానికి ఏ ప్రాతిపదికన ఎంపిక చేస్తారో తెలియపరచమని కోరుతున్నాను. అలాగే రాష్ట్రంలో ఒకటో తరగతిలో చేరి విద్యాభ్యాసం కొనసాగిస్తున్న విద్యార్థుల సంఖ్య 35 శాతానికి మించడంలేదు. అందుకని ఈ సక్సెస్ ప్రోగ్రాం వల్ల ఈ శాతాన్ని పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? సెకండరీ స్థాయిలో డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియచేయమని కోరుతున్నాను. అలాగే కొన్ని గ్రామాలలో ఇందిరమ్మ కాలనీలలో ఉండే పిల్లలకు కొత్త స్కూల్స్‌ని ఈ ప్రోగ్రాం ద్వారా శాంక్షన్ చేస్తారా? ఇప్పటికి ఈ కార్యక్రమం మొదలు పెట్టి ఆరు నెలలు అయింది. వీటిని గురించి ఏవిధమైన వివరాలు మాకు

ఇవ్వలేదు. ఈ రోజున రాష్ట్రం అన్ని రంగాలలో శరవేగంగా ప్రగతిని సాధిస్తున్నది. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఇంత వేగవంతమైన అభివృద్ధి గతంలో ఎప్పుడూ చూడలేదు. అటువంటిది స్కూల్స్‌లో సక్సెస్ పేరుతో ప్రోగ్రాం లో గౌరవ మంత్రివర్యులు ఏ విధమైనటువంటి వివరాలు మాకు ఇవ్వలేదు. దీని మీద శాసనసభ్యులందరిలో కూడా తీవ్రమైన కలత ఉంది. ఎందుచేతనంటే ఏఏ స్కూల్స్, ఏఏ గైడ్‌లైన్స్ ప్రకారం సెలెక్ట్ చేస్తారనేది తెలియపరచవలసిందిగా, అలాగే 'ఎడ్యుకేషన్ ఫర్ ఆల్', గోల్ సాధించడానికి తీసుకునేటువంటి చర్యలేమిటో తమరి ద్వారా తెలియపరచవలసిందిగా కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ సి.దామోదర్‌రాజనరసింహ:అధ్యక్షా, ఈ సక్సెస్ ప్రొగ్రామ్ ప్రధాన మంత్రి ప్రకటన చేసి అప్పుడే 5 సంవత్సరాలు అయినది. కంప్లీట్ గైడ్‌లైన్సు అందలేదు. గైడ్‌లైన్సు వచ్చిన తరువాత we are start commencing from this year. The entire budget is only about 5,000 crores every year. We will be spending about 1000 crores. The share is 75%,25%, the share of the State Government 25% and 75% is the share of Central Government with regard to success of complete guidelines I submit the same thing to the Hon'ble Member with regard to identification of Schools. The strength of the Children in that school జియోగ్రఫికల్ లోకేషన్ దానికి తోడు పాపులేషన్ డెన్సిటి ఇవి అన్ని దృష్టిలో పెట్టుకొని స్కూల్సును ఐడింటిఫై చేశాము. Totally we are trying to strengthen 6500 schools. అందులో ఈసంవత్సరం వెయ్యి, 1200 స్కూల్సు ఐడింటిఫై చేయాలని ప్రక్రియ మొదలు పెట్టినాము Once we get the guidelines from the Central Government we will start this picture.

MR.SPEAKER: Very specific one.

శ్రీ ఆర్.సూర్యప్రకాశరావు: అధ్యక్షా, వెయ్యి కోట్ల రూపాయలతో ప్రార ంభమైనటువంటి ఈ 11వ పంచవర్ష ప్రణాళిక కార్యక్రమంలో గౌరవ సభ్యులను, విద్యాశాఖ అధికారులతో కూర్చొపెట్టి దీని మీద ఒక విధమైన గోష్టిని ఏర్పర్చినట్లయితే ఇంకా మంచి సజెషన్సు చేయడానికి మాకు అవకాశం ఏర్పడుతుందని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ సి.దామోదర్‌రాజనరసింహ: అధ్యక్షా, It will take into cognizance of the Members and we take a decision.

MR.SPEAKER:- Have a seminar on that. I am sorry, after 9.30 only one single supplementary question . Q.No.86(9318) has been postponed. Question No.9114 Minister for Information and Public relations and Tourism.

## గోల్కొండ గెస్ట్ హౌస్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచుట

ప్రశ్న నెం.87 (9114)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)– గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) గోల్కొండ అతిథి గృహం (షేక్‌పేట సరాయి) శిథిలావస్థలో ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) సదరు అతిథి గృహం చెత్త వేసే స్థలంగా మారిందన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) సదరు అతిథి గృహాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరిచే ప్రతిపాదనలేవైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా;

ఈ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రి ( శ్రీ ఆనం రామనారాయణరెడ్డి):**

అ) అవునండీ.

ఆ) లేదండి

ఇ మరియు ఈ) పునరుద్ధరణ, పరిరక్షణ ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, ఈ గోల్కొండ అతిథి గృహం హైద్రాబాదుకే కాదు ఆంధ్రప్రదేశ్‌కే చారిత్రాత్మకమైనటువంటి అతిథి గృహం . గత 15,20 సంవత్సరాల నుంచి అతిగతి లేకుండా ఒక చక్కటి చారిత్రాత్మకమైనటువంటి ఆ భవనం శిథిలావస్థలో వున్నది. దాని గురించి చాలా సందర్భాలలో ఎన్నో సంవత్సరాల నుంచి అడిగినప్పటికి దానిని ఇంకా ఇప్పటివరకు ఏమాత్రం పట్టించుకోలేని పరిస్థితి వుంది. అది 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నటువంటి గెస్టుహౌస్. ఆ 10 ఎకరాల విస్తీర్ణం ఈరోజుదాదాపు 100 కోట్ల రూపాయలు విలవైన గెస్టు హౌస్. ఆ గెస్టు హౌస్ అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే ఆలోచన మీరు ఏ మైనా చేస్తున్నారా? ఒక వేళ పర్యాటక కేంద్రంగా చేస్తే ఎప్పటివరకు చేస్తారు? ఏమి చేయాలని మీరు నిర్ణయం తీసుకున్నారు. తీసుకుంటే మీరు ఎప్పటివరకు పూర్తి చేస్తారు? అది ప్రజలకు అందించడానికి మీరు ఎంత సమయం పడుతుందని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, ఈ గోల్కొండ గెస్టు హౌస్‌కి షేక్‌పేట సరాయి అనేటటువంటి నామకరణం కూడా వుంది. గౌరవ సభ్యులు చెప్పినట్టు దీనియొక్క వైశాల్యం 3 ఎకరాల 26 కుంటలు విస్తీర్ణంలో దీనిని ఏర్పాటు చేయడం జరిగింది. ఇది చారిత్రిక విలువగల భవనంగా ఆ ప్రాంతాన్ని ఆర్కిలాజికల్ డిపార్టుమెంటు వాళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. దీనిని అభివృద్ది చేయడానికి ఇప్పటివరకు 14 లక్షలరూపాయలు ఖర్చు చేసి కొంత భాగం పునర్నిర్మాణం చేయడం జరిగింది. దీనికి తిరిగి కోటి 25 లక్షల 30 వేల రూపాయలు అంచనాలు తయారు చేయడం జరిగింది. దీనిని 12 వ ఆర్థిక ప్రణాళికలో చేర్చి నిధులు మంజూరు చేయడం కూడా జరుగుతోంది. ఇప్పటికే దీని అంచనాలు అన్నీ ప్రభుత్వానికి వచ్చాయి. త్వరలోనే ఈ అంచనాలను పరిశీలన చేసి మంజూరు చేసి ఈ చారిత్రిక కట్టడాన్ని ఆ ప్రాంతాన్ని కాపాడే విధంగా

పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, నిజంగా చాలా చక్కటి గెస్టుహౌస్ అది ఒక మాన్యుమెంట్ అది వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోమని తమరి ద్వారా అడుగుతున్నాను. అది కాపాడే బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఇది వెంటనే మాన్యుమెంటుగా డిక్లేర్ చేయమని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: ఆధ్యక్షా, నేను ముందే చెప్పడం జరిగింది. ఆర్కిలాజికల్ మాన్యుమెంటు క్రింద డిక్లేర్ చేయడం జరిగింది. దీనికి ఇప్పటికే 14 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. మరో కోటి 25 లక్షల 30 వేలరూపాయలు ఖర్చు చేయడానికి అంచనాలు అన్ని తయారు అవుతున్నాయి .12వ పంచవర్ష ప్రణాళికలో దీనికి నిధులు మంజూరు చేసి తప్పనిసరిగా దీనిని ప్రొటక్టెడ్ మాన్యుమెంట్ క్రింద ఆన్ని విధాల చర్యలు తీసుకొని దీనిని ప్రర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

## గ్రానైటు, చలువ రాతి గనుల లీజు

ప్రశ్న నెం. 88 (9192)

సర్వశ్రీ చాడా వెంకటరెడ్డి, జి.దేముడు(చింతపల్లి), పి. వెంకటరెడ్డి(మునుగోడు), షేక్‌నాజర్‌వలి(విజయవాడ-పడమర), ఆర్.రవీంద్రకుమార్(దేవరకొండ), పి.వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్)- గౌరవనీయులైన గనుల, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియదేస్తారాః

అ) రాష్ట్రంలో గ్రనైటు, మార్బులు, తదితర స్టోన్సు త్రవ్వుకొనేందుకోసం మైనింగ్ లీజులు/లైసెన్సులను జిల్లా వారీగా ఎన్ని సంస్థలకు ఎంతమంది వ్యక్తులకు మంజూరు చేయడంమయింది; వాటి వివరాలేమిటి;

ఆ) రాష్ట్రంలో ఈ మైనింగ్ లీజులపై రాయల్టీ తదితర పన్నుల ద్వారా జిల్లావారీగా వచ్చిన వార్షికాదాయ మొత్తం ఎంత;

ఇ) తగినంత మంది సిబ్బంది లేకపోవడం వల్ల, మన రాష్ట్రం నుండి అట్టి మెటీరియల్‌ను ఇతర ప్రాంతాలకు చేస్తున్న ఎగుమతులపై సరైన పర్యవేక్షణ, నియంత్రణలు లేనందున, కోట్లాది రూపాయల ఆదాయం నష్టం అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఈ ) అయితే, తగినంతమంది సిబ్బందిని నియమించేందుకు, అట్టి ఆక్రమ ఎగుమతులపై నియంత్రణ కలిగి వుండేందుకోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీమతి పి.సబిత):

అ) జిల్లా వారీగా బ్లాకు, కలర్ గ్రనైట్, మార్బులకు మంజూరు చేసిన కౌళ్ల సంఖ్య సూచించే పట్టికను సభా సమక్షంలో వుంచడమయింది.

ఆ) జిల్లావారీగా మంజూరు చేసిన కౌళ్ల నుండి వసూలు చేసిన ఆదాయాన్ని సూచించే పట్టికను సభా సమక్షంలో వుంచడమయింది.

ఇ) లేదండీ.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం అసంబద్ధంగా వుంది అనుకోండి. రాష్ట్రంలో ప్రతి వనరులు బాగా ఉన్నాయి, వాటిని మనం ఉపయోగించుకోవాలి. వీలైనంతవరకు మనం ఆదాయాన్ని పెంచుకోడానికి ప్రయత్నం చేయాలనేది నా ప్రశ్న. నా అభిప్రాయం ఏమంటే బ్లాకు గ్రనైట్, కలర్ గ్రనైట్, మార్బులకు సంబంధించి 2025 మందికి లైసెన్సు ఇవ్వబడింది. ఎంతమంది సిబ్బంది ఉన్నారో తెలుపమన్నాను. దానికి సంబంధించిన విషయం తెలుపలేదు. అందువల్ల ఇప్పుడు తెలుపమని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను. వారు సిబ్బంది కొరత లేదని చెప్పారు. ఇంతమందికి లైసెన్సు ఇచ్చినప్పుడు వాటిపైన పర్యవేక్షణ సరిగా లేదని మాకు ఉన్న సమాచారం . దానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి. ఒక ఉదాహరణ గ్యాలెక్స్ గ్రనైట్ వుండి చీమకుర్తి చెక్‌పోస్టు ద్వారా మద్రాసు పోర్టుకి ఇక్కడి నుంచే పోతుంది. రాయల్టీ ఎగవేతి జరుగుతోంది. ఒకే వే బిల్లు మీద అనేక టన్నుల మెటిరీయల్ పోతుందని మాకు సమాచారం వుంది. దీనికి సిబ్బంది కొరత అనేకమైనటువంటి లోపాలు ఉన్నాయి. దీనిపైన ప్రభుత్వం సరైన సమాచారం ఇవ్వాలని తమరి ద్వారా అడుగుతున్నాను.

ఉ.10.20

శ్రీ చాడ వెంకట రెడ్డి: అలాగే ఇప్పుడు లెక్కలు చూస్తే, ఈ లైసెన్స్ ఇచ్చిన వారి దగ్గర వేల కోట్ల రూపాయలు టర్నోవర్ అవుతుంది. ప్రభుత్వ లెక్కల పట్టిక చూస్తే కేవలం వంద కోట్ల రూపాయల ఆదాయం మాత్రమే వస్తున్నది. అంటే ఆదాయం తగ్గుతుంది. మనం సంక్షేమానికి ఖర్చు పెట్ట లేకపోతున్నాము. అంటే ఆదాయం రాబట్టాలి. ఖర్చు పెట్టాలి. అయితే, ఇప్పుడు కొంత మంది పెట్టుబడిదారులే కోట్లకు పడగలెత్తుతున్నారు. పేద వారు మరింత పేద వారుగా మారిపోతున్నారు. అందువల్ల సంక్షేమానికి ఉపయోగపడే పరిస్థితులను ఆలోచించాలి. అందువల్ల ప్రభుత్వం పెట్టుబడిదారుల పక్షం కాకుండా, పేదల పక్షంగా ఆలోచిస్తే మంచిదని, దానికి సంబంధించిన విషయంలో సరైన సమాధానం మంత్రి గారు ఇవ్వాలని కోరుచున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి: అధ్యక్షా, ప్రత్యేకంగా గ్రానైటు మీదనే ఈ ప్రశ్న వేయడం జరిగింది. జిల్లాల వారిగా గ్రానైటు నిలువలు గాని, దాని మీద వచ్చిన ఆదాయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది. సభ సమక్షంలో వుంచడము జరిగింది. దాదాపు 17 జిల్లాలలో ఈ గ్రానైటు నిలువలు వున్నాయి. గ్రానైటు వెలికితీత ఇల్లీగల్‌గా జరగ కుండా కట్టదిట్టం చేయడం వల్ల, ఈ మూడు సంవత్సరాలలో గణనీయంగా ప్రగతి సాధించడం జరిగింది. దాదాపుగా ఈ మూడు సంవత్సరాలలో రూ. 308 కోట్ల ఆదాయం ఈ గ్రానైటు

వల్ల రావడం జరిగింది. అంటే గౌరవ సభ్యులు అడిగింది డిపార్టుమెంట్‌లో ఉద్యోగస్తులు తక్కువగా వున్నారు. కాబట్టి, లీగల్ మైనింగ్ జరుగుతుందనేది అక్కడ అడిగారు. డిపార్టుమెంట్‌లో ఉద్యోగస్తులు తక్కువ మంది వున్నప్పుడు కూడా పకడ్బందిగా ఏర్పాటు చేయాలనే ఉద్దేశముతోనే చూస్తున్నాము. కాబట్టే ఈ విధంగా ఆదాయం కూడా రావడం జరిగింది. నిజంగానే డిపార్టుమెంట్ పరంగా డిపార్టుమెంట్‌ను పటిష్టపరచాల్సిన అవసరం వుందని, ఈ ప్రభుత్వం అధికారములోకి రాగానే గౌరవ ముఖ్య మంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మొదటగా డిపార్టుమెంట్‌ను పటిష్టపరిస్తే ఈ మినరల్‌ను అంత ఉపయోగించుకోవచ్చు అనే ఉద్దేశముతో ఈ ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరములోనే ఖనిజ ఆక్రమ త్రవ్వకాలు, ఆక్రమ రవాణాలను అరికట్టడానికి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ట్రాన్స్‌పోర్ట్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి తోడుగా ఆక్రమ రావాణాలపై నిరంతరం నిఘా వుంచడానికి, ఖనిజ ఆదాయం పెంచడానికి కూడా ప్రభుత్వం ఒక ప్రత్యేక నిఘా విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా 3 సెంట్రల్ విజిలెన్స్ బృందాలు, 8 రీజియనల్ విజిలెన్స్ బృందాలు, 6 తాత్కాలిక చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. దీని గురించి ప్రత్యేకంగా రూ. 2 కోట్లు మంజూరు చేసి, మొదటి సంవత్సరంలో ఆ విధంగా చర్యలు తీసుకుంటు, ఇటీవలిగా ఈ ఆర్థిక సంవత్సరములో ఇసుక మరియు ఇతర ఖనిజాల అక్రమ రవాణాల సమర్ధవంతంగా నిరోధించడానికి, రెవిన్యూ వసూలు పెంచేందుకు 15 ప్రత్యేక విజిలెన్స్ బృందాలను అన్ని స్థాయిల్లో శాశ్వతంగా అవసరమైన దాదాపు 108 టెక్నికల్ పోస్టులను కూడా మంజూరు చేయడం జరిగింది. ఇదే మాదిరిగా 208 మంది సిబ్బందిని అవుట్ సోర్స్ ద్వారా భర్తీకి అంటే దాదాపుగా 366 పోస్టులను ఈ ప్రభుత్వం మైనింగ్ డిపార్టుమెంట్‌కు మంజూరు చేయడం జరిగింది. దీని మీద దాదాపుగా రూ. 500 కోట్లతో ఈ పోస్టులను మంజూరు చేయడం జరిగింది. గతంలో వున్న దానికి 48 శాతం అధికంగా పోస్టులు మంజూరు చేయడం జరిగింది. దీని ద్వారా ఆక్రమంగా రవాణా జరుగడం గాని, లేకపోతే ఖనిజాల ఉత్పతి పెంచడం గాని, దీనికి ఆక్రమ నిబంధాన్ని ఆరికట్టడం కూడా జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో మైనింగ్ రెవిన్యూ గత మూడు సంవత్సరాలతో పోలుచుకుంటే, దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానములో వుంది. గత రెండు సంవత్సరాలలో మినరల్ రెవిన్యూలో మొదటి స్థానంలో మన రాష్ట్రం వుంది. ముఖ్యంగా ఈ మైనర్ మినరల్ అనేది దేశంలోనే మొదటి స్థానంలో వున్నాము. మైనర్ మినరల్ రెవిన్యూ అనేది కూడా దాదాపుగా 45 శాతం, మేజర్ మినరల్ రెవిన్యూ అనేది 55 శాతం రెవిన్యూ సాధించాము. ఈ మైనర్ మినరల్ రెవిన్యూ అనేది రాష్ట్ర ప్రభుత్వం కంట్రోల్‌లో వుంటుంది. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దేశ ఖనిజ ఆదాయంలో రాష్ట్రం రెండు సంవత్సరాల నుంచి మొదటి స్థానంలో వున్నామంటే పగడ్బిందిగా అమలు చేస్తున్నాము. కాబట్టి ఈ రెండు సంవత్సరాల నుంచి మొదటి స్థానంలో వున్నాము. మూడవ సంవత్సరంలో కూడా ఖనిజ ఆదాయంలో దేశంలో రాష్ట్ర ం మొదటి స్థానంలో వుండబోతుందని, దీనికి ఈ ప్రభుత్వ పని తీరే నిదర్శనమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు సిబ్బంది తక్కువగా వున్నారని, మేము సిబ్బందిని పెంచడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. చాలా సంతోషం. అయితే రాయల్టీ పెంచడానికి ఏమైనా ఆలోచిస్తారా అని తమరి ద్వారా అడుగుతున్నాను. ఈ రోజు ఇనుప ఖనిజానికి మార్కెట్టులో రూ. 3 వేలు టన్నుకు వుంది. ప్రభుత్వానికి వచ్చేది రూ. 27 అని పత్రికలలో చూస్తున్నాము. మూడు వేలకు, 27 రూపాయలకు చాలా తేడా వుంది. దీని పైనా కూడా ఆదాయం పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డిః అధ్యక్షా, ఖనుప ఖనిజం అనేది ఇది మేజర్ మినరల్ దీని రాయిల్టీ నిర్ణయించేది కేంద్ర ప్రభుత్వం. మైనరల్ మినరల్ పైన రాష్ట్ర ప్రభుత్వం కంట్రోల్ వుంటుంది. ప్రత్యేకంగా గౌరవ సభ్యులు గ్రానైటు మీద అడిగారు. కాబట్టి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మనం రాయిల్టీ పెంచుకుంటూ పోతున్నాము. ఈ ప్రభుత్వ అధికారములోకి రాగానే కూడా ఈ గ్రానైటు విషయంలో కొంత రాయిల్టీ కూడా పెంచడం జరిగింది. ఖనుప ఖనిజం అనేది కేంద్ర ప్రభుత్వ కంట్రోల్‌లో వుంటుంది. గతంలో చెప్పినట్లు మనం ఆ విధంగా ఖనుప ఖనిజం మీద రాయిల్టీ పెంచలేము. కాబట్టి సెస్స్ వేయడం జరిగింది. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చేటట్లు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:-

Q.No.89(8924) has been postponed at the request of the Member.
Q.No.90(9153) has been postponed at the request of the Member.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు(అనుబంధము -1)

MR.SPEAKER:- All papers have been laid on the table of the House

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రము

A copy of the 7th Annual Report of the Southern Powers Distraction Company of Andhra Pradesh Limited for the year 2006-07, in compliance with Sections 617, 619, 619-A and 619-B of the Companies Act. 1956.

## సభా సమక్షము నందు పెట్టబడిన పత్రము

Dr. Y.S. Rajasekhara Reddy, Leader of the House to place on the Table a Copy of the report on the decisions of the Business Advisory Committee tqakne at its meeting held on 21st February, 2008.

## సంతాప ప్రతిపాదనలు

I am on the Condolence Motion. “This House places on record its deep sense of sorrow at the demise of Sri K.Ananth Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.”

Sri Ananth Reddy, represented from Balkonda Assembly Constituency, Nizamabad District in 1952. He served as founder President to Nizamabad Beedi Sangham and Trade Union Leader. He strived hard for the development of his Constituency. He expired on 19th November, 2007.

The second Condolence Motion. “This house places on record its deep sense of sorrow at the demise of Smt. Bhavanam Jayapradha, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family.”

Smt. Bhavanam Jayaprada represented from Vinukonda Assembly Constituency, Guntur District during 1967-72, 1972-78. Smt. Bhavanam Jayaprada, served as Minister for Power in the Cabinet of Sri P.V.Narasimha Rao and Minister for Women and Child Welfare in the Cabinet of Sri Marri Chenna Reddy. She served as Chairman, Costal Districts Development Board and Member, Tirumala Tirupathi Devasthanam. She strived hard for the development of her Constituency. Smt. Bhavanam Jayaprada expired on 3rd December, 2007. She was 75 years old.

The third Condolence Motion. “This House places on record its deep sense of sorrow at the demise of Sri P.Ganga Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family. “

Sri P.Ganga Reddy, was born on 7th June, 1933 at Nirmal in Adilabad District. Sri P.Ganga Reddy, represented from Nirmal Assembly Constituency, Adilabled District during 1978-83. He served as Minister for Excise and Civil Supplies. He was elected as Member of Parliament during 1967-77. He strived hard for the development of his Constituency. He expired on 6th December, 2007. He was 74 years old.

Let us observe two minutes silence in respect of the departed souls.

(Then the House observed silence nem com for two minutes)

( Then the House adjourned at 10.30 A.M. for 10 minutes for Tea break.

- - -

**(The House re-assembled at 10.43 a.m. with the Hon'ble Madam Deputy Speaker in the Chair)**

## 2008-2009 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ (మూడవ రోజు)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్ గారూ, ఈ ప్రభుత్వపు చిట్ట చివరి బడ్జెట్‌ను మొన్ననే రోశయ్య గారు ప్రవేశ పెట్టారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరువాత ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. ఎప్పుడైనా ఒక ప్రభుత్వం క్రొత్తగా వచ్చినప్పుడు ప్రవేశపెట్టేటువంటి బడ్జెట్‌కు చివరిగా ప్రవేశపెట్టే బడ్జెట్‌కు చాలా వ్యత్యాసం ఉంటుంది. మొట్టమొదట సంవత్సరము క్రొత్తగా వస్తారు, తమకు ఉన్నటువంటి ప్రాధాన్యతలను నిర్ణయించుకుంటారు, కొన్ని కేటాయింపులు చేసుకుంటారు. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కానీ, ఒక్క మంత్రిగారు కాని, కనీసం మొదటి వరుస బెంచిలో ఏ ఒక్కరూ లేరు. దీని ప్రకారం వారికి శాసనసభ మీద, బడ్జెట్ మీద ఎంత గౌరవం ఉన్నదో తెలుస్తున్నది. అధ్యక్షా, మీరు వారిని ఈ విషయమై మందలించాలి. ఈ విధంగా ప్రభుత్వంలో ఎవరికీ జవాబుదారితనం లేకపోవటం మంచిది కాదు. I am not here to make the records or break the records. మీలాగా 5,6 గంటలు మాట్లాడి మేము ఏదో చేసేస్తున్నామని చెప్పడానికి కాదు ఇక్కడ ఉన్నది. మెయిన్ అపోజిషన్ పార్టీగా బడ్జెట్ పైన మా అభిప్రాయాలు తెలియచేస్తున్నప్పుడు, ప్రజల పక్షాన మేము జవాబుదారీతనంగా ఉన్నప్పుడు ప్రభుత్వ అధికారులు వాటికన్నింటికి కూడా జవాబు చెప్పవలసిన అవసరం ఉంది. అందుకే నేను ఆ విషయాన్ని గుర్తు చేశాను. ఈ విధంగా సభలో మంత్రులు లేకపోవడం చాలా బాధాకరమైన విషయము.

కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరములు అయ్యింది. ఒక ప్రభుత్వానికి ప్రజాస్వామ్యములో నాలుగు సంవత్సరాల కాలం చాలా ముఖ్యమైనది. అమెరికా లాంటి దేశాలలో ప్రజాస్వామ్యం అక్కడి అధ్యక్షులను ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఎన్నుకుంటారు. మన దేశంలో రాజ్యాంగబద్ధంగా ఐదు సంవత్సరాలు అవకాశము ఉంది. అమెరికాలో అఫెక్టివ్‌గా గవర్నమెంటు మూడు సంవత్సరాలు మాత్రమే పని చేస్తుంది. నాలుగో సంవత్సరం వచ్చేటప్పటికి వారికి ఎన్నికల సమయం మొదలు అవుతుంది. ఇప్పుడు అమెరికాలో పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా ఒకవైపు ఒబామా, హిల్లరీ క్లింటన్ పార్టీ అభ్యర్థులుగా ఏ విధంగా పోటీ పడుతున్నారో చూస్తున్నాము. ఈ నాలుగు సంవత్సరాల కాలం చాలా ముఖ్యమైనది అని చెప్పటానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఒక ప్రభుత్వము బ్రహ్మాండమైనటువంటి అభివృద్ధిని చూపడానికి అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరము బడ్జెట్ చాలా బ్రహ్మాండంగా ఉంటుందని, ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని ఎదురుచూశాము. అందులో ఈ సంవత్సరము ఎన్నికల సంవత్సరము కాబట్టి ఇంకా చాలా జాగ్రత్తలు తీసుకొని బడ్జెట్ ప్రజంటేషన్ ఇస్తారేమో అని మేము చాలా ఆశతో ఎదురు చూశాము. మీరు బయట కూడా చాలా ఉద్యమాలు చూస్తున్నారు. ఎంతోమంది పేద జనం, అట్టడుగు జనాలందరూ కూడా రకరకాల ఉద్యమాలు నిర్వహిస్తూ, ఈ బడ్జెట్‌లో తమకు న్యాయం జరుగుతుందని ఆశించారు. కాని ఈ ప్రభుత్వము తన సహజ నైజాన్ని బయటపెట్టుకుంది తప్ప ప్రజల పక్షాన, ప్రజల కోసము ఈ బడ్జెట్ ను విడుదల చేసినట్లుగా నాకు కనిపించుట లేదు.

రోశయ్య గారు 13 బడ్జెట్‌లు ప్రవేశపెట్టాము అని గొప్పగా చెప్పుకున్నారు. చాలా సంతోషము. బహుశా అది అరుదైన గౌరవము. ఒక ఆర్థిక మంత్రి 13 బడ్జెట్‌లు ప్రవేశ పెట్టడంతో రాష్ట్ర చరిత్రలో రోశయ్యగారు ఒక రికార్డ్ సృష్టించారు. బహుశా భవిష్యత్తులో కూడా ఎవరూ ఆ రికార్డును బ్రేక్ చేయలేరేమో? ఈ అవకాశం భవిష్యత్తులో ఎవరికి ఉంటుందో తెలియదు. ఈ ఘనత రోశయ్యగారికే దక్కింది. అధ్యక్షా, 13 వ బడ్జెట్‌తో ఆ ఘనత ముగిసిపోతుంది. ఎందుకో గాని అందరు 13 వ నంబరు అశుభం అంటారు. It is not a lucky number.

ఉ.10.50

ఆ విధంగా 13వ బడ్జెట్ ఆయనతో ఎండ్ అయిపోతుంది. మీరు గొప్పగా చెప్పుకున్నారు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ దాటిస్తాం, దాటిస్తాం అని చెప్పి దాటించారు. లక్షా, నాలుగు వందల 36 కోట్ల రూ.ల బడ్జెట్ పెట్టి చరిత్ర మాత్రం సృష్టించారు. అందులో ఏ మాత్రం అనుమానం లేదు. అయితే ఒక నానుడి ఉంది అధ్యక్షా....

మేడమ్ డిప్యూటీ స్పీకర్: ఒక్క నిమిషం. అయితే రేపు రాబోయే 13వ ముఖ్యమంత్రి అన్‌లక్కీనా? మీరెందుకు అది కోరుకుంటున్నారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : బడ్జెట్ అమ్మా ! బడ్జెట్ గురించి చెపుతున్నాను. లక్ష కోట్లు దాటిపోయింది బడ్జెట్, లక్ష కోట్ల ఆదాయం వచ్చేసింది అని గొప్పగా చెప్పుకున్నారు. చాలా సంతోషం. అయితే ఒక నానుడి ఉంది. దక్షుడు లేని ఇంట లక్షలు వచ్చినా నిలువ నీడ లేదన్నట్లుగా, దక్షత గల్గిన వాడు ఉంటే, అ దక్షతతో వచ్చిన డబ్బును నిర్వహిస్తే, మనం లక్ష్యాలను చేరుకోగల్గుతాము, ఆ విధంగా డబ్బుకి న్యాయం జరుగుతుంది. ఆ విధంగా కాకుండా ఎన్ని లక్షల కోట్లు వస్తే లాభమేమి? దుబారా ఖర్చులు, ఇష్టానుసారంగా కేటాయింపులు సరైనటువంటి ప్రాధాన్యత క్రమంలో ప్రాధాన్యతలను నిర్దేశించుకోకపోవడం వీటన్నింటి వల్ల, మీకెన్ని లక్షలు వచ్చినా దాని ఫలితాలు ప్రజలకు చేరుతాయా లేదా అనేదే మనం ఇక్కడ ఆలోచించుకోవలసిన విషయం. అయితే మీకు ఆ లక్షల కోట్ల రూపాయలు ఏ విధంగా వచ్చాయి అనే విషయానికి నేను తర్వాత వస్తాను. కాని ముందుగా ఈ లక్ష కోట్ల రూపాయలకు మీరిచ్చిన కేటాయింపులేమిటి? ఏ విధంగా మీరు కేటాయింపులు చేసుకుంటూ వచ్చారు? అన్ని రాజకీయ పార్టీలు నిన్ననే ముక్తకంఠంతో పేద వర్గాల వారికి మీరు ఏ విధంగా కేటాయింపులు ఇవ్వాలో చెప్పిన విధానాన్ని మీరు చూశారు. ఎందుకంటే రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వానికి ఒక ప్రత్యేకమైన స్థానం, పాత్ర ఉంది. ఎవరైనా సరే, ఈ దేశంలో వ్యక్తులు ఎంత పెద్ద పవర్‌ఫుల్ పర్సనాల్టీస్ అయినా కావచ్చు, కాని వారెవరికి పని చేసే అధికారం లేదు. వారు టాటా బిర్లాలు కావొచ్చు, అంబానీలు కావొచ్చు. వారి దగ్గర వేల కోట్ల రూపాయలు ఉండొచ్చు కాక. వారికి పెద్ద పెద్ద పరిశ్రమలు ఉండొచ్చు కాక. కాని వారెవ్వరూ ట్యాక్స్‌లు వేసి, ప్రజల సొమ్ముతో మళ్లీ అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేసే అవకాశం రాజ్యాంగం కల్పించలేదు. కాని ఆ ఒక్క అవకాశం ప్రభుత్వానికే ఉంది. ఆ బాధ్యత ప్రభుత్వానికే ఉంది. ప్రభుత్వ బాధ్యత ఏమిటో రాజ్యాంగంలో నిర్దేశించబడింది. రాజ్యాంగం చాలా స్పష్టంగా చెపుతోంది. రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలు కూడా చాలా స్పష్టంగా చెప్పాయి. ఎవరు ప్రభుత్వంలో ఉన్నా, సమానత్వాన్ని ముందు తీసుకుని రావాలని చెప్పింది. దేశ సంపద అందరికీ చెందేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని రాజ్యాంగం చెప్పింది. అసమానతలు లేని సమాజ నిర్మాణం చేయాలని చెప్పింది. సంపద ఎక్కడ కూడా ఏ కొద్ది మంది చేతుల్లో ఉండకుండా చూడవలసిన బాధ్యత కుడా ప్రభుత్వాల మీద ఉందని రాజ్యాంగం నిర్దేశిస్తోంది. కాబట్టి అధికారంలో ఎవరు ఉన్నా ఆ ఫ్రేమ్‌వర్క్‌లోనే ప్రభుత్వాలు పనిచేసుకోవాలని Directitve Principles of State

Policy చెపుతోంది. రాజ్యాంగంలోని అనేక నిర్దేశాలు ఆ విధంగా మనకు చెపుతున్నాయి. ఆ విధంగా మనం మన బాధ్యతల్ని ఎంతవరకు నిర్వర్తిస్తున్నామనేది ఇక్కడ ప్రశ్న. ఆ విధంగా అసమానతలు లేని సమానత్వం కోసం, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం, అట్టడుగు వర్గాల్ని పైకి తీసుకుని వచ్చి పేదరికం లేని సమాజం కోసం మనకు వస్తున్న నిధుల్ని ఖర్చు పెడుతున్నామా లేదా, ఆ దిశలో మనం ప్రణాళికలు వేసుకుని నడుస్తున్నామా లేదా అని మనం ఈ రోజు ఆలోచించుకోవాలి. అయితే గౌ. ముఖ్యమంత్రిగారు మొన్న గవర్నర్‌గారి అడ్రస్ మీద ధన్యవాదాలు తెలిపే చర్చ సందర్భంగా ఆరు గంటలపాటు సేపు చాలా సుదీర్ఘోపన్యాసం ఇచ్చారు. నేను మొదటి రోజు చాలా శ్రద్ధగా విన్నాను.

జి.డి.పి. విషయమై ఒక పత్రికలో వచ్చిన కథనం గురించి గౌ.ముఖ్యమంత్రిగారు దాదాపు గంటా పదిహేను నిమిషాలపాటు సమాధానం ఇచ్చారు. వారికి ఉన్న ఆధారాన్ని బట్టి ఆ పత్రిక అంచనా వేసింది. గ్రోత్ రేటు పైన difference of opinions వస్తుంటాయి. డిఫరెంట్ మెథడాలజీ అడాప్టు చేస్తూ ఉంటారు. ఆ డిటేల్స్‌లోకి వారు వెళ్లారు. వాటన్నింటిపై నేను కౌంటర్ వేయడానికి నేను ఇక్కడ సిద్ధంగా లేను. అవసరం లేదని కూడా అనిపించింది. వారు ఉగాది పంచాంగంలో చెప్పినట్లు చెప్పారు. పంచాంగం ఏముంటుంది అధ్యక్షా? పాపం పంచాంగం చదివే పండితులు ఎవరికి అనుకూలమైన పంచాంగం వాళ్లకు చెపుతారు. అందరూ అట్లా ఉండరు. కొద్ది మంది మాత్రం పాపం తంటాలుపడి చెపుతారు. ఆ విధంగా పంచాంగం చదివినట్లు పంచాంగం చదివి రికార్డు సృష్టించడం కోసం ఆరు గంటలపాటు సుదీర్ఘోపన్యాసం చేశారు. అది వేరే విషయం అనుకోండి.

ఏమైనా గ్రోత్ రేటు ఇప్పుడు 10.37 శాతం వచ్చిందని, అది హైయస్టు అని వారు చెప్పారు. అయితే నేను వారిని ఒకటి అడగదలచుకున్నాను. అధ్యక్షా, నేను కూడా ఎకనామిక్స్ స్టూడెంటునే. అప్పుడు ఉన్న విద్యా విధానం వల్ల కాలేజ్ ద్వారా ఎక్కువుగా విషయాలు తెలుసుకోకపోయినా, ఆ తర్వాత అనేక రకాల పుస్తకాలు చదివే అలవాటు నాకు ఉండటం వల్ల పుస్తకాలు చదవడం ద్వారా కాని, అనుభవపూర్వకంగా గాని, దేశ ఆర్థిక పరిస్థితి గురించి అప్పుడప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేస్తూ ఉంటాను. కాబట్టి నాకు ఒక దేశం గురించి ఎగ్జాంపుల్ చెప్పమనండి. కేవలం మూడు సంవత్సరాల్లోనే గ్రోత్ రేటు పది శాతం పైనే తీసుకుని వచ్చిన దేశం ఏదైనా ఉందా చెప్పమనండి. ఎటువంటి బేస్ లేకుండా, అంతకు ముందు ప్రయత్నాలు జరగకుండా, ప్రభుత్వం వస్తూ వస్తూనే మొత్తం పదిన్నర శాతం గ్రోత్ రేటు తీసుకుని వచ్చిన దేశమేదైనా ఉందా? పోనీ గ్రోత్ రేటు పెంపొందడానికి కావలసిన గ్రోత్ ఇంజన్స్ ఏమిటి అనేది మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. మీరు వచ్చి నాలుగు సంవత్సరాలవుతున్నది. బడ్జెట్ కేటాయింపుల ఖర్చు విషయానికి వస్తే, మీరు దగ్గర దగ్గర మూడు సంవత్సరాల వరకు ఖర్చు పెట్టి ఉంటారేమో అని మనం అనుకుంటున్నాము. ఈ మూడు సంవత్సరాల కాలంలో ఆర్థికాభివృద్ధి రేటు సాధించడానికి మీరు పెట్టిన పెట్టుబడి ఎంతవరకు ఫలితాలను ఇచ్చింది అనేది ప్రశ్న. ఏ కారణాలు ఈనాడు మన రాష్ట్ర గ్రోత్ రేటును ముందుకు తీసుకుని పోతున్నాయి, దాంట్లో మీ పాత్ర ఏమిటి అనేది చెప్పాలి. ఎందుకంటే మీరు ఇక్కడ ఆ విషయాన్ని తీసుకుని చాలాసేపు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు కాబట్టి. నేను అందులోకి వెళ్లుతున్నాను. గ్రోత్ రేటు ఇంత రావడానికి కారణం మీరు తలపెట్టిన ప్రాజక్టులు పూర్తయ్యాయా? కొత్తగా ఏదైన ఆయకట్టు వచ్చిందా? కాని 2000 వ సం.లో ఉన్న ఆయకట్టు 16.49 లక్షల హెక్టార్లు అయితే, 2006-07 సంవత్సరం వచ్చేసరికి అది 16.722 లక్షల హెక్టార్లుకు మనం ఈనాడు కాలువల ద్వారా నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉందని మనకు ఉన్న statistical data చెపుతున్నది. అంటే కొత్తగా మీరు కట్టిన, కడతామని చెపుతున్న ప్రాజక్టులకు రమారమి

బడ్జెట్ కేటాయింపుల్లో 50 శాతం నిధులు కేటాయిస్తున్న ప్రాజెక్టుల నిర్మాణ ఫలితాల వల్ల ఈనాడు అంత గ్రోత్‌రేటు వచ్చిందా? లేదూ, పెద్ద ఎత్తున రోడ్లు వేశాం, రోడ్ లింకేజ్ పెంచాము, నెట్‌వర్కింగ్ పెంచాము, ఆ విధంగా మేము పెద్దగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తెచ్చాము, అందువల్ల పెరిగింది అని చెప్పుకోవడానికి మీరు అలాంటి కార్యక్రమం ఏదైనా చేశారా? ఈ రాష్ట్రంలో మేము వేసిన రోడ్లకు కనీసం మట్టి పోసే దిక్కులేదు. ఆ విధంగా మీరు ఏదైనా రోడ్ నెట్ వర్కింగ్ పెంచినారా? లేకపోతే రాష్ట్రంలో ఈ మూడు సంవత్సరాల కాలంలో కొత్తగా పోర్టులు ఏవైనా వచ్చాయా? మీ మూలంగా ఏ ఎకనామిక్ యాక్టివిటీ పెరిగి ఇంత గ్రోత్‌రేటు పెరిగిందో ఫైనాన్స్ మినిస్టర్‌గారు తమ జవాబులో వివరణ ఇవ్వాలని రిక్వెస్టు చేస్తున్నాను. ఈనాడు ఎంతో అనుభవం గల రోశయ్యతోపాటు, ఎంతో మంది అనుభవజ్ఞులు ఇక్కడ ఉన్నారు. అసలు ఈ గ్రోత్ రేటుతో రాష్ట్ర ప్రభుత్వం యొక్క అభివృద్ధి ఎంతవరకు ఉంటుంది? మనకు ఉన్న వనరులేమిటి? మనకు వచ్చే వనరులేమిటి? ఈనాడు ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ముందుకు పోతున్నది అని అంచనా వేయడానికి కావలసిన ప్యారామీటర్స్ ఏమిటి? దాన్ని ఒకసారి అర్థం చేసుకోవాలని చెప్పదలచుకున్నాను. దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలో **taxation powers** ఇప్పటికీ కూడా డీసెంట్రలైజేషన్ జరగలేదు.

ఉ. 11 . 00

ఈ ట్యాక్సెస్ తీసుకునే అధికారం మొత్తం కేంద్రం వారు వారి చేతులలో పెట్టుకున్నారు . 70 శాతం వరకు అనేక రకాలైన పన్నులను కేంద్రం రాష్ట్రాలతో పంచుకుంటున్నది . రాష్ట్రప్రభుత్వాలకు మిగిలింది బార్‌షాపులు, ఎక్సైజ్ . ఇది కాక వ్యాట్ . మిగిలిన చిన్న చిన్నవి తప్ప వనరులు సమీకరించుకోడానికి చాలా తక్కువ పరిధి ఉంది తప్ప మరొకటి లేదు . కేంద్రంలో కేంద్రప్రభుత్వం వారు నిర్వహించే పాలసీలే దేశవ్యాప్తంగా ఉంటాయి . ఆ ప్రభావం ఈ రాష్ట్రంపైన ఎంత ఉందో మర్చిపోయి, ఇతర రాష్ట్రాలు అభివృద్ధి చెందలేదు . మనం మాత్రమే దూసుకుపోతున్నాము అని మాట్లాడడం మభ్యపెట్టడమే అవుతుంది . లేకపోతే తెలియక మాట్లాడుతున్నారో నాకు తెలియదు . కనుక ఈనాడు గ్రోత్ అనేది మా కారణంగా, మా మూలంగా పెరిగింది అని చెప్పడం పొరబాటు అనే విషయం చెప్పదలచుకున్నాను . ఆనాడు ప్రభుత్వం చాలా కష్టపడి, అనేక రంగాలలో ఇబ్బందులు పడి ప్రజల కోపాన్ని కూడా మేము చవిచూచి, దానికి పెద్దమూల్యం చెల్లించిన తరువాత బాధలలో ఉండి, ట్రాన్సిట్ పీరియడ్‌లో తీసుకున్న అనేక కఠినమైన నిర్ణయాల ఫలితంగా రాష్ట్రంలో ఎకనమిక్ స్టెబిలిటీ వచ్చింది తప్ప, దానిమూలంగా మెల్ల మెల్లగా గ్రోత్ వస్తుంది తప్ప, కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న అనేక నిర్ణయాల వలన ఎవరు ప్రభుత్వంలో ఉన్నా తప్పనిసరి పరిస్థితి . 1995 లో భారతదేశం గ్రోత్ 2 , 3 శాతం కంటే లేదు . ఏదో రొటీన్‌గా జరిగిపోయేది తప్ప అంతకుముందు అభివృద్ధి అనేది మనకు పెద్దగా ఉండేది కాదు . ఏ పరిస్థితి వచ్చిందంటే , 1991 లో పెద్దలు పివి నరసింహా రావుగారు వారి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడినప్పుడు మనం మన బంగారాన్ని తీసుకుని పోయి కుదువ పెట్టే పరిస్థితి వచ్చింది . మూడు నాలుగు రోజులకంటే ఫారిన్ రిజర్వ్స్ లేని పరిస్థితిని మనం చూశాము . అలాంటి పరిస్థితులలో , మైనారిటీ గవర్నమెంట్‌లో ఉండి అనేకమైన క్లిష్టమైన నిర్ణయాలు తీసుకున్నాము . ప్రజలు కూడా ఆమోదించారు . ఎందుకంటే గత్యంతరం లేదు . ఆ విధంగా తీసుకున్న నిర్ణయాలు, మెల్ల మెల్లగా తరువాత వచ్చిన ప్రభుత్వాలు కంటిన్యూ చేస్తున్నాయి . ఇప్పుడు కూడా అవే పద్ధతులు కొనసాగుతున్నాయి . గ్రేట్ ఎకనామిస్ట్ ఈ రోజు ప్రధానమంత్రిగా ఉన్నాడు . He is not a social scientist. దేశంలో ఉన్న సామాజిక, ఆర్థికి పరిస్థితులను అర్థం చేసుకుని ఆవిధంగా ఎకనామిక్ పాలసీలు పెడితే, ఈ దేశంలో ఉన్న మెజారిటీ

ప్రజల జీవితాలు బాగుపడేవి . ఎటువచ్చి సంపద సృష్టించాలి, గ్రోత్ తేవాలి అనే డైరెక్షన్‌తో ప్రభుత్వాలు ముందుకు వెళుతున్నాయి తప్ప , ఈ సంపద పేద ప్రజానీకానికి ఏ విధంగా చేరాలి ? ఏ విధంగా ఈ సంపదలో వారిని భాగస్వాములను చేయాలనే ఆలోచనా విధానం లేదు . ఆ విధంగా ముందుకు పోవడంలేదు . తారతమ్యాలు బాగా పెరిగిపోతున్నాయి . ఫైనాన్స్ మినిస్టరుగారు మాట్లాడుతూ, తలసరి ఆదాయం బాగా పెరిగిపోతున్నది అని చెప్పారు . దానికి లెక్కలు ఏమిటి చెప్పండి . ఒక గ్రామంలో మొత్తం 100 కుటుంబాలు ఉంటే 10 మంది దగ్గర 90 ఆవులు ఉన్నాయి . మిగతా 90 మంది దగ్గర 10 ఆవులు మాత్రమే ఉన్నాయి . దానికి మన ఎకనామిస్ట్ పోయి లెక్కలు ఏమి తేలుస్తారంటే తలసరిగా ప్రతి ఇంటికీ ఒక ఆవు వుందని తేల్చుతారు . ఇది తలసరి ఆదాయమా ? ఆనాడు టాటాలు, బిర్లాలను తలసరి ఆదాయంలో లెక్కకట్టి, గుడిసెలో ఉండే పేదవాడిని కూడా తలసరి ఆదాయం క్రింద లెక్కగట్టి, అందరిమీద సమానంగా సంపద వచ్చింది, ఆదాయం వచ్చింది అని ఒక లక్ష కోట్ల రూపాయలు ఉన్నవాడిని, కనీసం రు . 5లు కూడా లేనివాడిని ఒక గాటకట్టి, తలసరి ఆదాయం లెక్కకట్టి అభివృద్ధి సాధించాము అని పెద్దలు లెక్కల కట్టి చెబితే , ఇది డిఫెక్టివ్ సిస్టం తప్ప అంతకంటే ఇంకొకటి కాదు . అమర్త్యసేన్ వంటి మహానుభావులు, నోబెల్ బహుమతి గ్రహీతలు చెప్పారు . ప్రబుత్వాలు ప్రజలను మభ్యపెట్టే పనులు కాదు , వాస్తవ దృక్పథంతో ఆలోచన చేయాలి . వాస్తవాలకు అనుగుణంగా పాలసీలు తీలకుని పోవాలి అని చెప్పారు . వాస్తవాలు ఏమిటో మనం ఒకసారి ఆలోచన చేయాలి . మానవ అభివృద్ధికి మన దేశంలో సూచిక ఏమిటి ? ఉన్న ప్రజలకు వారి జీవన ప్రమాణాలు పెరగకుండా, వాళ్లకు కడుపు నిండా తిండి దొరకకుండా అందరూ చదువుకోడానికి, వైద్యానికి సరైన సమానమైన అవకాశాలు , వనరులు అనే పదం మనం పదేపదే వాడుతున్నాము . Because there are so much disparities between the poor and rich in this country. సమానమైన అవకాశాలు పేదలకు దొరకడంలేదు . సమానమైన అవకాశాలు మీరు ఇవ్వకుండా , ఆ పరిస్థితి తీసుకుని రాకుండా వారికి సోషల్ సెక్యూరిటీ ఇవ్వకుండా మీరు తలసరి ఆదాయం లెక్క పెట్టుకుని , అభివృద్ధి సాధించామని చంకలు కొట్టుకుంటే మోసం చేయడం అవుతుంది తప్ప ఇంకొకటి కాదు . ప్రాథమిక అవసరాలు, పేదరికం డెఫినిషన్ మార్చాలి అని ఎకనామిస్ట్‌లందరూ చెప్పడం జరిగింది . ఈ విధంగా ముందుకు నడిచిన నాడే బడ్జెట్‌కు ఏమన్నా సార్థకత ఉంటుంది తప్ప ఏదో మేము తలసరి ఆదాయం పెంచాము . రు . 11 లక్షల కోట్లు వచ్చింది . నిజంగా చాలా గొప్పవాడిని అయ్యాను అని చిందులు వేస్తే ప్రజలు మన్నలను పొగుడుతారు అని అనుకుంటే చాలా పొరబాటు . కనుక ద ఎండ్ రిజల్ట్స్ What is the end result is most important. పారా మీటర్స్ ఆ విధంగా తీసుకోవాలని మీ అందరికీ తెలియజేస్తున్నాను . మా దగ్గర కు కొంతమంది నన్ను కలవడానికి వచ్చి ఒక రిప్రజెంటేషన్ ఇస్తున్నారు వచ్చినవారిలో ఇద్దరుముగ్గురు ఎగురుతున్నారు . సార్, మా దగ్గర చెరువు నిండిపోయింది . బావి నిండింది సార్ అని చెబుతున్నారు . వచ్చినవాళ్లు ఏమి చెబుతున్నారు చెరువు చాలాసార్లు నిండింది, మాకు ఏమన్నా జీవితాలు బాగు పడేదుందా ? సార్ దగ్గరకు వచ్చాము, ముందు ఆ స్కూల్ సంగతి చెప్పు, రోడ్ మంచిగా చేసుకుంటే, బస్ రావడంలేదు, దాని సంగతి మాట్లాడుదాము, ఏదోవిధంగా పట్నంపోయి, కురగాయలు అమ్ముకోవాలి, దాని సంగతి చెప్పండి అంటే ప్రజల అవసరాలు ఒకరకంగా ఉంటే మనమేదో రకంగా ప్రణాళికలు తీసుకుని పోతుంటే, ఇది ఎంతమందికి అనుకూలంగా వస్తుంది ? మెజారిటీ ప్రజలు ఏమి కోరుకుంటున్నారు ? దానికనుగుణంగా ప్రణాళికలు చేయకుండా నాకు ఏదో ఆలోచన వచ్చింది . ఈ రాష్ట్రంలో ఏకైకవ్యక్తే ఎకనామిస్ట్, ఏకైక

వ్యకే సైంటిస్ట్ . సర్వం తెలిసిన వ్యక్తి ఎవరంటే ముఖ్యమంత్రిగారే . ఆయనకు ఏ ఆలోచన వస్తే తెల్లారేసరికి ఈ రాష్ట్రంలో ఒక పాలసీ వస్తుంది . ఆయన ఏది మంచిది అనుకుంటే దానికి నిధులు కేటాయింపు చేయవలసిందే . ఆయనకు ఏదన్నా చాలా బాగా నచ్చిన స్కీము దొరికితే దానికోసం డబ్బులు కేటాయింపు చేయాల్సిందే . నేను ఇంతకుముందే మా ఫైనాన్స్ మినిస్టరుగారు పెద్దగుమస్తా అని చెప్పాను . ఆయన చెప్పడం, ఈయన రాసేసుకోవడం, మొత్తం దస్త్రాలు అన్నీ ముందు పెట్టి , మేమేదో అభివృద్ధి సాధిస్తున్నామని లెక్కలు ముందు పెట్టడం . ఇది ఈనాడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి డ్రామా తప్ప ఇంకొకటి కాదని నేను చెప్పదలచుకున్నాము . అదేవిధంగా ఈనాడు, మేము వనరులు పెంచుకున్నాము, బ్రహ్మాండంగా అదేదో వనరులు పెంచినట్లు , ఎన్నికల ముందు , 2004 కు ముందు ఎన్నివిధాలుగా మమ్ముల్ను విమర్శించారు ? ఎన్నివిధాలుగా టిడిపివారు రుణాంధ్రప్రదేశ్ చేశారు, రాష్ట్రాన్నంతా మొత్తం అప్పులమయం చేశారు, వరల్డ్‌బ్యాంకు జీతగాండ్లు అయ్యారు, అప్పులు చేస్తున్నారు అని ఏ విధంగా విమర్శలు చేశారు లోపల ఉన్న ఎంఎల్‌ఏలు, బయట వున్న రోశయ్యగారి నాయకత్వంలో ఆయన టీము . మేమేదో అప్పులు చేశామని, లెక్కలు మీ దగ్గర వున్నాయి కదా మీరు ఇచ్చిన ఎకనామిక్ సర్వే ఒకసారి చూడండి . యావరేజ్ అప్పులు ఇప్పుడు ఎంత ఉన్నాయి, అప్పుడు ఎంత ఉన్నాయి ? మేము వచ్చినపుడు 1995 వరకు రు . 15 వేల కోట్ల అప్పులు ఉండేవి . తరువాత అవి మేము రు . 40, 45 వేల కోట్ల వరకు చేశాము . యావరేజ్ నాలుగున్నర వేల కోట్ల రూపాయలు మా టైంలో వచ్చింది . రు . 14 వేల కోట్లు చేసిన మహానుభావులు మీరు . ఈ నాలుగు సంవత్సరాలలో రు . 63 వేల కోట్ల అప్పులు తెచ్చి ఆ తరువాత ఆ అప్పులు రు . 14 వేల కోట్ల యావరేజ్‌కి తెచ్చారు . భూములు అమ్మారు ఇంకా రు . 96 వేల కోట్లు మీ ఖజానాకు జమ చేసుకున్నారు . ఇంకా రు . 12 వేలు, రు . 14 వేల కోట్లు పెడతామని అంటున్నారు . ఆ సంగతి మీకు తరువాత చెబుతాను .

ఉ.11.10

అదే విధంగా ఎక్సైజ్. మా ఫైనాన్స్ మినిస్టర్ గారు మమ్మల్ని అన్నన్ని మాటలు, పెట్టిన శాపనార్థాలు అన్నీ ఇన్నీ కాదు. వ్యక్తిగతంగా ఒకసారి నేను ఆయన శాపనార్థాలకు బలైపోయాను. ' ఏమి చేస్తున్నారు, ఎక్కడకు తీసుకుపోతున్నారు ఈ రాష్ట్రాన్ని, మనిషి మనిషికీ మద్యాన్ని తాగిస్తున్నారు, అప్పుడే పుట్టిన పిల్లవాడికి ఉగ్గుపాలతో మద్యాన్ని పట్టిస్తున్నారు, త్రాగని వాళ్ల నోరు తెరచి పోసేస్తున్నారు, డబ్బులు గుంజుకుంటున్నార ' ని చెప్పారు. మరి వారు ఈరోజు పిల్లలకు పోయకపోతే ఎవరికి పోస్తున్నారు ? పిల్లులకు, కుక్కలకు పోస్తున్నారా సారాయి ? ఆయన ఖజానాకు ఈవాళ రు.6000 కోట్లు, రు.7000 కోట్లు వస్తున్నాయి. రు.10000 కోట్లు మొత్తం అమ్మకాలు వుంటే, దానిపైన ఎక్సైజు ఆదాయం, దాని మీద వచ్చే సేల్స్ టాక్స్ ఆదాయాలు అన్నీ కలుపుకుంటే కొన్ని వేల కోట్ల రూపాయలు వస్తోంది. మరి ఎంత మంది త్రాగితే వస్తోంది ? ఊరూరుకు బెల్ట్ షాపులు. ఎక్కడ చూసినా మొత్తం బెల్ట్ షాపులే. ఈనాడు అభివృద్ధి బ్రహ్మాండంగా జరిగింది అంటే, ఏ ఊరికి పోయినా, తినడానికి ఏ షాపులోనైనా ఏమీ దొరకకపోయినా, త్రాగడానికి ఏదైనా దొరికేటట్లుగా అందుబాటులోకి తెచ్చారు, సంక్షేమ కార్యక్రమాన్ని ఆ రకంగా ముందుకు తీసుకుపోయారు. అదే విధంగా ' వ్యాట్ ' గురించి మేము ఇనీషియేషన్ తీసుకున్నాము. దానికి ఒక స్వరూపం ఇచ్చాము. ఆ రోజులలో మాకు కొంత భయం వుండేది. మాకే కాదు, యావత్ దేశంలో భయాలు వుండేవి. ఈ ' వ్యాట్ ' వచ్చిన తరువాత ఏమి జరుగుతుందో ఏమిటో అని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రాలేదు. దాంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి, సేల్స్ టాక్స్‌లో మీకు ఏమైనా లాస్ కనుక వస్తే, మేము ఇస్తాము, ముందు ' వ్యాట్ ' ను ప్రవేశపెట్టాలని

చెప్పారు. ఆ విధంగా ' వ్యాట్ 'ను ప్రోత్సహించడం జరిగింది. ఆ తరువాత ' వ్యాట్ ' ద్వారా విపరీతమైన రెవిన్యూలు వచ్చాయి.

ఈ రోజు ఫైనాన్స్ మినిస్టర్ గారు చెబుతున్నారు, మేము పన్ను వేయలేదు, పన్ను వేయకుండానే ఆదాయం పెంచుకుంటున్నామని చెబుతున్నారు. మరి అదేమి ట్రిక్కో మేము కూడా తెలుసుకోవాలనుకుంటున్నాము. ఈ రోజు 22 శాతం రెవిన్యూలు పెరుగుతున్నాయి. ఏమైనా చైనా దేశంలో వేసిన టాక్స్‌లు మనకు వస్తున్నాయా లేకపోతే అమెరికా, పాకిస్తాన్ దేశాలలో వసూలు చేసిన టాక్స్‌లు మనకు పంపుతున్నారా ? లేకపోతే బ్రిటిష్ వాడు గతంలో మన దగ్గర దోచుకున్నవి ఇప్పుడు మనకు వాపసు ఇచ్చేస్తున్నాడా ?

మన రాష్ట్ర ప్రజలు కడుతున్నారు ఈ టాక్స్‌లను. తలసరి పన్నులు ప్రతి రోజూ ప్రతి మనిషీ కడుతున్న పన్నులు, ప్రతి సామాన్యుడూ కడుతున్న పన్నుల ద్వారానే ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నది. మా టైమ్‌లో 4.1 వుంటే మీ టైమ్‌లో 10.2 కు వచ్చింది. సామాన్యుడు ప్రతి రోజూ కడుతున్న పన్ను , ప్రతి పేదవాడు కట్టుకున్న బట్టలపైన, తింటున్న తిండి పైన కడుతున్న పన్నులు తప్ప ముఖ్యమంత్రి గారో, లేక ఆర్థిక మంత్రి గారో, లేక మేమందరమూ కలసి ఆస్థులను అమ్మి పన్నులను కట్టి ఈ ఖజానాను నింపడం లేదు. ఈ రాష్ట్ర ప్రజలే ప్రభుత్వ ఖజానా నింపుతున్నారు. 22 శాతం రెవిన్యూ ఈ విధంగా రకరకాలైన మార్గాలలో వసూలు చేస్తున్నారు. డీజిల్, పెట్రోలు రేట్లు మీ హయాంలో 7 సార్లు పెరిగితే దాని గురించి ఏమీ మాట్లాడరు. కాని ఆ రోజు మా టైమ్‌లో 3 సార్లు పెరిగితే నానా గందరగోళం చేసారు. కేంద్ర ప్రభుత్వానికి చాతకాకపోతే మేము రాగానే సేల్స్ టాక్స్ తగ్గించి మా భారాన్ని మేమే మోసుకుంటామని అన్నారు.

మరి రోశయ్య గారు నా కంటే పొడుగ్గా వుంటారు, మంచి బలంగా వున్నారు, తప్పకుండా మోస్తారని మేము అనుకున్నాము. కాని ఆయన ఏమి మోస్తున్నారు ? చప్పుడు చెయ్యరు. సేల్స్ టాక్స్ మీద ఒక్క మాట చెప్పనే చెప్పరు. పెట్రోలు, డీజిలు రేట్ల పెరుగుదల గురించి మాట్లాడరు. నన్నేమి చెయ్యమంటారు, కేంద్రంలో వుండే ప్రభుత్వం పెంచిందని అంటారు. కాని ఒక్క రూపాయి పెట్రోలు మీద పెరిగితే 33 పైసలు ఆయన సేల్స్ టాక్స్ వేస్తారు, డీజిల్ పైన 22 పైసలు వేస్తారు. అవి ఆటోమేటిక్‌గా ఖజానాకు జమ అవుతూనే వుంటాయి. ఈ రోజు వున్న రేటు ప్రకారం 33 శాతం సేల్స్ టాక్స్ మాట్లాడకుండానే వస్తుంది. ఆ విధంగా 7 సార్లు పెట్రోలు మీద, డీజిల్ మీదా రేట్లు పెంచారు. ఆ విధంగా వచ్చిన డబ్బులను ఖజానాకు జమ కడుతున్నారు. తగ్గించమని మేము ఎంత చెప్పినా మీరు తగ్గించడం లేదు. దాని ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు 300 శాతం పెరిగాయి.

గతంలో నిత్యావసర వస్తువుల ధరలు ఏ విధంగా వుండేవి ? పప్పులు, ఉప్పులు, ఇట్లా ఏమి తీసుకున్నా గతంలో వున్న ధరలకు మూడింతలు, నాలుగింతలు పెరిగి కూర్చున్నాయి. ధరలు ఆ విధంగా పెరిగి ఇన్‌డైరెక్ట్ పద్ధతిలో టాక్సులు కలెక్ట్ చేసుకుంటూ 22 శాతం పన్నులు వేసి, ఆదాయం పెంచుకుంటూ ' మేము ఏమి చెయ్యాలి, పన్నులు వెయ్యలేదు, నేను చూస్తూ కూర్చున్నాను, నా పన్ను అదే పెరుగుతుంద ' నే పద్ధతిలో ఫైనాన్స్ మినిస్టర్ గారు మాట్లాడడం విడ్డూరంగా వుంది.

మనకున్న పరిస్థితులలో ప్రభుత్వం కాని, ఫైనాన్స్ మినిస్టర్ కాని మనకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిటనేది ఆలోచన చేయాలి. ఉదాహరణకు ఒక కుటుంబం వుంటుంది. వారికి నెలకు రు.5000 ఆదాయం వస్తుంది. దానికి సహజంగానే కొన్ని ప్రాధాన్యతలను ఎంచుకోవడం జరుగుతుంది. వారికి ఆదాయం రు.10000 లకు పెరిగితే రొటీన్‌గా అయ్యే ఖర్చులు పోను ఎంత మిగులుతుంది, పిల్లలకు మంచి చదువులు చదివించాలని వారు పెట్టుకున్న ప్రాధాన్యతా క్రమాలకు డబ్బులు పెంచి ఖర్చు పెట్టుకోవడమనేది ఒక బాధ్యతాయుతమైన కుటుంబం చేయడం చాలా సర్వసాధారణం.

ఆదాయం పెంచుకోవడానికి అనేకమైన మార్గాలు వున్నాయి. మీరు ఆ మార్గాలను ఎంచుకోవడం లేదు, సెపరేట్‌గా దోపిడీ మార్గాన్నే ఎంచుకున్నారు. ఈనాడు రాష్ట్రంలో వున్న వనరులలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వున్న వాటిని గురించి ఆలోచించాలి. అవి మానవ వనరులు. మనకున్న లేటెస్ట్ లెక్కల ప్రకారం మన రాష్ట్ర జనాభా 8.22 లక్షల మంది. మీరు ఇచ్చిన సర్వే రిపోర్టులే ఆ విధంగా చెబుతున్నాయి. ఆ మానవ వనరులను మనం ఇంప్రూవ్ చేయాలి. వారికి కావలసిన చదువు, వసతులు, ఏ విధంగా ఇంప్రూవ్ చేయాలి, ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనేది చూడాలి. అదే విధంగా మనకున్న భూమి, వ్యవసాయ యోగ్యమైన భూమి. బ్రహ్మాండమైన జీవనదులు వున్నాయి. బ్రహ్మాండమైన సముద్ర తీరం వుంది, అడవులు వున్నాయి, రుతుపవనాలు వున్నాయి. వాటినన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, దేనిని ఏ విధంగా వినియోగించుకోవాలో మీరు పద్ధతి ప్రకారంగా ప్లాన్ వేసుకుంటూ పోతే పేదరికాన్ని తొలగించడం మనకు అసాధ్యమైంది కాదు. కాకపోతే మీరు ఎంచుకున్న మార్గాలు దుర్మార్గంగా వున్నాయి.

మీరు పేదవారి కడుపు కొట్టి వారి చేత త్రాగించి, వారి జీవనాన్ని సర్వనాశనం చేసే పద్ధతిలో, ఏదో ఒక రకంగా ఖజానాను నింపే కార్యక్రమాన్ని పెట్టుకున్నారు. అధ్యక్షా, నేను ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు మంత్రి గారు ఇచ్చిన జవాబును వింటూ కూర్చున్నాను. దానిని మీకు ఎగ్జాంపుల్‌గా చెప్పదలచుకున్నాను. మైనింగ్ మినిస్టర్ గారు చెబుతున్నారు. మేజర్ మినరల్స్ మీద కేంద్ర ప్రభుత్వానికే అధికారం వుంది, మాకు లేదు, మేము మైనర్ మినరల్స్‌కే వేస్తామని మంత్రిగారు చెప్పారు. నేను తప్పు పట్టడం లేదు. కాని మనకు వున్న వనరులను మనం ఏ విధంగా వినియోగించుకోవాలి, వాటిని ఏ విధంగా తీసుకోవాలనే దానిపై ఆలోచించాలి. ప్రభుత్వాలకు హక్కు లేదా ? మనకు రాజ్యాంగం అనేక విధాలుగా స్వేచ్ఛనిచ్చింది. ఆ విధంగా స్వేచ్ఛను ఉపయోగించుకోకుండా బాధ్యత నుంచి తప్పించుకోవాలనుకునే పద్ధతి కరెక్ట్ కాదు.

ఒక విషయం ఆలోచించండి. మనకు ఐరన్ ఓర్ వుంది. ఇంతకు ముందు టన్నుకు రు.500, రు.600 వుండేది. కాని ఈవాళ రు.3000 టన్ అయిపోయింది. దానిపైన ప్రభుత్వానికి ఏమి వస్తుంది ? దానిపైన వారు పెట్టిన పెట్టుబడి ఏమిటి ? ఏమైనా ఫాక్టరీ పెట్టారా ? కేవలం మన్ను అమ్ముకుని తీసుకున్న పైసలు. వారు టన్నుకు రు.3000 కొట్టేస్తున్నారు. మరి ప్రభుత్వానికి వచ్చేది కేవలం రు.27 మాత్రమే. ఏ పెట్టుబడీ లేకుండా ప్రభుత్వానికి రు.27 మాత్రమే కట్టి హెలికాప్టర్లలో తిరుగుతున్నారు.
ఉ.11.20

అనేక హెలికాప్టర్స్‌లో వారు వెళుతూ ఉంటే ఆశ్చర్యం కలుగుతోంది. ఈ విధంగా గనులు ఉన్నవారికి బెంగుళూరు బార్డర్‌లో ప్రతీ మనిషికి హెలికాప్టర్స్ అక్కడున్నాయి. ఆ విధంగా ఆ సంపద అంతా ఎవరిది? వారు ఏమయినా మ్యాన్యుఫాక్చరింగ్ చేశారా? చెమట ఓడ్చారా? వారిచ్చే కాగితం పెట్టుకొని భూములు

త్రవ్వుకొని,మొత్తం 300  టన్నులు అలా అమ్ముకురటూ ఉంటే, పేదవారు తిండి లేకుండా చస్తూ ఉంటే వనరులు రావడానికి అవకాశం ఉంటే  రు.1.00 లక్ష కోట్లు వసూలు చేయడానికి  అవకాశం ఉందని లోకం కోడై కూస్తూ ఉంటే,  వాటి మీద దృష్టి ఎందుకు పెట్టరు?  వారు వీరికి కావలసిన వారు వీరి వారు కాబట్టి ఆందులో అందరి పాత్ర ఉంది కాబట్టి చప్పుడు చేయడం లేదు.  ఆలోచన చేయడం లేదు.  రెండవ విషయం, చీమకుర్తికి సంబంధించింది.  ఇదే అసెంబ్లీలో చెప్పాము.  గొడవ కూడా అయింది.  వేలాది కోట్ల రూపాయలు వస్తాయి, వీరు అన్యాయంగా ఇస్తున్నారని చెప్పారు.  మరొకటి బాక్సైట్.  ఈ విధంగా వేలాది కోట్ల రూపాయలు రావడానికి అవకాశం వచ్చింది.  ప్రపంచంలో ఈ రోజు కొన్ని వస్తువులకు లేని డిమాండ్ ఇప్పు డు వచ్చింది.  ఆ విధంగా వచ్చిన డిమాండ్ని  ప్రభుత్వం క్యాష్ చేసుకోరాదా?  ఇది ఏమైనా రాజముద్రనా? రాయల్టీ రు.27కన్నా ఎక్కువ వసూలు చేయడానికి లేదని కూర్చున్నారా?  రాజ్యాంగబద్ధంగా వచ్చిన వారి బాధ్యతనా, వారు  ఎందుకు చేయలేకపోతున్నారో ఆలోచన చేయాలి.  ఆ విధంగా వనరులను సమీకరించుకొనే మార్గాలు వదిలిపెట్టి ఏవి అనుకూలంగా ఉంటే దానిని అవలంభించడం, ఏదైతే  మనకు అవసరం ఉన్నాయో, వాటి గురించి చెప్పకుండా ఉండడం, ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు.  వనరులను సమీకరించండి.   ఈ రోజు దేశంలో సంపద విపరీతంగా వస్తోంది.  క్రికెట్ ఆడేవారికి రు.150 కోట్లు మొన్నే వచ్చాయి.  ఆ విధంగా వేలాది కోట్ల రూపాయలు వస్తున్నాయి.  ఆ సంపద పేదవారికి పోవడం లేదు.  ఆ విధమయిన  మార్గాలు అన్వేషించి మంచి స్కీమ్స్ పెట్టాలని  అందరికి తెలియచేస్తున్నాను.  ఆ దిశలో ఆలోచన చేయాలని కోరుతున్నాను.  ఈనాడు ఇంకొక ప్రధానమైన  సోర్స్ ల్యాండ్. సేల్ ఆఫ్ ల్యాండ్స్ గురించి కొత్తగా కనుగొన్నారు.  ఆ రోజుల్లో హుడాకి పర్మిషన్ ఇచ్చాము.  అక్కడక్కడ ఉన్న చిన్న చిన్న బిట్స్ అమ్ముకొని హుడాలో  ఖర్చుపెట్టుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగింది.  ఆ రోజు మా జిల్లాలో స్కూల్స్ లేవంటే రు.25 కోట్లు ఆ విధంగా తీసుకోవడం జరిగింది.  కొంత అమౌంట్ వచ్చింది.  తరువాత ప్రభుత్వం మారడంతో తీసుకోలేదు.   ఆ విధంగా స్థానికంగా ఉన్న పరిస్థితులకు అనుగుణంగా  ఏదైనా  చేయమని చెబితే, ఈనాడు మొత్తం షాప్ ఓపెన్ చేసుకొని వారు కూర్చున్నారు. మొత్తం రియల్ ఎస్టేట్ కంపెనీగా, ముఖ్యంగా ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ కంపెనీగా తయారుచేశారు. ఉన్న భూములన్నీ అమ్మివేశారు.   ఏ.పి.ఐ.ఐ.సి., అంటే ఏమిటి?  ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్.  ఇండస్ట్రీకి కావలసిన మౌలిక సదుపాయాలుఏర్పాటు చేయవలసిన సంస్థను, ఇండస్ట్రీస్ దగ్గర  భూములు అన్నీ  లాక్కొని అమ్ముకునే సంస్థగా మార్చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. ప్రభుత్వం  వారికి బడ్జెట్లో కేటాయింపులు చేస్తోంది.  రు.100 కోట్లు, రు.200 కోట్లు వస్తే దాని మూలంగా  ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెంచి ఆ విధంగా పరిశ్రమలు రావడానికి ఆలోచన చేయడానికి ఉన్న కార్పొరేషన్ ఇప్పుడు ఏమి పని చేస్తోందో ఒక్కసారి అక్కడికి వెళ్లి చూస్తే తెలుస్తుంది.   ఎక్కడ  భూమి ఉంది,  ఏ ఇండస్ట్రీ దగ్గర  భూమి ఉంది. ఎక్కడ ప్రభుత్వం ఇచ్చింది. ఆ భూములకు రేట్లు  ఏమి పలకాలి.  దీనిని కొనే వారు ఎవరు?  బయట ఎవరున్నారు?  బొంబాయి, మద్రాస్లో ఎవరున్నారో అనేదే తప్ప, అసలు ఇండస్ట్రీ ప్రమోషన్ మీద ఏపిఐఐసి ఏమీ చేయడం లేదు.  అది దళారి వ్యవస్థగా మారింది.  అలా మార్చుకున్న ఘనత వీరికి దక్కింది.  ఆ విధమైన కార్యక్రమాలున్నాయి.  హుడా పని ఎప్పుడూ ఆక్షన్స్ పెట్టాలని చూడడమే.  గోల్డెన్, ఐరన్ ఇలా మరొక మైన్ రకరకాల పేర్లు పెట్టడం, రకరకాల పద్ధతుల్లో ఆక్షన్స్ ఎలా పెట్టాలో తర్ఫీదు ఇచ్చి వారిని తయారుచేయడం, వారు ఇదే పని చేస్తున్నారు.     అసలు హౌజింగ్ బోర్డ్ ఎందుకు  ఏర్పాటు చేశారు.  ఎవరయితే మధ్య తరగతి కుటుంబాలవారున్నారో, ప్రభుత్వోద్యోగులు ఉన్నారో, పేద వర్గాల వారున్నారో, వారు స్వతహాగా ఇళ్లు కట్టుకోరుకాబట్టి వారికి నైపుణ్యం లేకుండా ఉంటుంది, ఆర్థికవనరులు లేకుండా ఇబ్బంది పడుతున్నారుకాబట్టి ప్రభుత్వం సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో  హౌజింగ్ బోర్డ్ని ఏర్పాటు చేయడం జరిగింది.   ఈనాడు కుకట్పల్లిలో, వనస్థలిపురంలో హౌజింగ్ బోర్డులు, హుడా,మిగతా కాలనీలు అన్నీ మధ్య తరగతి కుటుంబాలకు, ఆదాయం లేని కుటుంబాలకు  గూడు కట్టించిన

ఘనత హౌజింగ్ బోర్డ్‌కే దక్కింది. కానీ ఈ రోజు ఉన్న హౌజింగ్ బోర్డ్స్ ఎంత సిగ్గుచేటంటే, మొన్న కుకట్‌పల్లిలో హౌజింగ్ బోర్డ్ కార్యాలయాన్ని అమ్మారని అంటే దానిని అర్థం చేసుకోవాలి. వారి సొంత కార్యాలయాలన్నీ అమ్ముకుంటున్నారు. మేమంతా ఆశ్చర్యపోయాము. మేము అక్కడికి వెళ్లి మీకు ఇంత దౌర్భాగ్య పరిస్థితి వచ్చిందేమిటి? ఉన్న కార్యాలయాన్ని అమ్మేశారు అని . మేము గొడవ చేశాము. రేపు సెక్రటేరియట్‌ని అమ్ముతారో, పోతూ పోతూ ఏమి అమ్ముతారో చెప్పవలసిన అవసరం ఉంది. ఉన్న హౌజింగ్ బోర్డ్ పరిస్థితి ఆ విధంగా తయారుచేశారు. ఇవన్నీ అయిన తరువాత మిగిలింది ఏమైనా ఉంటే, అక్కడ కలెక్టర్ ఎంటర్ అవుతారు. ఇంతవరకూ కేటాయింపులు చేయకుండా హౌజింగ్ బోర్డ్, ఏపిఐఐసికి ఇంతకుముందు చెప్పిన సంస్థలకు కాకుండా ఇంకా ఏమైనా మిగిలి ఉంటే దానిని వారు అమ్మడానికి సిద్ధపడుతున్నారు. ఈ విధంగా భూముల అమ్మకం దాని మూలంగా వనరులను సమీకరించే పరిస్థితి ఎవరయినా అడిగితే దబాయించి చెబుతున్నారు. నిన్ననో, ఈ రోజో ముఖ్యమంత్రిగారు మేము అమ్మదలచుకున్నాముఅని అన్నట్లు పేపర్లో వ్రాశారు. ఆ పద్ధతిలో మాట్లాడుతున్నారు. అవును, అమ్ముతున్నాము వనరులను సమీకరించడానికి అమ్ముతున్నామని అన్నారు. ఒక్కసారి చూసినట్లయితే దీని పరిణామాలు ఏ విధంగా ఉన్నాయో చెప్పదలచుకున్నాను. సరౌండింగ్ ఏరియాలోని భూములు అమ్ముతున్నారు. రంగారెడ్డి, హైదరాబాద్, విశాఖపట్టణాలలో అమ్ముతున్నారు. అర్బనైజేషన్ పెరుగుతోంది. వలసలు ఆపే పరిస్థితిలో లేరు. ఎవరికీ సాధ్యమవుతుందని నేను అనుకోవడం లేదు. ప్రపంచ క్రమం మారుతూ ఉంటుంది. ఎప్పుడయితే అభివృద్ధి కార్యక్రమాలు మెల్లగా పెరుగుతూ ఉంటాయో ఆర్థిక వసతులు మెరుగైన పరిస్థితులు మెరుగవుతాయో, గ్రామీణ వ్యవస్థ ఎప్పుడయితే కుప్పకూలుతుందో, గ్రామాలలో వారికి సబంధించిన వసతులు కూడా చిన్న అవకాశాలు దొరకనప్పుడు సహజంగా వలసలు పెరుగుతూ ఉంటాయి. వచ్చిన వారికి సరైన అవకాశాలు దొరకనప్పుడు సహజంగా వలసలు పెరుగుతూ ఉంటాయి వచ్చిన వారికి సరైన సదుపాయాలు ఎవరు ఏర్పాటు చేస్తారు? వలసలు వచ్చి ప్రజలంతా ఏ వనరులు లేని వారు అక్కడ బ్రతుకుతెరువు లేని వారు ఉంటారు. డబ్బు ఉన్న వారు ఎక్కడయినా సెటిల్ అవుతారు. డబ్బు లేని పేదల పరిస్థితి ఏమిటి? ఏమీలేని అంటే కాళ్లూ, చేతులు తప్ప కుల వృత్తులు పోయి, చేతి వృత్తులు పోయి వారు వృత్తులు చెసుకోలేక, వ్యవసాయం సరిగ్గాలేక, వ్యవసాయ కూలీలు వృత్తులు చేసుకోలేక పెద్ద ఎత్తున తరలివస్తూ ఉంటే వారికి ఇళ్ల స్థలాలు మౌలిక సదుపాయాలు ఇవ్వాలి కదా అధ్యక్షా. ఆ ప్రాంతాలలో కావలసిన సామాజిక అవసరాల అంచనా వేయాలి. కావలసిన స్కూల్ బిల్డింగ్స్, హాస్పిటల్స్, చివరకు చనిపోతే స్మశానాలు లేవు. దాని కోసం పెద్ద తగాదాలు జరుగుతున్నాయి. కొన్ని మతాల వారు స్మశానాలు కట్టుకోవడానికి లేకుండా, చనిపోతే బస్తీలలో ఎక్కడికి తీసుకువెళ్లి క్రతువు చేయాలనేది సమస్యగా తయారయింది. ఎక్కడ పెట్టాలన్నా వారు ఒప్పుకోరు. మరొక చోట స్థలం ఉండదు. వారి పరిస్థితి ఏమిటి? చని పోయిన వ్యక్తిని పూడ్చడానికి స్థలం లేకుంటే, ఉన్న స్థలాలను దుర్మార్గంగా అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. అటువంటిది ఆపండని ముక్త కంఠంతో చెబుతూ ఉంటే లేదు మీ దిక్కున్న చోట చెప్పుకోండి, మేము అమ్ముతానని మాట్లాడడం ఎంతవరకూ సమంజసం? ఈ విధంగా వనరుల సమీకరణ కరెక్ట్ పద్ధతా ఒకసారి ఆలోచన చేయాలి. We must create the social asset. ఉన్న asset మొత్తం సంపదను పూర్తిగా వదిలితే రేపటి భవిష్యత్ తరాల హక్కుల విషయం ఏమిటి? వారికి ఆ హక్కు ఎవరు ఇచ్చారు? 5 సంవత్సరాలకు ఎన్నుకొని పంపిస్తే ఇక్కడ ధర్మకర్తలా ఉంటారంటే, మొత్తం ఏమీ లేకుండా చేయడం, బాధ్యత రాహిత్యం కాకుండా ఏమవుతుంది. జవాబు చెప్పాలని కోరుతున్నాను. ఈనాడు కనీసం, వచ్చే జనరేషన్‌కి ఏమీ ఉండకుండా చేయడం పొరపాటు గ్రహించడం లేదు. కాబట్టి తగిన విధంగా ప్రజలే వచ్చే ఎన్నికల్లో జవాబు చెబుతారు.

ఉ.11.30

ఈ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఏవిధంగా ప్రచారం చేశారు? ఊరూరికి వెళ్లి మేం పూర్తిగా వ్యవసాయాన్ని సర్వనాశనం చేసినట్లు, వ్యవసాయాన్ని పూర్తిగా పట్టించుకోనట్లు, ఈ రాష్ట్రంలోని రైతులందరూ ఆత్మహత్యలు చేసుకొని చనిపోతున్నట్లు ఏకంగా వారి అధ్యక్షురాల్ని తీసుకొచ్చి వారంతా భిక్షాటన చేసి వాళ్లందరికీ డబ్బులిస్తున్నామన్న పద్ధతిలో అనేక రాజకీయాలు చేశారు. ఈ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పుడు మేం టీవీలలో ఆ సాయంకాలం చూశాము. అదే రోజు ఒక ఆర్డర్ వేశారు. రైతులారా మీరెవరూ ఆత్మహత్యలు చేసుకోవడానికి వీలు లేదని చేతులూపుతూ బ్రహ్మాండంగా చెప్పారు. ఏదో ఆయనను అడిగి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు, తాను ఆ విధంగా చెప్పి రాజముద్ర వేయగానే ఆత్మహత్యలు బంద్ అవుతాయన్నట్లుగా పెద్ద ప్రకటనలు చేశారు. మరి మీ పరిపాలనలో ఎంతమంది చనిపోయారు?ఐదు వేల మంది చనిపోయారు.

(తెలుగుదేశం పార్టీ వైపు నుంచి షేమ్ షేమ్ అని వినిపించింది)

దానికి మీరేమి జవాబు చెబుతారు? తెలుగుదేశం తొమ్మిది సంవత్సరాల పాలనలో వెయ్యి మంది చనిపోతే అంతకు డబుల్ కాదు ఐదింతలు చనిపోయారే? మరి దానికి మీరు జవాబు చెప్పాలి. మా పాలనలో వెయ్యిమంది చనిపోతే నానా రకాలుగా మాట్లాడారు. మీరు వచ్చిన తరువాత మేము రైతు బిడ్డలమని, మొత్తం అగ్రిక ల్చర్‌సెక్టార్‌ను పూర్తిగా మార్చివేస్తామని అనేకరకాలుగా యాక్టింగ్‌లు చేశారు. ఏమైంది మరి మీ అగ్రికల్చర్ సెక్టార్?ఏదో వర్షాలు బాగా పడితే నా పాలనలోనే వర్షాలు బాగా పడ్డాయన్నట్లు మాట్లాడుతున్నారు. ప్రక్కనే వున్న మహారాష్ట్ర, తమిళనాడు, బొంబయ్ దేశంలోనే కాదు మొత్తం ప్రపంచం అంతా వాతావరణ పరిస్థితులు అనుకూలించి వర్షాలు పడి, ఆ వర్షాల మూలంగా నీళ్లొచ్చాయి. అది కూడా మేమే చేశామన్నట్లు మాట్లాడారు. వర్షాలు బ్రహ్మాండంగా వున్నా రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరిగాయో మీరు లోతుగా విశ్లేషణ చేశారా? వాటికి సంబంధించిన కారణాలపై ఏనాడైనా లోతుగా వెళ్లారా? కాని మీరు బ్రహ్మాండంగా తలకు సెల్ల(తలపాగా) కట్టుకొని రైతు బిడ్డనన్నట్లుగా రోజుకు పది కోట్లు ఖర్చు పెట్టి రోజూ ప్రకటనలు ఇచ్చుకున్నారు. ఆ ప్రకటనలతో రైతుల కడుపు నిండుతుందా? ఆ విషయాన్ని అర్థం చేసుకోమని చెప్పదలచుకున్నాను. మొత్తం పరిస్థితిపై కాస్త లోతుగా విశ్లేషణ చేస్తే మనకు గ్రీన్ రివల్యూషన్ రాకముందు అగ్రికల్చర్ సెక్టార్‌లో మనకు ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రామ్స్ అంతో ఇంతో జరిగేవి. గ్రీన్ రివల్యూషన్ వచ్చిన తరువాత అవి చాలావరకు నిలిచిపోయాయి. రైతులు ఎవరికి నచ్చిన పద్ధతిలో వాళ్లు తమ కార్యక్రమాలు కొనసాగించుకుంటూ వచ్చారు. ఆహార భద్రతను సాధించారు. ఇంత పెద్ద భారదేశంలో ఎప్పటికైనా ఆహారం కోసం విదేశాల మీద ఆధారపడవలసివస్తుందనుకున్న ప్రజానీకానికి రైతుల పుణ్యమా అని, సైంటిస్టుల పుణ్యమా అని సెల్ఫ్ సఫిషియంట్ స్థాయికి చేరుకోగలిగాము. ఆ తరువాత వచ్చిన పరిణామాలు ఒకసారి చూసినట్లయితే ప్రపంచీకరణ వచ్చింది. WTO వచ్చింది. ఒప్పందాలు కుదుర్చుకున్నాము. మొత్తం మీద ప్రపంచీకరణ మార్కెట్లో రైతులను వదిలేశారు. ఎక్కడో పండుతున్నా ఇక్కడ ధరలు తగ్గుతున్నాయి. ఎక్కడో పండకపోయినా ఇక్కడ ధరలు పెరుగుతున్నాయి. ఎక్కడ ఏమి జరుగుతున్నదో రైతుకు అర్థం కావడం లేదు. అర్థం చేసుకోవడానికి శక్తి కూడా చాలడం లేదు. ఆ విధంగా నియంత్రణ అనేది పూర్తిగా పోయింది. ఎక్కడో బావిలో వున్న చేపను తీసుకెళ్లి సముద్రంలో పడేస్తే అక్కడ తిమింగలాల బారిన పడాల్సివస్తుంది. అట్లాగే మన రైతును తీసుకెళ్లి స్వేచ్ఛా మార్కెట్లో పడేస్తే ఎలా తట్టుకుంటాడు? సరియైన తర్ఫీదు వుండాలి కదా? తగిన తర్ఫీదు లేకుండా స్వేచ్ఛా మార్కెట్లో వదిలేస్తే ఏం చేస్తారు? ఎలా తట్టుకుంటారు? అందుకే మేం మొన్న ధర్నాలు చేస్తూ ఊర్లు తిరిగినప్పుడు ఒక చోట ఒక రైతు ఏడుస్తూ తన గోడు వివరించాడు. తాను వేసిన

చెరుకు తోటలో కనీసం కోతకు కూడా డబ్బులు లేక, రెండవ పంట వేసుకోవడానికి డబ్బులు లేక తన చెరుకు తోటలో తాను నిలబడి నిప్పంటించుకొని తనకు తానుగా ఆత్మహత్య చేసుకున్నాడు. రైతుల ఇలాంటి దారుణమైన పరిస్థితికి, నిస్సహాయ స్థితికి మీరు కారణాలేమి చెబుతారు? వాటికి రాష్ట్ర ప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వం కాని కారణాలు చెప్పే స్థితిలో లేవు. ఏమంటే బ్రెజిల్‌లో బాగా పండింది. లేదా అమెరికాలో బాగా పండింది. అందువల్ల మన దగ్గర ధర రాలేదు అంటారు. అంటే ఇలాంటి వాటి కోసం రైతులు బ్రెజిల్ పోవాలా లేక అమెరికా పోవాలా? పోనీ వాళ్లలాగా ప్లాన్ చేసుకునే శక్తి మన రైతులకు వుందా? ఏదోవిధంగా సంవత్సరంలో రెండు పంటలేసుకుని నాలుగు డబ్బులు సంపాదించుకోవాలని కష్టపడే రైతుకు ఈనాడు ప్రపంచీకరణ నేపథ్యంలో ఎక్కడో జరిగిన లేక జరుగుతున్న పరిణామాలు వాళ్ల మీద ప్రభావం చూపుతున్నప్పుడు వాళ్లను కాపాడే బాధ్యతను చేపట్టకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేస్తారు. ధరలు బాగున్నప్పుడు బైట అమ్ముకోవడానికి బ్రహ్మాండంగా పర్మిషన్లు ఇస్తారు. ధరలు లేనప్పుడు వాళ్ల గురించి ఏమాత్రం పట్టించుకోరు. అందుకే మేము ధరలపైన నియంత్రణ కోసం గట్టిగా పోరాటాలు చేస్తుంటే మీరు వెకిలి చేస్తున్నారు. ఈనాడున్న ధరలతో వ్యవసాయం నిలబడుతుందా? మీరు మమ్మల్ని, మేము మిమ్మల్ని తిట్టుకోవడం తప్పితే అల్టిమేట్‌గా వాళ్లను పట్టించుకునేదెవరు? అందుకే వాస్తవాల్ని అర్థం చేసుకోమని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ఈనాడు వ్యవసాయ పరిస్థితులు ఏవిధంగా రోజు రోజుకూ తగ్గిపోతున్నాయో, రైతాంగం వ్యవసాయం నుంచి ఏవిధంగా పక్కకు తప్పుకుంటున్నారు అన్న విషయాల్ని గమనించాలి. మనం ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా ఈనాడు రైతులకు విసుగొచ్చేసింది. ఎన్ని చెప్పినా భూమి మీదనే ఆధారపడి బ్రతకజాలమన్న నిరాశానిస్పృహలతో వ్యవసాయకూలీలుగా వలస కార్మికులుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేటి రైతాంగ పరిస్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలేమిటి? దీనిపై ప్రత్యేకంగా ప్రభుత్వానికి ఒక విజన్ వుందా? మన దేశంలో ఇప్పటికీ 70శాతం మంది ప్రజానీకం భూమి మీద ఆధారపడి జీవిస్తున్న విచిత్రమైన పరిస్థితి వుంది. ఇటువంటి పరిస్థితి ప్రపంచంలోని మరే దేశంలోనూ లేదు. మన దేశంలో 70 శాతం మంది పండిస్తారు. మిగిలిన 30 శాతం శాతం మంది కొనుక్కొని తింటారు. అదే విదేశాలలో అయితే ఏ రెండు లేదా మూడు శాతం నుండి 8 లేదా 10 శాతం మంది ప్రజలు మాత్రమే పండిస్తారు. మిగతా 90 శాతం మంది ప్రజలు వాటిని కొనుక్కొని తింటారు. దురదృష్టం ఏమంటే మన దేశంలో ఆహారధాన్యాలు ఎక్కువ శాతం మంది పండిస్తే తక్కువ శాతం మంది మాత్రమే అందిపుచ్చుకుంటారు. మన రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయం తప్ప వేరే జీవనాధారం లేదు కాబట్టి వ్యవసాయం మీదనే ఆధారపడుతున్నారు. ఇంతకంటే మెరుగైన అవకాశాలుంటే వాటివైపు వెళతారు. కాబట్టి అటువంటి మెరుగైన అవకాశాలను, అలాంటి వాతావరణాన్ని మన రైతులకు కల్పించాల్సిన బాధ్యత మన ప్రభుత్వాల మీద వున్నది. ఆ విధంగా వారికి పెట్టుబడులు సమకూర్చాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలపైన వున్నది. అలాంటి అవకాశాలు, వాతావరణం, పెట్టుబడులు మన రాష్ట్రంలో లోపించిన పరిస్థితుల్లో మన రైతులు కేవలం వ్యవసాయ మీదనే ఆధారపడకుండా వేరే వాటిపై దృష్టిపెట్టాలని మా నాయకుడు అంటే వ్యవసాయం దండగ అన్నారని ఆయన అనని మాటలను తీసుకొచ్చి ఎన్ని మాటలన్నారండీ? ఎన్ని నాటకాలాడారు? ఆవిధంగా మీరు రైతులను ఎంతోమభ్యపెట్టారు ముఖ్యమంత్రి గారు. మళ్లీ ఇప్పటికి జ్ఞానోదయమైనట్లుగా వ్యవసాయం లాభం లేదిక అందుకే వేరే వాటిపై ఆలోచన చేయాలని రైతాంగానికి చెప్పడానికి మీరు అధికారంలోకి వచ్చాక ఇన్నాళ్లకు కొత్తగా తెలిసిందా? ఇవ్వాళ మీరు ఈ విషయాన్ని కొత్తగా కనుక్కున్నారా? ఇది ఏ సామాన్యున్ని అడిగినా చెబుతాడే? ఎలాంటి అవకాశాలు లేని పరిస్థితుల్లోనే రైతాంగం వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు తప్ప మంచి అవకాశాలుంటే ఆ వైపు వెళ్లడానికి అందరూ సిద్ధంగా వున్నారు. ప్రపంచంలొ ప్రతి దేశంలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో

అవాస్తవాలు చెప్పి మీరు ఎన్నికల్లో గెలిచి ఇవ్వాళ వేశాలేస్తున్నారు. మోసాలు చేస్తున్నారు. అంతకుమించి మీరు చేసిన మేలు ఏమీ లేదని చెబుతున్నాను. ఏదో కరెంటు బకాయిల మాఫీ చేసి రైతులకు కొంత ఊరట కలిగించారు.అయితే It is only a psychological relief. It is not a big financial relief. ఒక బస్తా బియ్యం ధరకంటే మించిన కరెంట్ బకాయిలు లేవు మీరు మాఫీ చేసిన బకాయిలు. అయితే బాధల్లో వున్నప్పుడు ఏది ఇచ్చినా అది ఊరట కలిగిస్తుందని అంగీకరిస్తున్నాను. ఆవిధంగా మీరు కొంతవరకు ఇచ్చి వుండవచ్చు. అయితే తరువాత మీరు రైతులకు చేసిన కరెంటు సరఫరా గురించి చెప్పాల్సి వస్తే...... రైతులు పగలంతా కష్టపడి పని చేసి అలసిపోయిన పరిస్థితుల్లో మీరు రాత్రి పూటచేసే కరెంట్ సరఫరా ఎప్పుడు ఏ టైంకు వస్తుందో తెలియక రైతులు రాత్రంతా దాని కోసం పడిగాపులు పడాల్సి వచ్చింది. దాని ఫలితంగా రెండు వేల మంది రైతులు రాత్రి పూట తమ పొలాల్లో కరెంట్ షాకు వల్ల చనిపోయే దౌర్భాగ్యకరమైన పరిస్థితులు మీ ప్రభుత్వంలో ఏర్పడ్డాయి. ఇక గిట్టుబాటు ధరల విషయానికి వస్తే గత మూడు సంవత్సరాలుగా ఏనాడూ మీరు గిట్టుబాటు ధరలు కల్పించలేకపోయారు. మేం అధికారంలోకి వస్తే రైతుల కోసం మార్కెట్ ధరల నియంత్రణ కోసం రు. 500 కోట్లు కేటాయిస్తామని చెప్పి ఏనాడు దానిని అమలు చేయలేకపోయారు. ఇప్పుడు నాలుగేళ్ల తరువాత ఆ విషయం జ్ఞప్తికొచ్చి ఇప్పుడు రు. 30 కోట్లు ఇస్తే అది ఒక్క పంటకు కూడా సరిపోదు. కనీసం ఒక మార్కెట్‌యార్డ్‌లోనైనా ఆ డబ్బుతో ధరలను నియంత్రించడానికి లేదా స్థిరీకరణకు సరిపోతుందా? ఈనాడు ధరల స్థిరీకరణపై కాని ధరల నియంత్రణ పై కాని ప్రభుత్వం పట్టించుకోకుండా దళారిలపైన వదిలారు. ఈనాడు రైతులు తాము పండించిన పంటకు ఏ ధర వస్తుందో తెలియక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో మార్కెట్లోని దళారీలు, వర్తకులు ఏకమై రైతులను ముంచేస్తుంటే ఇప్పటికి కూడా ప్రభుత్వం ఏమీ మాట్లాడకుండా ప్రేక్షకపాత్ర వహిస్తున్నది. బాధ్యతా రహితంగా వుంటున్నది.

**ఉ.11.40**

బాధ్యతారాహిత్యంగా ఉంటోంది . పక్కన వున్న మహారాష్ట్ర, కర్ణాటక మిగతా రాష్ట్రాలలో ధరల స్థిరీకరణ నిధిని పెట్టి, రైతులకు కొంత బోనస్ కూడా ఇస్తున్నారు. సపోర్టింగ్ ప్రైస్ ఇస్తున్నారు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సపోర్ట్ చేసిన ప్రైస్ మాత్రమేగాకుండా దానికి అదనంగా కూడా ఇస్తూ, బడ్జెటు కేటాయింపులు చేస్తూ ఆదుకుంటుంటే – మాది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పి ఓట్లు వేయించుకుని గెలిచి, ఈనాడు వాళ్ల గురించి మాట్లాడకుండా, వాళ్లను గాలికి వదలేసి, వాళ్లు ఆత్మహత్యలు చేసుకుంటుంటే మీరు మాట్లాడకుండా వుంటే ఇది బాధ్యతారాహిత్యం కాకపోతే ఏమవుతుందో చెప్పవలసిన అవసరం వుందని అడుగుతున్నాను. ఈనాడు వీళ్లు ఏదో గొప్పగా ఆలోచన చేస్తున్నట్లుగా, మేము బ్రహ్మాండంగా వ్యవసాయ రంగాన్ని ఒక మలుపు తిప్పేస్తున్నామని ప్రకటనలు ఇచ్చారు. ఎక్కడికి పోయారో వ్యవసాయ శాఖామంత్రిగారు హౌస్‌లో లేరు, ముఖ్యమంత్రిగారేమో మరొక రకంగా ఏదో చేస్తున్నామని చెబుతున్నారు. మేము అనుకున్నాం చాలా పెద్ద స్కీము పెడతారని. Unless and until Agriculture Sector ను turn around చేస్తే తప్ప ఈ వ్యవసాయ రంగం బాగుపడదు. ఒట్టి మాటలతో, ఒట్టి కథలతో వ్యవసాయం బాగు పడుతుందని అనుకోవడం భ్రమే అవుతుంది.

అధ్యక్షా, మేము పదిహేను రోజుల పాటు చైనా పర్యటనకు వెళ్లాం . అప్పుడు అక్కడ చూశాం, కుడాంగ్ అనే ఏరియాలో అత్యంత ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేస్తున్నారు. మనకు చైనాకు ఒకేసారి స్వాతంత్ర్యం వచ్చింది. ఎంతో పేదరికంలో వున్న చైనా, వ్యవసాయ రంగంపై అనేక ప్రయోగాలు చేసిన చైనా, ఆనాడు కొన్ని లక్షల మంది రైతులు ఆకలితో అలమటించి చనిపోయినా, మరి ఈనాడు చైనా దూసుకుపోతోంది,

బ్రహ్మాండమైన పద్ధతుల్లో చేస్తున్నారు, క్వాలిటీ ప్రొడక్టులను ఉత్పత్తి చేస్తూ ముందుకెళుతున్నారు. ఆవిధంగా turn around చేయాలి, అప్పుడే వ్యవసాయ రంగం బాగుపడుతుంది. ఏదో గొప్ప స్కీము అంటూ ఆదర్శ రైతులను పెడుతున్నామంటూ చెప్పి, ఆ ఆదర్శ రైతులను చూసి మొత్తం రైతాంగమంతా నేర్చుకుని బాగు పడ తారని చెప్పారు. ఎవరిని పెట్టారు ఆదర్శ రైతులుగా? 25వేల మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తీసుకొచ్చి ఆదర్శ రైతులుగా పెట్టారు. వాళ్లకు అసలు వ్యవసాయం అంటే ఏమిటో తెలియదు, పొలంలో నాటు ఎక్కడ వేస్తారో కూడా తెలియని వ్యక్తులను తీసుకొచ్చి ఆదర్శ రైతులుగా పెట్టారు అధ్యక్షా . వాళ్లు వ్యవసాయం చేస్తే, వ్యవసాయం వెక్కిరిస్తోంది వాళ్లను చూసి. అలాంటి వ్యక్తులను తీసుకొచ్చి ఆదర్శ రైతులను చేశారు మీ లబ్ధి కోసం. మీరు పెద్ద ఎత్తున హోల్‌సేల్‌గా తింటున్నారు, మాకు కూడా ఏమైనా ఇవ్వరా అని వాళ్లు అడిగితే, సరే మీరు కూడా తినండంటూ ఆదర్శ రైతులను పెట్టి , రైతాంగానికి ఏదో బాగా చేస్తున్నామని, బ్రహ్మాండంగా చేస్తున్నామని మాట్లాడుతున్నారే అది ఎంతవరకు సమంజసమో చెప్పాలని కోరుతున్నాను. మీరు పెట్టిన ఆదర్శ రైతులు ఏవిధంగా రైతాంగానికి ఉపయోగపడుతున్నారు, ఏవిధంగా రైతుల సమస్యలను పరిష్క రించారు, ఏవిధంగా వారి మూలంగా ఉత్పాదకత పెరిగిందో చెప్పండి. ప్రొడక్టివిటీ పెరగాలి, ఉత్పాదకత పెరి గిందని చెప్పడానికి మీ బెంచ్ మార్క్ ఏమిటి? మోడ్రన్ టెక్నాలజీ ఏదైనా వాడారా? వ్యవసాయంలో కొత్త పద్ధ తులు ఏవైనా ప్రవేశపెట్టారా? కొత్త వంగడాలు తీసుకొచ్చారా? విత్తనాలు ఇవ్వగలుగుతున్నారా? మొన్నటి వరకు రైతులకు ఎరువులు కూడా ఇవ్వజాలని దౌర్భాగ్య పరిస్థితి మీ ప్రభుత్వానిది. రైతులు తమ పొలం దున్నుకుని సిద్ధంగా వుండి, మాకు ఎరువులు ఇవ్వండని అడిగితే, సరైన సమయంలో వారికి ఎరువులు కూడా సరఫరా చేయలేకపోయిన ప్రభుత్వం మీది. అలాగే విత్తనాలు సరఫరా చేయలేకపోతున్నారు. రైతులకు ఇవన్నీ సరఫరా చేయవలసిన కనీస బాధ్యత ప్రభుత్వానిది. అది కూడా చేయలేని మీరు వ్యవసాయాన్ని ఉద్ధరిస్తున్నాం, ఏదో చేస్తున్నామని మాట్లాడడానికి మీకు కనీసం సిగ్గు అయినా వుండాలి . సరైన ప్రణాళిక లేకుండా, సరైన మార్కెటింగు సదుపాయాలు కల్పించకుండా, ఈరోజు వ్యవసాయ రంగం గురించి మాట్లాడే నైతిక హక్కును మీరు కోల్పోయారని నేను తెలియజేస్తున్నాను. ఆవిధంగా వ్యవసాయ రంగాన్ని మీరు ముంచేశారు, ఇప్పటి కైనా మీరు కళ్లు తెరవండి, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, వరికి ఏదైతే వెయ్యి రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని సిఫారసు చేయబడిందో దాన్ని ఇప్పించండి, మంచిపేరు తెచ్చుకోండి. మీరు కొత్తగా చేయవల సిందేమీ లేదు. వాళ్లు agree అయితే సరిపోతుంది. ఆవిధంగా మీరు ఒప్పించడానికి ప్రయత్నం చేస్తే కొంతలో కొంత రైతాంగానికి మేలు జరుగుతుంది. ఆవిధంగానైనా ఇన్నాళ్లు మీరు చేసిన పాపాలు కడు క్కోండి. మోసపూరితమైన మీ పాపాలను తొలగించుకోండి. రైతాంగానికి కొంత సహాయం చేయండి. మద్దతు ధర విషయంలో గట్టిగా మీ ప్రధానమంత్రిగారికి, ఫైనాన్స్ మినిస్టర్‌కు, అగ్రికల్చర్ మినిస్టర్‌కు చెప్పండి. అయ్యా, చెరకు రైతులను ఇబ్బందుల నుంచి కాపాడండని అక్కడ వున్న వ్యవసాయ శాఖా మంత్రిని అడిగితే, ఆయన ఇవేమీ పట్టించుకోకుండా క్రికెట్ మీద ఇంట్రెస్ట్ చూపిస్తారు, ఎక్కడ క్రికెట్ వుంటే అక్కడ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారే తప్ప ఆయనకు ఈ రాష్ట్ర వ్యవసాయ రంగంపై మాత్రం ఇంట్రెస్ట్ ఉండదు. ఇక్కడ వున్న ముఖ్యమంత్రిగారికేమో ఇక్కడ వున్న ఫ్యాక్టరీలు కనబడుతున్నాయి, సుబ్బిరామిరెడ్డి, ఇతరులకున్న ఫ్యాక్టరీలు కనబడి క్రేన్‌కు ధర పెరగకుండా చేస్తున్నారే తప్ప, ఆ ఫ్యాక్టరీ ఓనర్స్ లాబీలో పడి చెరకు రైతులను మోసం చేస్తున్న సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అక్కడ కేంద్రంలో, ఇక్కడ రాష్ట్రంలో మీ నిర్లక్ష్యం ఫలి తంగా – ఈరోజు దేశంలో లక్షమంది రైతులు చనిపోతే, రాష్ట్రంలో మీ పరిపాలనలో 5వేల మంది రైతులు చని పోయిన పరిస్థితిని గుర్తు చేస్తున్నాను . వ్యవసాయం రంగానికిగానీ, ధరల స్థిరీకరణకుగానీ కేటాయింపులు సరిగా లేవు, కేటాయింపులు పెంచవలసిన అవసరం వుందని చెబుతున్నాను .

ఇక రెండవ అతి కీలకమైన అంశం – మానవ వనరుల అభివృద్ధి. ఏదైనా ఒక దేశం అభివృద్ధి సాధించాలంటే మానవ వనరులు చాలా కీలకం, చాలా ఇంపార్టెంట్. ఈనాడు ఫైనాన్స్ మినిస్టర్‌గారు రకరకాల వ్యక్తుల కొటేషన్స్ బడ్జెటు ప్రసంగంలో పెట్టారు. ఎడ్యుకేషన్ వుండాలి, ఎడ్యుకేషన్ లేకపోతే మానవ విలువలు పెరగవని, అనేక కొటేషన్స్ ఇందులో పెట్టారు. కాని అల్టిమేటుగా ఏదైతే మాట్లాడారో అది సాధించడానికి వాళ్లు చేసిందేమిటి? కొఠారీ లాంటి మహానుభావులు అనేక విషయాలు చెప్పారు. ఈ భారతదేశం యొక్క భవిష్యత్తు క్లాసు రూములో ఉందని చెప్పారు. మీరు క్లాసు రూములో వున్న విద్యార్థులకు మంచి ప్రమాణాలతో కూడిన విద్యను అందించి వాళ్లను మంచి పౌరులుగా తీర్చి దిద్దిండి, ఈ దేశానికున్న సమస్యలన్నీ ఆటోమేటిక్‌గా తీరిపోతాయని చెప్పారు. కానీ, మీరు ఏమి చేస్తున్నారు? లక్ష కోట్లు లక్ష కోట్లు అంటున్నారు, ఈ లక్ష కోట్ల కేటాయింపులు ఎవరికి ఇవ్వాలి, దేనికి ఇవ్వాలి? అధ్యక్షా, ప్రాధాన్యతలను ఒకసారి చూస్తే, రాజ్యాంగంలో స్పెసిఫిక్‌గా ఈ విద్య గురించి మెన్షన్ చేయడం జరిగింది. మహానుభావుడు అంబేద్కర్ విద్య విషయంలో చాలా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నారు, విద్య లేకపోవడం ఈ భారతీయులకు వున్నటువంటి పెద్ద శాపం . భారతదేశంలో పేద వర్గాలకు విద్య అందుబాటులో లేకుండా ఉన్నటువంటి దుర్మార్గమైన వ్యవస్థ ఈ దేశంలో వుంది కనుక ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఖచ్చితంగా విద్యపైన దృష్టిని పెట్టాలి. మీకు వచ్చిన డబ్బును మొట్ట మొదటగా విద్యపైనే ఖర్చు పెట్టాలని భారత రాజ్యాంగంలోనే వుంది. Article-45 of the Constitution of India లో universalization of Elementary Education గురించి, అలాగే Directive Principles of State Policy లో to provide free and compulsory education for all the children upto the age of 14 years అని వుంది, ఈవిధంగా చేయడం రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాల బాధ్యత . కంపల్సరీగా 14 సంవత్సరాల వరకు ప్రతి భారత పౌరుడికి ఉచితంగా విద్యను అందించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై వుందని రాజ్యాంగంలో చెప్పారు, మరి అదే రాజ్యాంగంపై ప్రమాణం చేసి వచ్చిన మీరు ఏమి ఆలోచన చేస్తున్నారు? ఈనాడు రాష్ట్రంలో వున్న లిటరసీ రేటు చూస్తే, ఎంతో దయనీయంగా వుంది. State average literacy rate is 60.47 % , దేశం యావరేజ్ లిటరసీ రేటు చూస్తే 64.84 శాతం వుంది. అంటే దేశం యావరేజ్ కంటె మన రాష్ట్రంలో లిటరసీ రేటు తక్కువగా వుంది. ఎక్కడో 16, 17 వ స్థానంలో వుంది రాష్ట్రం . అధ్యక్షా, ఒకసారి అక్షరాస్యత యొక్క నిర్వచనం చూస్తే – చాలా గమ్మత్తయిన నిర్వచనం వుంది, ఎంత దౌర్భాగ్యమైన నిర్వచనమంటే – A person who is seven years and above, who is able to read and write with understanding of any language is considered as literate. ఎవరైనా ఒక వ్యక్తి ఏదైనా ఒక భాషలో వ్రాయగలగి, చదవగలిగితే అతనే విద్యావంతుడు . అలాంటి విద్యావంతులు ఎంతమంది వున్నారు, 60 శాతం మంది వున్నారు మన రాష్ట్రంలో . అంటే కనీసం 40 శాతం మంది ప్రజలకు కనీసం సంతకం కూడా పెట్టడం తెలియని వాళ్లున్నారు. వారికి కనీసం చదవడం కూడా తెలియదు. ఇది బ్రహ్మాండమైన దేశం, 60 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంకా 40 శాతం మంది భారత పౌరులు చదవజాలరు. ప్రపంచంలో వున్నటువంటి నిరక్షరాస్యుల్లో 50 శాతం ఈ భారతదేశంలో ఉన్నారు. ఇది బాధతో కూడుకున్న విషయం అధ్యక్షా . అలాంటి ప్రణాళికలు మనం చేసి కూర్చున్నాం . ఆవిధంగా 40 శాతం మంది ప్రజలకు కనీసం చదువు రాదు. ఉన్న 60 శాతం మందికి వున్నటువంటి చదువు ఎలాంటిదంటే – వారికి సంతకం చేయడం తెలుసు, చదవడం తెలుసు . They are not just educated people, they are only literates. వాళ్లకు ఏదో చదవడం మాత్రమే తెలుసు తప్ప చదువు ద్వారా వచ్చిన జ్ఞానాన్ని ఉపయోగించుకునే శక్తిని మనం ఇవ్వలేకపోతున్నాం . Not even 5 to 6% of the people are reaching to the University level. ఎంత దౌర్భాగ్యం అధ్యక్షా? మీకున్న వనరులేమిటండీ ఈ దేశంలో

? భారతదేశాన్ని చూసి ఒక విషయంలో ప్రపంచమంతా భయపడుతోంది, అది మనకున్న యువతరం . ప్రపంచంలోనే అధికంగా యువకులున్న దేశం మన భారతదేశం .

ఉ.11.50

ఈనాడు ఉన్న వెస్టన్ కంట్రీస్‌లోని అనేక దేశాలలో వృద్ధులు పెరిగిపోతున్నారు. యువతరం సంఖ్య తగ్గిపోతుంది. బర్త్‌రేటు డెత్ రేటు కంటే తగ్గిపోతుంది. మైనస్‌లోకి పాపులేషన్ తగ్గిపోతుంది. స్విట్జర్‌ల్యాండ్, జర్మనీ, జపాన్ లాంటి కొన్ని దేశాలలో మైనస్ గ్రోత్ రేటు ఉంది. మన దేశంలో మంచి వనరులు, యువతరం ఉన్నారు. వారు ప్రొడక్టివిటీ యాక్టివిటీలో ఉండాలంటే వారికి విద్య నేర్పాలి. వారికి ఏమి విద్య నేర్పుతున్నారు. జిఎస్‌డిపిలో ఆరు శాతం పెట్టమంటే పెట్టలేదు. 3.3 శాతం కూడా పెట్టడం లేదు. పేద వర్గాల తల్లిదండ్రులు కనీసం ఫీజు కట్టలేని పరిస్థితి ఉంది. చదువు చెప్పించాలని రాజ్యాంగం చెప్పింది. రాజశేఖర్ రెడ్డిగారు కొత్తగా పెట్టింది కాదు. రాజ్యాంగం బాధ్యత . We are only representatives of the people. ఆ విషయాన్ని మరచిపోవద్దు. ఆ బాధ్యతను నిర్వహించకుండా ఈనాడు కేటాయింపులు చేయకుండా నిరక్షరాస్యుల సంఖ్యను పెంచుతున్న మీ పరిపాలన ఎక్కడికి పోతుందో ఒకసారి ఆలోచించాలి.

నలభై శాతం మంది పిల్లలు స్కూలుకు రారు. ఉన్న అరవై శాతం మంది ఎన్‌రోల్‌మెంట్ అయితే పదవ తరగతి వచ్చే సరికి 64 శాతం మంది డ్రాప్ అవుట్సు ఉంటున్నారు. స్కూలు వదలి వెళ్లిపోతున్నారు. వారికి చదువు లేదు. మిగిలిన వారిలో సుమారు 30 శాతం మందికి క్వాలిటీ ఎడ్యుకేషన్ లేక ఫెయిల్ అవుతున్నారు. 90వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యా మంత్రిగారు ఎక్కడికి వెళ్లారో తెలియదు. భర్తీ చేసిన పాపాన పోలేదు. డిఎస్‌సి పెట్టి టెక్నికల్‌గా మాట్లాడుతూ వారికి పోస్టింగ్సు ఇవ్వకుండా , ఎన్నికలు వస్తున్నాయని పోస్టింగ్సు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. 1022 స్కూల్సును మూసివేసిన ఘనత మీకు దక్కింది. నలభై శాతం పిల్లలు ఇప్పటికీ స్కూలుకు పోని పరిస్థితి ఉంది. పిల్లల సంఖ్య తగ్గిపోయింది. పిల్లలు స్కూలుకి గిల్లిదండ ఆడడానికి వస్తారా? టీచర్సు రావడం లేదు. టీచర్సు లేక స్కూల్సు మూసివేస్తున్నారు. 6600 స్కూల్సు మూయడానికి సిద్ధ పడ్డారు. మేము గొడవ పడిన తరువాత ఆ ఫైలు ఆగిపోయింది. పేదలను స్కూలుకు పంపించి విద్య నేర్పించాలి. ఉన్న స్కూల్సును మూసివేసి మేము బ్రహ్మాండంగా స్వర్ణయుగంలో ప్రవేశిస్తున్నామంటే ఎలా? అది మీ ఆలోచనా విధానమా? ఈ భారతదేశంలో ఫ్యూడల్ మనస్థత్వంలో కరడుగట్టిన ఫ్యూడల్ వారిగా చెప్పారా? ఈ దేశంలో ప్రజనీకానికి అత్యధిక సంఖ్యాకులకు చదువు రాకుండా చేసిన ధార్మిక వ్యవస్థ ఉంది. రెండు వేల సంవత్సరాలుగా అణగగొట్టపడ్డారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అయినా చదువు నేర్పకుండా ఉంటే ఎలా? బాబా సాహెబ్ అంబేద్కర్‌గారు ........Under Art.45 of the Constitution of India it is obligatory on the part of the Government and on the State. ఆ విధంగా కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేటరీ ఉన్నప్పటికీ విస్మరించి రు.లక్షకోట్ల బడ్జెట్‌లో పిల్లలకు ఎంత శ్రద్ధ తీసుకున్నదో వివరించాలని కోరుతున్నాను. ఆనాడు మేము మిడ్ డే మీల్స్ ప్రవేశ పెట్టాము. ఇది మా ఘోష చెప్పడమే. వారికి ఎలాగూ పట్టదు, ప్రజలైనా వింటారు. రు.లక్ష కోట్ల బడ్జెట్‌లో విద్యా శాఖకు ఎంత కేటాయించారు? మేము మిడ్ డే మీల్స్ పెట్టడం వల్ల డ్రాప్ అవుట్సు సంఖ్య తగ్గింది. ఒక పూట భోజనానికి ఆశపడి 60 లక్షల మంది పిల్లలు అన్నం, పచ్చిపులుసు కోసం , వారి కడుపు మంట తీర్చుకోవడానికి బడికి వచ్చారు. ఆ విధంగా వారికి చదువు చెప్పడానికి వీలైంది. రు.లక్ష కోట్లతో నాది స్వర్ణయుగం అని అంటున్నారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు, ఎవరూ లేరు. మిడ్ డే మీల్స్ గురించి ఎన్నోసార్లు శాసనసభలో గొంతు చించుకొని అరిచాను. ఒక మనిషికి రు.2ల చొప్పున

మూడు నెలల నుండి వారికి బిల్లులు రాని పరిస్థితి ఉంది. మీ కాంట్రాక్టర్లకు ఒక్క బిల్లు ఆగిందా? ఒక్కరోజు వెయ్యి కోట్ల రూపాయలు టెలిఫోన్ మీద శాంక్షన్ చేయడంలేదా? మధ్యాహ్న భోజనానికి రు.15కోట్లు నుండి రు.20 కోట్లు ఇవ్వలేకపోతున్నారు. పేద వాడు ఒక్క రోజు భోజనం చేయడానికి రోశయ్యగారికి ఆలోచన రాదా? దుకాణానికి వెళితే వారు అడ్డమైన రేట్లు వేస్తున్నారు. వంట చేసే వాళ్లు పేదలు. వారు డ్వాక్రా గ్రూప్ మహిళలు . వారి దగ్గర పైసలుండవు. ఉద్దరకు తెచ్చి వండి పెట్టడమే. పిల్లలకు సరిగా తిండి లేదని టివిలలో, వార్తాపత్రికలలో చూస్తున్నాము. పిల్లలు హాస్పిటల్‌పాలవుతున్నారు. పిల్లలు ఆ విధంగా ఇబ్బంది పడుతుంటే , ఏదో పెద్ద ఘనకార్యాలు చేస్తున్నామని చెబుతున్నారు. దుర్మార్గం కాదా? ఇది దళారి ప్రభుత్వం కాకపోతే సంక్షేమ ప్రభుత్వం అని చెబుతున్నారు. ఇదేమి సంక్షేమమో చెప్పాలని కోరుతున్నాను. పేదలకు సంబంధించిన కార్యక్రమాన్ని కూడా నడపలేని చేతకాని ప్రభుత్వంగా ఎందుకు ఉందో చెప్పాలి. 2003-04లో పాస్ పర్సెంటేజ్ 80 శాతం ఉంటే మెల్లగా అది 72 శాతం, 73 శాతానికి పడిపోయింది. ఇప్పుడు 71 శాతం అయింది. రోజు రోజుకు పర్సంటేజ్ తగ్గిపోతుంది. విద్యను నెగ్లెక్ట్ చేసి పూర్తిగా భ్రష్టు పట్టించారు. విద్యను పట్టించుకోవడం లేదు. ఏదో కొత్త ఆలోచనతో కాన్‌సెప్ట్ స్కూల్సును పెట్టి మెరుగైన విద్యను అందిస్తామని అంటున్నారు.

ప్రజా ఆరోగ్యం అని చెబుతున్నారు. దానికి ఏమి చర్యలు తీసుకున్నారు? మేడమ్ మీరు అనుభవజ్ఞులైన ఆరోగ్య మంత్రిగా పని చేశారు. ప్రజా రోగ్యం మీద ప్రైమరీ లెవెల్‌లో ఉన్న రోగాలు ఏమిటి? నేను డాక్టర్‌ను కాదు. కాని నా కుటుంబంలో అందరూ డాక్టర్సే. ప్రైమరీ స్టేజ్‌లో రోగ నిర్ధారణ చేసి ఆపగలిగితే 80 శాతం రోగం ఆటోమేటిక్‌గా తగ్గిపోతుంది. ఇబ్బందికరమైన పరిస్థితి రాకుండా ఉంటుంది. ఆసుపత్రులలో డాక్టర్సు లేరు. దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో కోటి యాభై మంది విష జ్వరంతో బాధపడుతున్నారు. మీ డాక్టర్సు ఎక్కడికి వెళ్లారు? మీ ఆసుపత్రులు ఎక్కడకు వెళ్లాయి?
మ 12.00

అదే విధంగా 2006వ సంవత్సరం ఆగస్టులో మూడు లక్షల మంది మలేరియా, డెంగ్యూ వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు మీరేమి చేశారు? 551 మంది గన్యా వ్యాధితో చనిపోయారు. ఈనాడు మలేరియా వచ్చి పదకొండు వందల మంది గిరిజనులు మలేరియా వ్యాధితో విశాఖ ఏజెన్సీలో మరణిస్తే మీరేమి చర్యలు చేపట్టారు? ఆదిలాబాద్ జిల్లా వుట్నూరు ప్రాంతములో మలేరియా వ్యాధితో 400 మంది పేద ప్రజలు చనిపోయారు. అడవిలో వుండే వాళ్లు కనీసం జీవితాన్ని గడపడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. పేద ప్రజానీకానికి ఈనాడు వైద్యం అందించే బాధ్యత లేదాండీ? అభివృద్ధి చెందిన దేశాలను మీరు ఒకసారి వెళ్లి చూడండి. మీకు తెలియదని నేననుకోను. అభివృద్ధి చెందిన దేశాలలో అత్యధికంగా బడ్జెట్ దేనికి కేటాయిస్తారు? That is for health and education. ఆ రెండింటికే ఎక్కువగా బడ్జెట్ కేటాయింపులు వుంటాయి అక్కడ. చర్చ అంతా దాని మీద జరుగుతుంది. ఎక్కువ చర్చ, ఎలక్షన్స్‌లో జరిగే పెద్ద చర్చ. అలాంటి హెల్త్ పైన ఈనాడు మీరు చేపడుతున్నది ఏది? పేద దేశం ఇది. కనీసం వాళ్లు తమకు ఏదైనా జరిగితే వాళ్లకు కూలీ కూడా దొరకకుండా మొత్తం ఎంటైర్ కుటుంబం అంతా కూడా సంక్షోభంలో పడేటటువంటి పరిస్థితి వస్తున్న ఈ దేశంలో మీరు ఆరోగ్యం పైన ఏమి చేపట్టారు? సియం రిలీఫ్ ఫండ్ లేకపోతే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తే ఆరోగ్య శ్రీ అని పెట్టారు. నేను అది తప్పని చెప్పను. అవసరం ఇది. కాకపోతే ఎంత పర్సెంటేజీ వారికి చెందుతుంది? ఎంతమందికి ఈనాడు విశాఖ ఏజెన్సీ ప్రాంతములో, వుట్నూరులో వున్నటువంటి గిరిజనులు కనీసం హైదరాబాద్ నగరంలో కాలుపెట్టి, హైదరాబాదు నగరాన్ని చూడలేనటువంటి గిరిజనులు,

ఎంతమంది ఆడపిల్లలు అక్కడ వున్నారు. కనీసం వాళ్లకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ తెలుసా? వాళ్లకు ఏమి తెలుసు? ఈనాటికీ కూడా ఏదో మంత్రాలు,తంత్రాలు చేసుకొని వాళ్ల అదృష్టం, వాళ్ల దురదృష్టం అని చెప్పి ఆ యొక్క కర్మ సిద్ధాంతాన్ని నమ్ముకొని ప్రాణాలు కోల్పోతున్నారు తప్ప వాళ్ల పట్ల మీరు చేపడుతున్న వైద్యంలో మీరేమైనా కేటాయింపులు చేస్తున్నారా? ఇంకా వంద కోట్ల రూపాయలు తగ్గించారు. ఈ రోజు పెట్టిన బడ్జెట్‌లో పిహెచ్‌సిలకు 60,60 మాత్రం ఈనాడు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. ఈ రాష్ట్రంలో ఎంబిబియస్‌లు వున్నాయి. ఏ విధమైన ప్రాథమిక విద్య లేక, వైద్యం లేక బాధపడుతున్న జనాలు 8 కోట్ల 22 లక్షల మంది వున్నారు. ఇంత పెద్ద రాష్ట్రంలో ఈనాడు మీరు వైద్యం పట్ల మీరు చూపుతున్న శ్రద్ధ ఏమిటి? ఆ వైద్యానికి మీరిచ్చిన కేటాయింపులు ఏమిటి? వైద్యం పట్ల మీరేదో గొప్పలు చెప్పుకుంటున్నారు ఆరోగ్య శ్రీలు, సియం రిలీఫ్ ఫండ్‌లు అని చెప్పి. మరి కనీసం ఈ యొక్క లక్షలాది, కోట్లాది మందికి సంబంధించిన ఆరోగ్యం పట్ల ఏమీ శ్రద్ధ తీసుకోవడం లేదు. వాళ్లంతా పోయి కొంపా అన్నీ అమ్ముకొని ఏదైనా రోగం వస్తే ప్రయివేటు హాస్పిటల్‌లో పడాలి. లేకపోతే అది మన దురదృష్టం అనుకొని వాళ్లు చావాలి తప్ప మీ తరపున మీరు చేస్తున్నటువంటి కార్యక్రమం ఒక్కటీ సక్రమమైన పద్ధతిలో జరగడం లేదని చెప్పి తెలియజేస్తున్నాను. ఇక మీరు దేనికైనా కేటాయింపులు చేస్తున్నారా అంటే మాట్లాడితే ఇరిగేషన్. పేపరు విప్పగానే ఫోటో ఒకటి బ్రహ్మాండమైనది కనబడుతుంది. ముంగట మొత్తం నీళ్లు వెనుక దూకుతుంటాయి. ముందు ముఖ్యమంత్రి గారు బ్రహ్మాండముగా కనబడుతుంటారు ఏదో నీళ్లు వచ్చాయని. ఇదే శాసనసభలో పెద్దయెత్తున చర్చ జరిగింది ఆ రోజు జలయజ్ఞం గురించి. ఈనాడు రికార్డ్సు ఒకసారి తీసుకుంటే నాలుగు సంవత్సరాల క్రితం ఈ జల యజ్ఞం ప్రస్తావన వచ్చింది. వాళ్లు ఎప్పుడైతే ఈ జల యజ్ఞం మాట్లాడడం మొదలుపెట్టారో, ఆ టైంలో నేను చాలా స్పష్టంగా ఇదే హౌస్‌లో గంటన్నరసేపు మాట్లాడాను. అయ్యా ఇది నాకు అనుమానంగా వుంది. ఖచ్చితంగా, నూటికి నూరుపాళ్లు డబ్బు కొట్టేయడానికి మీరు కనుక్కున్న బెత్తం, ఇది జలయజ్ఞం అని చెప్పాను. దానిని ఏ విధంగా మీరు ఈపిసిల క్రింద కనుక్కున్నారు. ఆనాడు వున్న కాంట్రాక్టర్లను తమకు ఎలిజిబిలిటీ, క్రైటేరియా పెట్టి వాళ్లకు సంబంధించిన వ్యక్తులకు వచ్చేటట్లు ఏ విధంగా ఆ యొక్క డాక్యుమెంట్‌లను మొత్తం మార్చారు. ఈ విషయం పైన కూడా ఇదే హౌస్‌లో సుదీర్ఘ చర్చ జరిగింది. దాని పైన మీరు కేటాయింపులు ఇచ్చారు. ప్రాజెక్టులు చేపట్టామని చెబుతున్నారు. ఎన్ని ప్రాజెక్టులు చేపట్టారు, మరి ఎన్ని ప్రాజెక్టులు కంప్లీట్ చేశారు? మొదట్లో మీరు చేపట్టిన ప్రాజెక్టుల సంఖ్య ఏమిటి? ఈనాడు మీరు మాట్లాడుతున్న ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి? ఒకసారి మనం దానిని విశ్లేషణ చేసుకోవాలి. ఎందుకంటే సగం బడ్జెట్ ఉదారంగా, మన ఫైనాన్స్ మినిస్టరుగారు చాలా ఉదారంగా 50 శాతం కేటాయింపులు చేశారు. 51 శాతం లాస్ట్ బడ్జెట్‌లో కేటాయింపులు చేశామని వాళ్లు చెప్పారు. మరి దాని ఫలితాలు ఏ విధంగా వున్నాయి? ఎక్కడైనా ఒక్క రూపాయి ఖర్చు పెడుతున్నా ఎనీ ఎకనమిస్ట్ గానీ, ఎవరైనా ప్రతి ఒక్కరూ ఆలోచన చేసేది what is the cost benefit ratio అనేది చూస్తారు. నేను రూపాయి ఖర్చు పెడుతున్నాను, ఆ రూపాయి ఖర్చుతో వచ్చే ఫలితం ఏమిటి? దాని ఫలితం ఏ విధంగా వుంటుంది అనేది ఆలోచన చేయాలి. చేయకూడదా అధ్యక్షా? ఏదో మనం ఈ లెక్కలు బ్యాంక్ అకౌంట్‌లాగా ఇవి తీసుకుపోయి ఆ అకౌంట్‌లో, అవి తీసుకువచ్చి ఈ అకౌంట్‌లో ఇదా అండీ మనం చేసేటటువంటి లెక్కలు, ఇదా బడ్జెట్ అనడం? ఏ విధంగా మీరు కాస్ట్ బెనిఫిట్ రేషియో చేశారు? ఆ విధంగా మీరు చూస్తే సగం బడ్జెట్ ఇచ్చినటువంటి ఈ యొక్క ఇరిగేషన్ సెక్టారులో మీరేమి చేశారనేది ఒకసారి ఆలోచన చేసుకోవాలి. ఒకవైపు నదీ జలాల పంపకంలో మీరు చేసిన దుర్మార్గమైనటువంటి పనులు. రెండవది తీసుకున్నటువంటి ప్రాజెక్టులు. అదే విధంగా ఆ ప్రాజెక్టుల పేరుతో మీరు చేసిన అవినీతి, ఇవన్నీ కూడా ఒకటొకటి బయటపడుతున్నాయి, ఈ రోజున ప్రతిదీ చర్చ జరుగుతుంది. ఈనాడు గొప్పగా చెప్పుకుంటున్నారు కదా 12 లక్షలు ఇచ్చామని, 15 లక్షలు ఇచ్చామని చెప్పి. మీరు ఇచ్చినటువంటిది ఇదే. ఇదే రోశయ్య గారి స్టాటిస్టిక్స్. ఈనాడు గవర్నమెంట్ ఆఫ్

ఆంధ్రప్రదేశ్ సోషియో ఎకనామిక్ సర్వేలో చాలా స్పష్టంగా వాళ్లు ఇచ్చినటువంటి దాని ప్రకారంగా ఏ ప్రభుత్వం అయినాసరే ఆ యొక్క సర్వే చేసి ఫర్‌ఫెక్ట్‌గా, అధెంటిక్‌గా డాక్యుమెంట్ మీరు ఇచ్చింది. మొన్న బడ్జెట్ ప్రవేశించిన తరువాత సోషియో ఎకనామిక్ సర్వే రిపోర్టు ప్రకారంగా కాలువల క్రింద సాగుబడిలోకి వచ్చిన నీళ్లు ప్రాజెక్టులు కడితే భూమిలోకి ఇంకిపోవు కదా? కార్టూనిస్ట్ శంకర్‌ది ఒక కార్టూను వచ్చింది నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా ఆ రోజులలో ఒక పెద్ద మనిషి కాలువలు త్రవ్వుతున్నాడు. ఆయనకు అనుమానం వచ్చింది. ఏమయ్యా కాలువలు త్రవ్వుతున్నావు, మీ డ్యాం ఎక్కడ? మీ ప్రాజెక్టు ఎక్కడ? అంటే ఎక్కడ నీళ్లు వుంటే అక్కడ ఈ కాలువలు త్రవ్వుతాము. ముందు కాలువలు త్రవ్వితే ఆ తరువాత మొత్తం ఈ కాలువలలోకి నీళ్లు రావాలి, కానీ నీళ్లు వచ్చిన తరువాత అప్పుడు పోయి డ్యాముల క్రింద మేము ఆలోచన చేస్తామని చెప్పినట్లుగా ఈ మహానుభావులు చెబుతున్న డ్యామ్‌ల పరిస్థితి వుంది. ఎక్కడ పెడతారో, హెడ్ వర్క్స్ ఎక్కడ జరుగుతున్నాయో తెలవదు. దానికి ఒక చేవెళ్ల, ప్రాణహిత దగ్గరకు వస్తుంది. ఆ కథ ఏమి చేస్తారో, ఆ విధంగా ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియదు. కానీ కాలువలకు మాత్రం బ్రహ్మాండముగా కేటాయింపులు చేసుకొని ఆ విధంగా డబ్బులు కొట్టేయడానికి వాళ్లు చేసే ఒక పద్ధతి ప్రకారంగా అవలంబించిన పద్ధతే ఈ జలయజ్ఞం తప్ప ఇంకొకటి కాదు. ఈపిసి సిస్టం పెట్టారు. ఈపిసిలో ఏమిటి అధ్యక్షా ఈనాడు? ఎవరైనా సరే, ఆరోజున మేమేమో ఒక్క ప్రాజెక్టుకు, దేవాదులకు ఈపిసి పెట్టాము. ఎందుకు పెట్టవలసి వచ్చింది ఆ ఈపిసి? పవర్‌ఫుల్ పంప్స్ అవసరమున్నాయి అక్కడ. ఎక్కడైతే పవరఫుల్ పంప్స్ వున్నాయో, మన దగ్గర వున్నటువంటి ఇంజనీరింగ్ విభాగాల వాళ్లకు అంత టెక్నాలజీ లేదు. కనుక ఎక్కడైనా ప్రపంచంలో మంచి టెక్నాలజీ అందుబాటులోకి రావాలి. ఎందుకంటే power consumption చాలా ఇంపార్టెంట్ అక్కడ. రేపు భవిష్యత్తులో తరతరాలకూ ఎప్పటికీ కూడా అక్కడ వచ్చిన విద్యుత్ బిల్లు చాలా ఇంపార్టెంట్. తక్కువ విద్యుత్‌ను వాడే పంపులు రావాలి. అదే విధంగా హై టెక్నాలజీ పంపులు కావాలి. ప్రపంచములో ఎంతో ఎత్తైన ప్రదేశాలకు మనం నీళ్లు తీసుకుపోతున్నాము కనుక ఆ టెక్నాలజీ వున్న వ్యక్తులు రండి అని చెప్పి మేము ఈపిసి కావాలని ఒక ప్రాజెక్టుకు పిలిస్తే ఈ మహానుభావులు కాలువలు త్రవ్వడానికి కూడా ఈపిసి పిలిచారు. మొత్తం కాలువలు త్రవ్వడానికి ఈపిసి కావాలండీ? ఏమి టెక్నాలజీ కావాలండీ? మా వూళ్లో వడ్రంగాయనను అడిగితే కాలువలు ఎట్లా త్రవ్వాలో చెబుతాడు. దానికి వీళ్లు ఈపిసి పిలిచి, ఎందుకంటే ఈపిసిలో వీళ్లకు ఒక క్లాజ్ వుంటుంది. వాళ్లే డిజైన్ చేసుకుంటారు, వాళ్లే మొత్తం త్రవ్వుతారు, వాళ్లే ప్రాజెక్టు కాస్టింగ్ చెబుతారు. ఎంతలో కంప్లీట్ చేస్తారో చెబుతారు. ఆ విధంగా ఈనాడు కాలువలు డిజైన్ చేయడానికి మన దగ్గర రాదా? నామమాత్రం టెక్నాలజీ లేదా మన దగ్గర? కాలువలు డిజైన్ చేయడం, అదే విధంగా లోపల భూమిలో రాయి వుందో, రప్ప వుందో తెలియదు. ఇలాంటి దానికి ఈపిసి పిలుస్తారండీ? ఎవరైనా పిలిచారా? ప్రపంచంలో ఎక్కడైనా ఈపిసిని కాలువలకు పిలిచారండీ? అయ్యా, నువ్వు జలయజ్ఞం ఏమి చేశావు, నువ్వు సరిగా చేయలేదంటే లక్ష్మయ్య గారు చెబుతారు. మొన్న ఒక వార్తాపత్రికలో చూశాము పదివేల కిలోమీటర్ల కాలువలు త్రవ్వాము మేము, ఇంతకంటే ఏమి కావాలి జలయజ్ఞానికి అని. కాలువలు త్రవ్వితే జలయజ్ఞమా? కాలువలు త్రవ్వి, కమీషన్‌లు కొట్టి వేయడం ఇది జలయజ్ఞం కాదు. దానికి మంచిగా, ముద్దుగా పేరు పెట్టి ఈనాడు పెద్ద ఎగ్జిబిషన్ పెడుతున్నారు. మేము కూడా పెడతాము ఎగ్జిబిషన్. ఖచ్చితంగా మీరు ఏ విధంగా ప్రాజెక్టులలో ఎన్ని, ఏయే ప్రాజెక్టులలో ఎంత డబ్బు తిన్నారో?

మ. 12.10

ఒక్క ప్రాజెక్ట్‌కి కూడా ఒరిజినల్ కాంట్రాక్టర్ లేడు. ఒరిజినల్ కాంట్రాక్టర్, హైదరాబాద్‌లో అమ్మేసుకుంటున్నారు. వాళ్లు సబ్ కాంట్రాక్ట్‌కి ఇవ్వడం, వాళ్లు ఇంకొక కాంట్రాక్టర్‌కి ఇవ్వడం ఇలా జరుగుతోంది.

ప్రాజెక్టుల దగ్గర ప్రొక్లైన్స్, టిప్పర్స్ పెడుతున్న వ్యక్తులు వేరే ఉన్నారు. ఆ విధంగా ఎవరి పర్సెంటేజ్ వాళ్లు కొట్టేసి, మీ పెర్సెంటేజ్ మీకు పంపిస్తున్నారు. మరేమో జోల కొడుతున్నారు. వాళ్లకి ఎప్పుడు బిల్లులు ఇవ్వాలి, ఏ విధంగా బిల్లులు ఇవ్వాలి, ఎవరి పర్సెంటేజ్ ఎప్పుడు రిలీజ్ చెయ్యాలి అని మీరు ఈ కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రాజెక్టుల నాణ్యత ఏ విధంగా ఉంది, ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటని మీరు ఎప్పుడైనా ఆలోచన చేశారా?

అధ్యక్షా, మనకున్న జీవనదులలో కృష్ణా, గోదావరి ముఖ్యమైనవి. పెన్నా దగ్గర ప్రాజెక్టులకు అవకాశం లేదు. కృష్ణా వాటర్ కేటాయింపు అయిపోయింది. మనకు అవార్డ్స్ వచ్చాయి. ఆ అవార్డ్స్ ప్రకారం మనం కేటాయింపులు చేసుకున్నాము. మనకి ఇంక మిగిలింది సర్‌ప్లస్ వాటర్ మాత్రమే. మనకు నికర జలాలు లేవు. గోదావరిలో 1480 టి.యం.సిల నీరు అందుబాటులో ఉంది, 750 టి.యం.సిల నీళ్ల కంటే ఎక్కువ వాడుకోలేకపోతున్నాము. మిగతా నీరు సముద్రం పాలయ్యింది. కనుక, గోదావరి పైన ప్రాజెక్టులు కట్టవలసిన అవసరం ఉంది. మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక అథారిటీ క్రియేట్ చేసాము. దానికి స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి గారు ఛైర్మన్‌గా ఉన్నారు, మినిస్టర్లు కూడా మెంబర్స్‌గా ఉన్నారు. గోదావరి పైన ఏ విధంగా ప్రాజెక్టులు చేపడితే బాగుంటుందో సమగ్రమైన ప్రణాళికను తయారుచేసి, కేటాయింపులు కూడా ఈ విధంగా ఉంటే బాగుంటుందని, ఆ విధంగా చేసాము. ఈనాడు ఇష్టానుసారంగా ప్రాజెక్టులు చేపడుతున్నారు. ముఖ్యమంత్రి గారు అడ్డుగోలుగా పోతిరెడ్డి పాడు ప్రాజెక్ట్‌ను స్టార్ట్ చేశారు. నల్గొండ, ఖమ్మం, గుంటూరు, కృష్ణ, ప్రకాశం, వెస్ట్ గోదావరి జిల్లాలకు తరతరాలుగా వస్తున్న సాగర్ ఆయకట్టు ఏమైపోయినా వాళ్లకు అవసరం లేదు. నికర జలాలు, వరద జలాలను కొత్త వాదన తీసుకొచ్చి ఉన్న జలాలను మలుపుకుపోవడానికి రాత్రి, పగలు కష్టపడుతున్నారు. పులివెందుల ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఎకరానికి నీళ్లు ఇస్తామని చెప్పి, పులివెందులలోకి కృష్ణా జలాలను మలుపుకుపోయే దుర్మార్గమైన చర్యలు చేపడుతున్నారు. కృష్ణా నీటిని దోపిడీ చేసే పద్ధతిలో ప్రభుత్వం పనిచేస్తుంది.

అధ్యక్షా, ఇక గోదావరి నది. గోదావరి నది ఎక్కువ తెలంగాణా జిల్లాలలో ఉంది. ఆరు వందల కిలోమీటర్లు తెలంగాణా జిల్లాలలో పారుతుంది. ఎప్పటికైనా నీళ్లు వస్తాయని తెలంగాణాలో చాలా మంది ఎదురుచూస్తున్నారు. ప్రాణహిత గురించి ఇదే హౌస్‌లో చర్చ జరిగింది. ప్రభుత్వం కూడా అంగీకరించింది. మూడు సంవత్సరాలయ్యింది. నీళ్లు వచ్చాయని ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. మీకు ఈ ఆలోచన వచ్చిందా అని మమ్మల్ని దబాయిస్తారే, ఇంతవరకూ అక్కడ తట్టెడు మట్టిపేశారా? నీళ్లు వచ్చాయని ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు, ఇది మోసం కాదా? రెండు సంవత్సరాల క్రితం మేము పాదయాత్రలు చెస్తుంటే, మేజర్ ఇరిగేషన్ మంత్రితో సహా నలుగురు మంత్రులు సుత్తి యాత్ర చేశారు. మేమేదో నీళ్లు తెద్దామని ప్రయత్నం చేస్తుంటే, నీళ్లు కావాలని పాద యాత్ర చేస్తున్నారు, నీళ్లు వచ్చేస్తున్నాయని మాట్లాడారు. రెండేళ్లవుతుంది. మీ బడ్జెట్ ఎక్కడికి వెళ్లింది, మీ కేటాయింపులు ఎక్కడకు వెళ్లాయి, మీ పనులు ఎక్కడికి వెళ్లాయని అడుగుతున్నాను. మహారాష్ట్రకు ఒక ఉత్తరం రాసే దిక్కు లేదు. ఎక్కడ హెడ్ వర్క్స్ జరుగుతున్నాయో కూడా తెలియడం లేదు. కాలువలకు మాత్రం టెండర్లు పిలుస్తామని చెబుతున్నారు.

అధ్యక్షా, ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌ను ఎండగొట్టారు. ఇది మీరు చేసిన ఘనకార్యం. చరిత్రలో మీరు మిగిలిపోతారు. ఆ ప్రాజెక్ట్ పరిస్థితి ఏమిటి? దాని యొక్క కెపాసిటీ తగ్గి ఇప్పుడు 80 టి.యం.సిలకు వచ్చింది. దానికి సంబంధించి, 83 టి.యం.సిల కంటే ఎక్కువ లేదని నేను మొన్న లేటెస్ట్‌గా ఒక న్యూస్ చదివాను. కెపాసిటీ రోజు రోజుకీ తగ్గిపోతుంది. అది సరిపోదన్నట్లు బాబ్లి ప్రాజెక్ట్ అదే విధంగా ఇంకా 11 ప్రాజెక్టులు

కడుతున్నారు. బాబ్లి ప్రాజెక్ట్ పనులు ఆపమని మేము ధర్నా చేసాము. మా మీద లాఠీ ఛార్జ్ చేసారు, జైళ్లకు పంపించారు. కేంద్రంలో మీ ప్రభుత్వం ఉంది. ముఖ్యమంత్రి గారు ఏమి చేశారని అడుగుతున్నాను. కొత్తగా ప్రాజెక్టులు కట్టి మీరు వెలగబెట్టింది ఏమీ లేదు. తెలంగాణా ప్రాంతంలో ఉన్న ప్రాజెక్ట్‌ను ఎండగొట్టే పరిస్థితి తెచ్చారు. ఇది చేతకాని ప్రభుత్వం కాదా? బాబ్లి ప్రాజెక్ట్ గురించి ఆ రోజు ఒక లాయర్ నాకు పర్సనల్‌గా వచ్చి చెప్పారు. సార్, ఈ ప్రభుత్వం ముంచెయ్యబోతుంది, సుప్రీంకోర్టులో సరైన వాదన చెయ్యడం లేదని అన్నారు. అదే పోలవరం ప్రాజెక్ట్, పోతిరెడ్డిపాడు ప్రాజెక్ట్ కోసం అధికారులు విమానాలలో వెళ్లారే! బాబ్లికి సంబంధించినంతవరకూ సరైన సమాచారం ఇవ్వలేదు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది. ఇంత ఉద్యమం నడిచినా కనీసం సక్రమమైన ఇన్‌ఫర్మేషన్ ఇవ్వలేదు. మనం నష్టపరిహారం చెల్లించిన ప్రాంతంలో తీసుకొచ్చి వాళ్లు కడుతున్నారు. గుడ్డివాడిని తీసుకొచ్చి చూపించినా చెబుతాడు. బ్యాక్‌వాటర్ దగ్గర కడతారా? బ్యాక్‌వాటర్‌ని లిఫ్ట్ చేసుకోడానికి ప్లాన్ చేస్తున్నారు, ఆ డిజైన్ అట్లా ఉందని మేము చాలా చెప్పాము. ఆల్ పార్టీ డెలిగేషన్‌తో ప్రధానమంత్రి దగ్గరకు వెళ్లి ఎక్స్‌ప్లెయిన్ చేస్తే ఇంతవరకూ ఉలుకూ, పలుకూ లేదు. పైగా ప్రధానమంత్రి గారు మా నాయకుడిని, మమ్మల్ని, మీరు రాజకీయం చేస్తున్నారు, ఆ విధంగా చెయ్యకండని అన్నారు. మాకు చాలా బాధ అనిపించింది. రాత్రికి రాత్రి ఫ్లడ్ లైట్స్ పెట్టుకొని వందల టిప్పర్లు పనిచేస్తున్నాయి. ఫోటోగ్రాఫర్స్ వెళ్లి ఫోటోలు తీద్దామనుకుంటే తరుముతున్నారు. బాబ్లి పనులు ఆ విధంగా ఉన్నాయి.

అధ్యక్షా, దానిని ఎగ్జాంపుల్‌గా తీసుకొని, 11 ప్రాజెక్టులు స్టార్ట్ చేశారు. తరువాత పరిస్థితి ఏ విధంగా ఉంటుందో మీరు వివరణ ఇవ్వాలి. మహానుభావులు చాలా మంది ఉన్నారు. తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన మంత్రులు చాలా మంది ఉన్నారు ఏ విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఉందో చెప్పమనండి. వారు ఫీల్డ్‌కి వెళ్తే పరిస్థితి తెలుస్తుంది.

(అంతరాయం)

I am not feeling well. హెల్త్ నాకు సహకరించడం లేదు. రెండు, మూడు రోజుల నుండి యాంటిబయోటిక్స్ వేసుకుంటున్నాను. అమ్మగారు టైం ఇస్తే మీరు చేసిన పాపాల చిట్టా విప్పడం మొదలుపెడతాను. సాయంకాలం వరకూ టైం ఉంటే, మీరు చేసిన వాటి గురించి చెప్పి, ఉతికి ఆరేస్తా ! ఎన్ని చేస్తున్నారు నాయనా మీరు ? ఒక వైపు మూసి వేస్తే, ఇంకొక వైపు తెరుస్తారు. వంద కోట్ల రూపాయల కుంభకోణం అని అంటారు. కుంభకోణం సంగతి తియ్యగానే, తెల్లారేసరిగి అన్నీ తయారుచేసుకుంటారు. అది వెయ్యి కోట్ల రూపాయల కుంభకోణం అని మళ్లీ వస్తుంది. తరువాతఅయిదు వేల కోట్లు అంటారు. ఇందాక ఎం.ఎల్.ఏ గారు బ్రహ్మాండమైన వర్డ్ అన్నారు. మనోవేగంతో అవినీతి పరిగెడుతుందని కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ వెంకటర్‌రెడ్డి గారు అన్నారు. చాలా మంది చాలా విషయాలు మాట్లాడారు. ఆ విధంగా మీ వేగాన్ని ఎవరు తట్టుకోగలరు? దేశంలో ఉన్నటువంటి అన్ని విజిలెన్స్ కమీషన్లు వెంబడి పడినా దొరకనంత స్పీడ్‌గా వెళ్లిపోతున్నారు మీరు. విజిలెన్స్ కమీషనర్ గారు, మీరు పరిపాలనలోకి వచ్చిన తరువాత నేను వస్తాను అని అన్నారు. మీ స్పీడ్‌ను తట్టుకోడానికి, మిమ్మల్ని కంట్రోల్ చెయ్యడానికి ఎన్ని వ్యవస్థలు కావాలో నాకు అర్థం కావడం లేదు.

అధ్యక్షా, ప్రాజెక్ట్ డిజైనింగ్ ఏ విధంగా ఉంటుందంటే, కమీషన్లు ఏ విధంగా వస్తే, డిజైన్ అట్లా మారిపోతుంది. దేవాదుల ప్రాజెక్ట్ దగ్గర టన్నల్ తవ్వాలని నిపుణులు చెప్పారు. 80 పర్సెంటేజ్ ఆఫ్ ది ఎక్స్‌పెండీచర్ లిఫ్ట్‌లలో పైప్ లైన్‌కి అవుతుంది. కొన్ని టన్నల్స్ ప్రపోజ్ చేస్తే, లేదు లేదూ మాకు ఇదే రా వాలి

అంటారు. ఎందులో కమీషన్ ఎక్కువ దొరికితే దాని ప్రకారంగా వెళ్తున్నారు. కమీషన్లు ఎక్కువ వస్తే డిజైన్ మారిపోతుంది. బోటీ కోసం యాటను కోస్తారని తెలంగాణాలో ఒక సామెత ఉంది.
మ.12-20

ఆ విధంగా భూస్వాముల ఇంట్లో ఏదైనా శుభ కార్యం జరిగినా, వారికి తినాలనిపించినా బాధ మాత్రం పేదవాడికి కలుగుతుంది. వారింటిలో శుభకార్యంకోసం పేదవాడి గొర్రెను తీసుకొని వెళ్లి భూస్వామికి ఇవ్వాలి. అలాంటి ఫ్యూడల్ వ్యవస్థ ఈ ప్రాంతంలో కొనసాగింది. ఆ భూస్వామికి లివర్ తినాలనిపిస్తే గొర్రెను తెప్పించుకొని తింటారు. మిగతాది వృథా అయినా, ఏమైనా వారికి ఫర్వాలేదు. ఏది ఏమైనా గానీ, ఏ డిజైన్ అయినా గానీ, నాకు కమీషన్ వస్తుంది కాబట్టి, అందులోనూ, ఈపీసీ విధానం కాబట్టి మీరు మీకు కావలసిన డిజైన్ చేసుకోమని ఇప్పటి ప్రభుత్వం చెబుతుంది. అందుకు కాంట్రాక్టర్లు వారిష్టం వచ్చినట్లుగా వారు డిజైన్లు మార్చుకుంటున్నారు. వారు ఆ విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో సాగునీరు ఇవ్వాలనే ఉద్దేశం వీరికి లేదు.

ఒక్కొక్క ప్రాజెక్టులో అంచనాలు పెంచుకుంటూ పోయారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు అంచనాల పెంపు గురించి ఇదే సభలో 17 రోజులపాటు చర్చ జరిగింది. ప్రతి ఒక్క దానికి సంబంధించి టెలిఫోన్ల మీద మాట్లాడుకుని రాత్రికి రాత్రి అంచనాలు మార్చి సుమారు నాలుగు వందల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ బొక్కసానికి గండికొట్టి జేబులు నింపుకున్నారనే విషయాలు మేం మీ ముందు ఉంచాం. మేం అనని మాటను మాకు ఆపాదించి ఆ సమస్యనుంచి బయటికి వెళ్లారు. కానీ ఈ రోజు ఏమైనది? లోకాయుక్త అదే విషయాన్ని తప్పు పట్టింది. లోకాయుక్త రిపోర్టు కూడా ఇచ్చింది.

( శ్రీ బి.వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ ఒక విషయం చెబుతుంటారు. మేం అనేక విచారణలు వేసుకున్నాం, మేం ఏ తప్పూ చేయలేదు కాబట్టి మాకు ఆ ధైర్యం ఉంది అని చెపుతున్నారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఈ పెంపు విషయంలో కారకులమీద చర్యలు తీసుకోండి. పెద్దలు శ్రీ రోశయ్యగారు కూడా సభలో ఉన్నారు కావున లోకాయుక్త రిపోర్టు శాసనసభలో పెట్టండని కోరుతున్నాను. ఏదైనా difference వస్తే లోకాయుక్త రిపోర్టు శాసనసభ ముందు ఉంచుతారు కదా. కావున శాసనసభా వ్యవహారాల మంత్రిగారైన మీకు నమస్కారాలు చేసి చెబుతున్నాను. లోకాయుక్త రిపోర్టు శాసనసభకు సమర్పించండి. ఎప్పుడు సభకు సమర్పిస్తారో చెప్పాలని మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను. ఇంకొక వైపు కాగ్ రిపోర్టులో కూడా స్పష్టంగా చెప్పారు. రాత్రికి రాత్రి అంచనాలు మార్చి 359 కోట్ల రూపాయలు కొట్టేశారని, తినేశారని చెప్పింది. ఇంతకు ముందు లోకాయుక్త కూడా ఇదే విషయాన్ని చెప్పింది. లోకాయుక్త చెప్పిన విషయాన్ని మనమందరం విన్నాం.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డిః అధ్యక్షా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా ప్రతిపక్షాలకు చెందిన సభ్యులే ఉన్నారు. అందులో కూడా స్క్రూటినీ జరుగుతుంది. అలాగే కాగ్ రిపోర్టు ప్రతి సంవత్సరం వస్తుంది. చాలా ప్రాజెక్టుల గురించి కాగ్ రిపోర్టు ఇచ్చింది. నాలుగు వందల కోట్ల రూపాయల బడ్జెట్‌లో మొదలైన శ్రీశైలం విద్యుదుత్పత్తి కేంద్రం మూడు వేల కోట్ల రూపాయలకు చేరింది. దానిలో వెయ్యి కోట్ల రూపాయలపైన నష్టం జరిగిందని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమని చెప్పారు. కావాలంటే కాగ్ రిపోర్టుపైన ఒక రోజు చర్చిద్దాం. మీ ప్రభుత్వ

హయాంలో ప్రజలకు, ప్రభుత్వానికి ఎంత నష్టం జరిగిందీ, ఈ మూడు సంవత్సరాలలో ఎంత నష్టం జరిగిందీ, కాగ్ రిపోర్టులో ఏమున్నాయో చర్చిద్దాం. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా వారి పార్టీకి చెందినవారే ఉన్నారు. వాటిపైన చర్చించడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్‌: అధ్యక్షా, పీఏసీ ఛైర్మన్ మరియు సభ్యులు ఈ సభలోనే ఉన్నారు. కాగ్ రిపోర్టుపైన, లోకాయుక్త రిపోర్టుపైన చర్చించే సమయంలో మొత్తం ఫైల్స్ కమిటీ ముందు పెట్టమని అధికారులను ఆదేశిస్తే, ఫైల్స్ అన్నీ లోకాయుక్తలో ఉన్నాయి కాబట్టి తరువాత కమిటీ ముందు ఉంచుతామని చెప్పారు. ఎప్పటికి రావచ్చు అంటే, నెలకు లేదా రెండు నెలలకు రావచ్చు అని చెప్పారు. ఇప్పటికి లోకాయుక్త విచారణ పూర్తి అయింది. మంత్రులతో సహా లోకాయుక్త ముందు బోనులో నిలబడినందుకు ఈ ప్రభుత్వానికి సిగ్గు ఉండాలి. బొక్కిన నాలుగు వందల కోట్ల రూపాయలు ఎక్కడ పెట్టారో చెప్పండి. అయినా కానీ, మీరు సిగ్గు విడిచి మాట్లాడుతున్నారు. ఇప్పుడు సభలో ఆర్థిక శాఖామంత్రి రోశయ్యగారు ఉన్నారు కాబట్టి వారైనా సమాధానం చెప్పాలి.

(శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని స్పీకర్ స్థానాన్ని అభ్యర్థించసాగారు)

Let me complete.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, స్టాంపుల కుంభకోణంలో మీ మంత్రులు జైలులో మూడు సంవత్సరాలు ఉండి వస్తే, మీరా మాట్లాడేది? కోర్టులో శిక్ష పడినవారు ఇక్కడ కూర్చుని ఉన్నారు. కాగ్‌పై, అవినీతిపై మీ పార్టీకి అసలు మాట్లాడే అర్హత లేదు. కాగ్ చేసిన అబ్జర్వేషన్‌కు మీరిలా మాట్లాడతారా? వారి అభిప్రాయం తెలుసుకోవడానికి పంపిస్తే పొరపాటా? మీకు మంత్రిగా చాలా అనుభవముంది. మీరిలా మాట్లాడకూడదు. ఇటువంటి చీప్ పబ్లిసిటీ కోసం మాట్లాడడం మంచిది కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ నాగం జనార్ధనరెడ్డికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

శ్రీ నాగం జనార్ధనరెడ్డి: అధ్యక్షా, శ్రీ కిరణ్‌కుమార్‌రెడ్డిగారు మాట్లాడుతూ కాగ్ వట్టిగా, ఆషామాషీగా రిపోర్టు ఇచ్చినట్లు మాట్లాడుతున్నారు. సభలో ఆర్థికశాఖామంత్రి శ్రీ రోశయ్యగారు ఉన్నారు. వారికి ఈ విషయాల గురించి పూర్తిగా తెలుసు. మొత్తం రికార్డు పరిశీలించిన తర్వాతనే, నిర్ధారణ చేసుకున్న తర్వాత 359 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేందుకు అంచనాలు పెంచారని కాగ్ రిపోర్టు స్పష్టంగా చెప్పింది. అదే విధంగా లోకాయుక్త కూడా స్పష్టమైన సాక్ష్యాలతో సహా ఎక్కడెక్కడ అవినీతి జరిగిందో, అంచనాలు ఎలా పెంచారో, రిపోర్టు తయారుచేసి ప్రభుత్వానికి అందజేస్తే, హైకోర్టు ఆదేశాలిచ్చిన తర్వాత కూడా ఈ ప్రభుత్వం తెప్పించుకొనడానికి ఎందుకు ప్రయత్నం చేయడంలేదు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉందా? లోకాయుక్త తేల్చిన తరువాత కూడా ఆ రిపోర్టు బయటకు రాకుండా అడ్డుపడిన మీరు, సీతాపతిరావు లాంటి అధికారులను వెనుకేసుకొస్తున్న మీరు ఇలా మాట్లాడతారా? కావున ఈ విషయంలో దయచేసి రోశయ్యగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్‌: మేం అన్ని ఫైళ్లు కూడా సభలో పెట్లమని అడిగాం, కానీ మీరు సభలో పెట్టలేదు. లోకాయుక్త విచారణ పూర్తి అయింది. లోకాయుక్త రిపోర్టు బయటకు రాకుండా మీ ప్రభుత్వానికి నీటిపారుదల సలహాదారుగా పనిచేసిన సీతాపతిరావు కోర్టుకు వెళ్లారు. Nothing doing. మీరు కాంపెటెంట్ అథారిటీకి ఆ

రిపోర్టును ఫార్వర్డ్ చేయండని హైకోర్టు చెప్పింది. ఆ జడ్జిమెంట్ ప్రతి కావాలంటే మీరు కోర్టునుంచి తెప్పించుకోండి.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతున్నప్పుడు అడ్డం రావడం ఇష్టంలేక అన్నీ వింటున్నాను. వారు చెప్పినవాటిలో ఏ ఏ ప్రశ్నలకు సమాధానం చెప్పాలో తగిన సమయంలో గౌరవ స్పీకర్ సమయమిచ్చినపుడు మాట్లాడతాను. అప్పుడు చెబుతాను. మధ్యలో జనార్థనరెడ్డిగారు కల్పించుకొని బేసిక్‌గా ఒక సమస్య గురించి రోశయ్యగారు చెప్పాలని కోరారు. దేవేందర్‌గౌడ్‌గారు అంగీకరిస్తే నేను సమాధానం చెబుతాను. లేదు, రామయణంలో పిడకల వేట అవుతుంది అనుకుంటే మీ ప్రశ్నలను కొనసాగించండి. తరువాత సమయం వచ్చినపుడు చెబుతాను.

(శ్రీ నాగం జనార్థనరెడ్డిగారు పిడకలు కావాలని అన్నారు)

దేవేందర్‌గౌడ్‌గారూ, మీరు చెప్పండి. జనార్థనరెడ్డిగారు పిడకలు కావాలంటున్నారు. మీకు ఏమి కావాలో మీరు చెప్పండి.

( రోశయ్యగారు పారిపోతున్నారు అని శ్రీ నాగం జనార్థనరెడ్డిగారు అన్నారు)

అధ్యక్షా, ఇది సభా, లేక బజారో నాకు అర్థం కావడరలేదు. నేను పారిపోతున్నానా?

శ్రీ నాగం జనార్థనరెడ్డి: మీరు సమాధానం చెప్పడంలేదు. నిరూపించలేకపోతే నేను రాజీనామా చేస్తా.

శ్రీ కె.రోశయ్య: ఇలాంటి తురుపు మాటలు మాట్లాడి, నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడి ఆవిధంగా గౌరవం తెచ్చుకున్నారు. దేవేందర్‌గారు ప్రధాన వక్తగా నన్ను చెప్పమని అడిగారు. ఎవరి తప్పు బయటికి వస్తే వారు శిక్షకు వెళతారు. దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతున్నప్పుడు అడ్డం రావడం ఇష్టంలేదని చెప్పాను. బహుశా, వారు కూడా అంగీకరించారని అనుకుంటున్నాను. కాగ్ అనేది ముఖ్యంగా మనం పెట్టే ఖర్చును ఆడిట్ చేసే సంస్థ. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. వారికి సుప్రీంకోర్టు జడ్జి హోదా ఉంటుంది. వారి ప్రతినిధిగా ప్రతి రాష్ట్రంలో అకౌంటెంట్ జనరల్ ఉంటారు. వారు సాలీనా జరిగే అకౌంట్స్‌ను పరిశీలన చేస్తారు. అయితే, దానిలో ఏమి వస్తుందంటే, అలా పరిశీలించే సమయంలో వారికి ఎక్కడైనా సందేహం వస్తే, సంబంధిత శాఖాధిపతిని ముందు అడుగుతారు. ఈ ఖర్చు గురించి మాకు సందేహం ఉంది, మీరేమి చెబుతారని అడుగుతారు.

మ.12.30

వారు బహుశా subject to correction వారం రోజులలోపు జవాబు చెప్పాలి. వారు జవాబు చెప్పకపోతే then the Accountant General will write to the Secretary concerned. ఆయనకు 6 వారాల టైము ఉన్నట్టుంది. ఆరు వారాల లోపల ఆయన సమాధానం చెప్పాలి. సమాధానం సముచితంగా, తృప్తికరంగా లేకపోయినా, నిర్ణీత సమయంలో రిపోర్టు రాకపోయినా అది కాగ్ లో ఒక కామెంట్ అవుతుంది. ఆ కామెంట్లన్నీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తనిఖీ చేస్తుంది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి సహజంగా ప్రతిపక్ష సభ్యులు ఛైర్మన్‌గా ఉండే సాంప్రదాయం ఉంది. ప్రస్తుతం శ్రీ యనమల రామకృష్ణుడు గారు దానికి ఛైర్మన్‌గా ఉన్నట్లున్నారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీని పెట్టుకొన్నది ఎందుకంటే కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన

నివేదికలోని అంశాలన్నీ కమిటీలోని సభ్యులు కూర్చొని అకౌంటెంట్ జనరల్‌ను ఒక ప్రక్కన, డిపార్టుమెంటల్ అధికారులను ఒక ప్రక్కన కుర్చోబెట్టి డిబేట్ చేసి దాంట్లో లోతుగా చూడవలసింది ఉంది అనుకుంటే, సంబంధిత అంశాలను శాసనసభ ముందు వారు పెట్టాలి. మా పరిశీలనలో ఇది తప్పు అని తేలింది అని శాసనసభ ముందు చెప్పాలి. తరువాత శాసనసభ చర్య తీసుకోవాలి. ఇదీ మొత్తం జరిగే విధానం. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికల్లో ప్రస్తుత అంశాలే కాదు, పూర్వ అంశాలను కూడా తీసుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి, లేవని కాదు వాటిని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఎలా ముగించింది అనేది తరువాత విషయం, తుది నిర్ణయం తీసుకోవాలసింది మాత్రం శాసనసభ. శాసనసభ ఎలాంటి చర్య అయినా తీసుకోవచ్చు.

నేను ఒక విషయం మనవి చేస్తున్నాను, జనార్థన్‌రెడ్డి గారు కాగ్‌లో ఉన్న ఒక అంశాన్ని లేవనెత్తి, సభ దృష్టికి తీసుకు రావడం వరకు తప్పులేదు. కానీ వారు వాడే భాష గౌరవప్రదంగా ఉండదు. నేను ఎందుకు చెబుతున్నానంటే మాట మాట్లాడితే "పారిపోతున్నాడు" అంటున్నారు, ఎక్కడకు పారిపోతున్నాను, పొద్దున్నే వచ్చి సభ నడవనీయకుండా ఎవరెటు పోతున్నారో తెలుసు, నేను పారిపోతున్నాను అంటే ఎలా? ఇది గౌరవం కాదు. దేవేందర్‌గౌడ్ గారిని ప్రసంగం కొనసాగించమని కోరుతున్నాను. మీరు సూచించిన అంశాలను.........

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ నాగం జనార్థన్ రెడ్డి చే సభకు అంతరాయం)

జనార్థన్‌రెడ్డి గారూ, నేను మిమ్మల్ని మాట్లాడమని కోరలేదు, మీరు నన్ను మాట్లాడమని కోరారు. నేను మాట్లాడాను. మీరు రిక్వెస్ట్ చేయడం వలన నేను మాట్లాడాను. కానీ నేను మిమ్మల్ని మాట్లాడమని కోరడం లేదు. మీరు మాట్లాడవద్దని కోరుతున్నాను.

శ్రీ నాగం జనార్థన్ రెడ్డి : సార్, నేను ఒక్క నిముషం మాట్లాడతాను. రోశయ్య గారి మాటలకు నేను పర్సనల్‌గా ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవాలి, పాయింట్ ఆఫ్ ఆర్డర్ ప్రకారమన్నా అవకాశం ఇవ్వండి, నేను రోశయ్య గారి మాటలకు ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవాలి.

ఛైర్మన్ : జనార్థన్‌రెడ్డి గారూ, మీకు నేను మాట్లాడటానికి అవకాశం ఇచ్చాను, మీరు మాట్లాడారు, అయిపోయింది. దయచేసి కూర్చోండి. I am sorry, please sit down. మీ డిప్యూటీ లీడర్ మాట్లాడతారు,కూర్చోండి.

(శ్రీ నాగం జనార్థన్‌రెడ్డి చే సభకు అంతరాయం)

మీరు మాట్లాడారు, అయిపోయింది, దయచేసి కూర్చోండి. దేవేందర్‌గౌడ్ గారూ, మాట్లాడండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

దయచేసి కూర్చోండి. దేవేందర్‌గౌడ్ గారూ, మీరు మాట్లాడండి. జనార్థన్‌రెడ్డి గారూ, మీరు సీనియర్ సభ్యులు అయి ఉండి మీరు కూడా ఇలా ప్రవర్తిస్తే ఎలాగ, దయచేసి కూర్చోండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ : సార్, ఆర్థిక మంత్రి గారు చాలా అనుభవశాలి, అనేక పదవులు నిర్వహించారు. వారు అనేక సార్లు బడ్జెట్ పెట్టారు, బహుశా రాష్ట్ర చరిత్రలో 13 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన వ్యక్తిగా ఆయన రికార్డు ఎవరు అధిగమిస్తారో కాలమే నిర్ణయిస్తుంది, అంత పెద్ద రికార్డును ఆయన చేసారు. కాకపోతే 13 అంకెతో ముగిస్తున్నారన్న బాధ ఒక్కటే. ఆయన అంత అనుభవం ఉన్న వ్యక్తి, ఆయనంత అనుభవం నాకు లేదు,

నాకు తెలియక ఒక విషయం అడుగుతున్నాను, ఒక ప్రాజెక్ట్ పైన ఇదే శాసన సభలో 17 రోజుల పాటు చర్చించడం జరిగింది. మేము డాక్యుమెంట్లు కూడా ఇచ్చాము, రకరకాలైన అభియోగాలు కూడా వచ్చాయి. స్పీకర్ గారి దగ్గర రికార్డులు పెట్టమని చెప్పాము కానీ పెట్టలేదు. అంతిమంగా కాగ్ రిపోర్టును లోకాయుక్త సూమోటాగా స్వీకరించింది. మా పార్టీ తరపున మేము ఎలాంటి కేసు పెట్టలేదు. లోకాయుక్త జరుగుతున్నదంతా చూసి సూమోటాగా కేసు తీసుకుంది. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెబుతున్నారు. ప్రైమాఫేసీ ఎవిడెన్స్ లేకుండా లోకాయుక్త ఎవరినన్నా పిలుస్తుందా? I want to know from Rosaiah garu. ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో లోకాయుక్త నిజానిజాలు తెలుసుకున్న తరువాత, ఆరోపణల్లో నిజం ఉందని వారికి అనుమానం వచ్చిన తరువాతనే పిలుస్తారు. లోకాయుక్తకు ఎన్నో పిటీషన్లు వెళతాయి, ఎన్నో కంప్లైంట్లు పోతాయి, లేదా పేపర్లలో వస్తున్న రోజువారీ అభియోగాలు ఉంటాయి అవన్నీ సూమోటాగా వారు పిలవవచ్చు, పిలిచిన తరువాత విచారణ చేయవచ్చు, ఆ విధంగా పిలిచారా? సూమెటాగా వారు తీసుకొన్న కేసులో ప్రైమా ఫేసీ గా ఉన్న తరువాతనే విచారణ జరుగుతుంది అనే విషయం వారికి తెలియదా? నేను అడిగిన ప్రశ్నకు రోశయ్య గారి నుంచి సరైన సమాధానం రాలేదు. కాగ్ రిపోర్టు వచ్చింది. కాగ్ తన రిపోర్టులో స్పష్టంగా చెప్పింది, ఒక రాజ్యాంగబద్ధమైన వ్యవస్థ లో ఈ విధంగా తప్పులు జరిగినాయి, కాంట్రాక్టర్‌కు ఫేవర్ చేయడానికే మీరు ఇవన్నీ చేసారు అని తన రిపోర్టులో చెప్పింది.

ప్రతిపక్ష సభ్యులుగా మేము అడిగేదేమంటే, ప్రజల సొమ్ము రు.400 కోట్లు తిన్నారని కాగ్ రిపోర్టు ఇచ్చింది, మేము కూడా చెబుతున్నాము. లోకాయుక్తలో విచారణ జరిగింది. ఆ విచారణ తాలూకు రిపోర్టు పెట్టడానికి మీకు అభ్యంతరం ఏమిటి? విచారణ తాలూకు రిపోర్టు తెప్పించగలిగే స్థితిలో మీరున్నారా? లేదా? జరిగిన విచారణ తాలూకు రిపోర్టును వెంటనే సంబంధిత అధికారికి పంపమని లోకాయుక్త మరియు హైకోర్టు చెప్పింది. విచారణలో ఏమి తేలిందో మాకు కూడా తెలీదు. జడ్జిమెంట్‌లో ఏమిచ్చారో తెలీదు, ఆ జడ్జిమెంట్‌ను శాసనసభ ముందు పెడతారా, లేదా? దీనికి సమాధానం ప్రస్తుతం చెప్పకున్నా, జవాబు చెప్పేటప్పుడు ఈ విషయానికి మాత్రం తప్పకుండా ప్రభుత్వం జవాబు చెప్పి తీరాలి. ఇది మీ బాధ్యత. కాగ్ రిపోర్టు లో ఏముందో చెప్పకుండా తప్పించుకుంటున్నారు. మరి లోకాయుక్త రిపోర్టును సభలో ఎందుకు పెట్టరు? సాక్ష్యాలు లేకుండా న్యాయస్థానం తప్పు పట్టదు. ప్రభుత్వం నుంచి ఫైళ్లు తెప్పించుకుంది, అధికార్లను పిలిపించింది, సంబంధిత మంత్రులను పిలిచారు, విచారణ చేసారు, కాబట్టి ఆ రిపోర్టును ప్రభుత్వం తెప్పించుకొని సభలో పెట్టాలని నేను డిమాండే చేస్తున్నాను. ఆరిపోర్టు పెట్టడంలో ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు, ఉండడానికి అవకాశం లేదు. హైకోర్టు నుంచి ఆర్డరు వచ్చి ఇప్పటికి 50 రోజులు అవుతున్నది. లోకాయుక్త మీద నేను మాట్లాడటం బాగుండదు. ఎందుకంటే that is a Constitutional body. 50 రోజులు అవుతున్నది, forthwith రిపోర్టు ఇవ్వమని హైకోర్టు ఆర్డరు ఇస్తే ఇంత వరకు రాకుండా ఎందుకు ఆపుతున్నారో సమాధానం చెప్పాలి. దాంట్లో నూటికి నూరు పాళ్లు రు.400 కోట్లు మీరు, ముఖ్యమంత్రి గారితో సహా అందరి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది కనుకనే ఆ రిపోర్టు బయట పెట్టడం లేదు. ఖచ్చితంగా లోకాయుక్త రిపోర్టును సభలో పెట్టాలి, మిమ్మల్ని కోర్టు ఏ విధంగా దోషులుగా నిలబెట్టిందో ఆ విషయం ప్రజలకందరికీ తెలియజేయాలి. ఆ రిపోర్టు పెట్టమని మేము డిమాండ్ చేస్తున్నాము. ఇది ప్రజల సొమ్ము, మీ సొమ్ము కాదు, ప్రజా సొమ్మును దుర్వినియోగం చేసిన చరిత్ర మీకు ఉన్నది. ఒక కేసులో మీరు పకడ్బందీగా దొరికారు. ఆ కేసు గురించి చెప్పమని నేను అడుగుతున్నాను.

మ. 12.40

డా. కె. రోశయ్య : సార్, వారు ప్రభుత్వం ఒకటిగా వుండి అనడం వేరు. వ్యక్తిగతంగా మీరు నా పేరు అన్నారా? నాకు అర్థమయ్యింది, అట్లా అయ్యింది. Please explain. నేను ఏదో లోకాయుక్తలోనో, దేంట్లోనో నేను కూడా వున్నాను అని నాగురించి అన్నారా? లేక జనరల్‌గా గవర్నమెంట్‌ను గురించి అన్నారా?

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్ మిమ్మల్ని అనలేదు సార్.

(నిన్ను కాదయ్యా అడుగుతోంది, వారిని (దేవేందర్ గౌడ్ గారిని) అంటూ శ్రీ కె. రోశయ్య గారు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు డా. నాగం జనార్ధనరెడ్డి గారిని ఉద్దేశించి అన్నారు )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, నేను రోశయ్య గారు ఏదో ఇందులో తప్పు చేసారని చెప్పడం లేదు. నేను ఆ రోజు కూడా చెప్పాను. ఫైనాన్స్ మినిస్టరు గారు తమరికి బాధ్యత లేదా అని బాధ్యత గుర్తు చేసానే తప్ప, మీరేదో దాంట్లో ఇన్‌వాల్వ్ అయ్యారు, అందరి కమిషన్లలో మీకింత కమిషన్ వస్తుందని చెప్పలేదు. With due respect to him, he is the Finance Minister of the State. He is not an accountant. ఖచ్చితంగా అనుమానం వచ్చినపుడు......

(ఈ దశలో కాంగ్రెసు పార్టీ ఛీఫ్ విప్ శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడడానికి ప్రయత్నించారు )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : సార్ మీరు ఎంతసేపు ఈవిధంగా.. మధ్యమధ్యలో వారు మాట్లాడినంత సేపు టైమంతా నోట్ చేసుకుందాము, మళ్లా రెండు గంటలయ్యింది, గంటన్నరయ్యింది అంటే మేము ఒప్పుకోము సార్.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): సార్, పర్సనల్ ఎలిగేషన్స్ చేసినపుడు గవర్నమెంట్ పైన గాని, మంత్రులపైన గాని ఏమి రుజువులు లేకుండా ఎలిగేషన్స్ ఎట్లా చేస్తారు.

(అదే రుజువులు పెట్టండి, లోకాయుక్త రిపోర్టు పెట్టండి అంటూ తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు డా. నాగం జనార్ధనరెడ్డి అన్నారు )

సార్ నేనడిగేది, ఏ.సి.బి. కోర్టు ఐ.ఎం.ఎఫ్.ఎల్. పర్చేజ్‌లో అదనంగా రు. 280 కోట్లు ప్రభుత్వం ఎక్కువ ఇచ్చింది అంటే చంద్రబాబు నాయుడు గారు పోయి కోర్టులో స్టే తెచ్చుకున్నారు, ఏ.సి.బి. కోర్టులో ఎంక్వైరీ కూడా జరగకుండా తెచ్చుకున్నారు. అంటే రు. 280 కోట్లు చంద్రబాబు నాయుడు గారికి ముట్టిందా సార్. అందుకనే మీరు స్టే తెచ్చుకున్నారని చెప్పే దానికేమన్నా వుందా సార్. ఇప్పుడు ఏదన్నా మీరు మాట్లాడేటప్పుడు ఆధారాల్లేకుండా ఎట్లా మాట్లాడుతారు సార్. ఆదాయానికి మించిన ఆస్తుల విషయంలో చంద్రబాబునాయుడు గారు కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్నారు. అంటే డిస్‌ప్రపోర్షనేట్ ఎసెట్స్ వుందని రుజువయ్యిందా, లేకపోతే కోర్టు నుంచి ఆయన స్టే తెచ్చుకున్నారు కాబట్టి రుజువయినట్లా? సంవత్సరానికి రు. 280 కోట్లు ఆయనకు ముట్టిందని చెప్పడానికి ఆధారాలు వున్నాయా? ఏదన్నా మాట్లాడేటప్పుడు రుజువులతో మాట్లాడితే బాగుంటుంది. పాసింగ్ రిమార్క్స్ చేసి ఈ విధంగా ఒకరిపైన ఒకరు ఆరోపణలు చేసుకుంటే మంచిది కాదని నేను సలహా ఇస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : నేను నిరాధారమైన ఆరోపణలు చేయలేదు. ఆ రోజు ప్రొసీడింగ్స్ మీరు తీయండి, 17 రోజుల చర్చ తీద్దాము. మేము ప్రతి మాటకు ఆధారాలతో సహా ఇక్కడ ఫైళ్లు పెట్టాము. ప్రతి కాగితం మేము పెట్టాము. కానీ ఒక డెమోక్రసీలో మనమున్నాం. మీకు మందబలముంది, సంఖ్యా బలముంది కాబట్టి, ఆ రోజు హౌస్‌లోపల ఏదో ఒక్క మాటను మొత్తం తప్పుగా అర్థం వచ్చేటట్లుగా చేసుకుని, సడెన్‌గా ఆ రోజు హౌస్‌ను క్లోజ్ చేసేసి మీరు వెళ్లిపోయినారు కదా. ఆ రోజు అక్కడితో ముగియలేదు కదా. తరువాత కాగ్ వాళ్లకైతే మేము చెప్పలేదు కదా. మా దగ్గర వున్న ఫైళ్లు, మా దగ్గర వున్న కాగితాలు కాగ్ అడగలేదు కదా. ఎక్కడైనా ఆడిటర్ ఏం చేస్తాడు సార్, వున్నటువంటి అకౌంట్స్‌ను తీసుకుని తన యొక్క అభిప్రాయాన్ని చెబుతాడు. సరే, ఆయన అభిప్రాయంపైన చర్చ జరగాలంటున్నారు. నేను కూడా ఒప్పుకుంటాను. ఖచ్చితంగా ఆయన యొక్క అభిప్రాయంపైన చర్చ పెడదాము. చర్చకు తీసుకుందాము. చర్చ పెట్టుకోవచ్చు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : కాంగ్రెస్ పార్టీ ఛీఫ్ విప్‌గా చెబుతున్నాను, ఎన్ని వేల కోట్లు చంద్రబాబు నాయుడు గారి హయాములో వచ్చాయో చెప్పమని చెబుతున్నాను. కావాలంటే డిబేట్ పెట్టమని చెప్పండి.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : కాగ్‌దేమో డిబేటబుల్ ఐటమ్ అంటున్నారు అధ్యక్షా. కాగ్‌ది మనం డిబేట్ చేద్దాము, డిబేటబుల్ అంశమని అంటున్నారు. దానికి కావాలసింది ఏం చేద్దామో అది పెడదాము. ఇకపోతే 3 వస్టేజ్ ఏమిటి, లోకాయుక్త. లోకాయుక్త అనేది కోర్టు. కోర్టు విచారణ జరిపింది, ఫైల్స్ తెప్పించుకున్నారు, ఆఫీసర్లను, మంత్రులను పిలిచారు, కోర్టు విచారణ జరిగింది. ఎన్ని రోజులు జరిగింది అధ్యక్షా. నేననుకుంటాను ఒకటి, ఒకటిన్నర సంవత్సరం పైగా విచారణ జరిగింది. విచారణ జరిగిన తరువాత ప్రభుత్వం కోర్టుకు సహకరించనందుకు మందలించారు. మేము ప్రెస్‌లో చూశాము, మేమేమి అక్కడికి వెళ్లి కూర్చోలేదు. ప్రెస్‌లో కూడా వచ్చింది. అనేక విధాలుగా మందలించి వున్న రిపోర్ట్సు, ఫైల్సు అన్నీ తెప్పించుకుని వాళ్లు ఒక జడ్జిమెంట్ ఇచ్చినారు. With all evidences జడ్జిమెంట్ ఇచ్చినారు. ఇంతలో మీ అడ్వయిజరు కోర్టుకు వెళ్లినాడు. హైకోర్టుకు వెళ్లి ఈ జడ్జిమెంట్‌ను మీరు ఓపెన్ చేయవద్దని చెప్పినాడు. అనేసరికి సీల్డ్ కవరులో ఆవిధంగా పెట్టమని హైకోర్టు వాళ్లు చెప్పినారు. మళ్లీ హైకోర్టు వాళ్లు nothing doing వెంటనే ఒక్క నిమిషం ఆలస్యం చేయకుండా ఆ జడ్జిమెంట్‌ను మీరు వెంటనే కాంపిటెంట్ అథారిటీకి మీరు పంపించండి అని చెప్పారు. ఎందుకంటే ఆ రోజు ఇచ్చిన లోకాయుక్త లేరు, ఇప్పుడు వేరేవాళ్లను తీసుకువచ్చి పెట్టినారు వీళ్లు. జడ్జిమెంట్‌ను వెనువెంటనే దాన్ని ఫార్వర్డ్ చేయమని చెప్పినపుడు, మేము అడుగుతున్నాము అయ్యా ఏం చెప్పింది న్యాయస్థానం, లోకాయుక్త ఏం చెప్పిందో తెలుసుకునేటువంటి అధికారం ప్రజాస్వామ్యంలో మాకు లేదా? అది అడుగుతూ వుంటే, మీరు ఏవో పాతవన్నీ తీసుకువచ్చి రకరకాలుగా మాట్లాడటం బాధ్యత కాదు. మేము రూఢీగా చెప్పిన తరువాత, మాకు జవాబు చెప్పకుండా మీరు ఆ రోజు తప్పించుకున్న తరువాత, కాగ్ రిపోర్టు వాళ్లు మా వాదనను నూటికి నూరు పాళ్లు ధృవీకరించిన తరువాత, ఈ నాడు ఖచ్చితంగా లోకాయుక్త రిపోర్టును గురించి మేము అడగడం పొరపాటా? ఒకసారి రోశయ్య గారు చెప్పాలి. ఒక ముఖ్యమైన ప్రతిపక్షపార్టీగా మేము ఏం తప్పు చేస్తున్నామండి? ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసారా? చేయలేదా? తేల్చడానికి ఒక న్యాయస్థానం ఇచ్చిన రిపోర్టును బయటపెట్టడానికి మీకెందుకండీ భయం. ఎందుకు భయపడుతున్నారో ఆ విషయాన్ని చెప్పమని నేను అడగదలుచుకున్నాను.

అధ్యక్షా, ఇవాళ నీళ్లిస్తున్న సబ్ కాంట్రాక్టర్ల చరిత్ర చూస్తుంటే, నిన్న చూశాము పత్రికలలో వచ్చాయి. ఒక సబ్ కాంట్రాక్టరు, ఎవరో మెగా కృష్ణారెడ్డి అనే సబ్ కాంట్రాక్టరు ఏ మాత్రం అనుభవం లేనటువంటి వ్యక్తిని తీసుకువచ్చారు. ఒకవైపేమో కాంట్రాక్టర్లకు ఎలిజిబిలిటీ క్రైటీరియా పెట్టారు. తద్వారా ఎవరికీ కాంపిటీషన్ రాకుండా కేర్ తీసుకుని, ఈ నాడు ఆ ఎలిజిబిలిటి లేని వ్యక్తులకు సబ్ కాంట్రాక్టులు మీరు ఇస్తున్నారు. ఒకటి కాదు, రెండు కాదు అధ్యక్షా, ఆరు నుంచి ఏడు వేల కోట్ల రూపాయల పనులు, ఏ మాత్రం అనుభవం లేని వ్యక్తికి, కేవలం రు.5 కోట్లో, రు.6 కోట్లో కృష్ణా పైపులైను 3 వ ఫేజ్‌లో, 2 వఫేజ్‌లో పనులు చేసిన అనుభవం వున్నట్లుగా చెబుతున్న వ్యక్తికి, ఏ మాత్రం అనుభవం లేకుండా ఇన్ని వేల కోట్ల రూపాయల పనులు ఎలా ఇస్తారండీ? ఆ మహానుభావుడికి ఇస్తే, మొన్ననే దేవాదుల పైప్‌లైన్ పేలిపోయింది. ఇలాంటి సబ్ కాంట్రాక్టర్లను పెట్టుకుంటూ, ఈ విధమైన కమిషన్లు తీసుకుంటూ, వాళ్లకు ఈ నాడు వేల కోట్ల రూపాయల పనులు ఇచ్చుకుంటూ పోతున్నారు. ఎవరు చేస్తున్నారు, దీని వెనుక ఎవరున్నారు? ఈ సబ్ కాంట్రాక్టరు ముసుగు తీసివేస్తే, అసలు ముసుగు బయటకు వస్తుంది. ఇలాంటి వ్యక్తులు కేవలం ఒక ఉదాహరణగా మాత్రమే చెబుతున్నాను. ఈ విధంగా మీరు కాంట్రాక్టులు ఇచ్చుకుంటూ, మీకు, మీకు సంబంధించిన వ్యక్తులకు వేల కోట్ల రూపాయల పనులు అప్పజెప్పుకుంటూ కోట్ల రూపాయలు కొట్టేసుకుంటున్న ఈ యొక్క యజ్ఞాన్ని అవును ధనయజ్ఞమని ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. అయితే ఇది జలయజ్ఞమా, లేక దుర్మార్గమైన యజ్ఞమా అనే విషయాలకు సంబంధించి ఇది ఏ యజ్ఞమో రేపు ప్రజలు వారు పోయిన తరువాత వాళ్లే చూసుకుంటారు. ఆ విధంగా ఖచ్చితంగా మేము దాన్ని ఎగ్జిబిషన్ పెడతాము. ఇంతవరకు ఎన్ని కెనాల్స్‌లో ఎంతశాతం నీళ్లు వచ్చాయి, ఏఏ ప్రాజెక్టులలో ఎంత నీళ్లు వచ్చాయో, ఫిజికల్‌గా కూడా వెరిఫై చేద్దాము. ఏవిధంగా ప్రజలను మోసము చేసారో ఆ విషయాలన్నీ కూడా ప్రజానీకానికి తెలియజేయాల్సిన అవసరం వున్నది.

అదేవిధంగా అధ్యక్షా, ఈ రోజు మీరు నదీ జలాలపైన, గోదావరి జలాలపైన ఇంకొక విషయం చెబుతున్నారు. ఒక విషయం చెబుతున్నాను, మీరే జవాబు చెప్పాలి అధ్యక్షా. మరి మంత్రిగారిని అడిగి చెబుతారా? లేక మీరే తెలుసుకుంటారా? తెలుసుకోండి. ఈనాడు ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులు కావాలని మేము కొట్లాడుతూవుంటే, ఆ ప్రాజెక్టుల కోసం మేం ఉద్యమాలు చేపడుతుంటే, మీరు దుమ్ముగూడెం ప్రాజెక్టు తీసుకువచ్చి టేల్ పాండ్‌లో నీళ్లు పోసి, 160 టి.ఎం.సి.ల గోదావరి నీటిని మళ్లించడానికి టెండర్లు పిలవబోతున్నారు. మరి దాని సంగతేమిటి? మీరొకవైపు పోతిరెడ్డి పాడు నుంచి వరద జలాలు తీసుకుపోతామని అంటున్నారు. వరద జలాలను తీసుకుపోతాము, ఒక్క చుక్క వరద జలాలను కూడా వదిలిపెట్టమని అంటున్నారు. అప్పుడు, ఆ రోజు జనార్ధనరెడ్డి గారు బ్రతికి వున్నప్పుడు అడిగారు. వరద జలాలకు, నికర జులాలకు వ్యత్యాసం ఏమిటండి నాకు అర్థం కావడం లేదు, దానికో రంగు, దీనికో రంగు వున్నదా అని అడిగారు. మరి ఈనాడు వున్న నికర జలాలు అక్కడ నుంచి తరలించుకుపోకపోతే, మరి 160 టిఎంసిలు తీసుకుపోయి ఎక్కడ పోస్తారు. ఏ ఆయకట్టుకి ఇస్తారు? ఒకసారి ఒక్క టిఎంసి నీటిని వాడుకోవడానికి ప్రాజెక్టును చేపట్టినా, ఆ ప్రాజెక్టు క్రింద ఎక్కడెక్కడ ఏ ఎకరాకు, ఎక్కడ నీరు వస్తుందో చెప్పలేరు. పెద్దలు రత్నాకర్ రావుతో సహా చాలా మంది పెద్దలు వున్నారు, ప్రాజెక్టును చేపట్టినపుడు ప్రాజెక్టు క్రింద ఎక్కడ నీళ్లు ఇవ్వబోతున్నామో, ప్రాజెక్టులో చెప్పరండీ? మీరు 160 ఎకరాల కమాండ్ ఏరియా ద్వారా ఎవరికి నీళ్లిస్తారండి. అల్‌రెడీ ఇంతకుముందు వున్న టువంటి కృష్ణా జిల్లా డెల్టా క్రింద వున్న నీళ్లకా, లేకపోతే ఆ డెల్టా క్రింద వున్న నీటికి ఈ గోదావరి నీళ్లు ఇవ్వదలుచుకుంటే, మరి కృష్ణా నీళ్లు మీరు పోతిరెడ్డి పాడు నుంచి తీసుకుపోవడానికి నీళ్లు రావాలి కదా. ఆ విధంగా స్టెబిలైజ్డ్‌గా వున్న నీళ్లకు రెండు,రెండు ఇస్తారా? ఒకేపంటకు

అక్కడ నీళ్లిస్తారా? లేక ఇక్కడ నీళ్లిస్తారా?. మరి ఆ సంగతి కూడా చెప్పాలి కదా. 160 టిఎంసిల నీరంటే దగ్గరదగ్గరగా, ఎంతలేదనుకున్నా 17, 18 లక్షల ఎకరాలకు నీళ్లను తీసుకువచ్చే ప్రాజెక్టును చేపడుతూ, ఎక్కడ నీళ్లివ్వబోతున్నారో కూడా చెప్పకుండా, అంటే ఆల్‌రెడి కృష్ణా నీళ్లను పోతిరెడ్డిపాడుతో తీసుకుపోతారు మీరు, అక్కడ నుంచి తొలగించిన నీళ్లకు అక్కడేమన్నా గొడవవుతుందని చెప్పి ఇది బూచి చూపెడుతున్నారు.
మ. 12.50

ఈ విధంగా జలయజ్ఞం పేరుతో దోపిడీ చేస్తున్నారు. జలయజ్ఞం రు. 44 కోట్లు అన్నారు, ఈ నాడు అది లక్ష కోట్లకు వచ్చింది. తరువాత లక్షా ముప్పై కోట్లు అంటున్నారు. ఇప్పటికి ఎన్ని కోట్లో బహుశ భగవంతునికి తెలుసు తరువాత కాంట్రాక్టర్లకు తెలుసు.ఎందుకంటే వాళ్లకు ఎంత అవసరమైతే అంత వేసుకోవచ్చు కనుక. కాంట్రాక్టర్లకు రెండువేల కోట్లు అవసరముంటే ప్రభుత్వానికి చెబుతారు రెండువేల కోట్ల ప్రాజెక్టు ఏదైనా వెయ్యమని అప్పుడు దాని డిజైన్ మార్చడమో, లేదా లేని పైపులు తీసుకువచ్చి పెంచడమో, లేదా ఎక్కడైనా కాలువ త్రవ్వించడమో చేసి ఆ రెండు వేలు ఆటోమాటిక్‌గా పెంచివేస్తారు. మొన్న పేపర్‌లో చూసి ఆశ్చర్యపోయాను. మూడు వేల ఐదు వందల కోట్లు పెట్టి సోమశిల ప్రాజెక్టుకు రివర్స్ లో కడప వరకు నీళ్లు తీసుకు వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారని.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ఈ విధంగా ప్రాజెక్టులన్నీ కూడా డబ్బులు కొట్టేయడానికి చేస్తున్న ప్రయత్నాలు తప్ప ప్రజలకు గానీ, రైతాంగానికి గానీ ఏ విధమైన ఉపయోగం కనిపించడం లేదు. ఆకలి మన బలహీనత. ఆకలితో ఉన్నవాడు కడుపు నింపుకోవడానికి తిండి ఎక్కడ దొరికితే అక్కడకు పరిగెత్తుకుని వెడతాడు. నీరు ఈ నాడు భూమికి చాలా అవసరం . నీళ్లు కావాలనే బలమైన కోరిక రైతాంగానికి, ప్రజానీకానికి ఉన్నది. నీళ్లు మనకు అందుబాటులో ఉన్నాయి. కానీ మీరు ప్రజల అవసరాన్ని గుర్తించి ప్రాజెక్టుల ముసుగులో డబ్బులు కొట్టేయడానికి చూస్తున్నారు. ఈ విధమైన దుర్మార్గమైన చర్యలు చేపడుతున్న మీరు చరిత్ర లో ఖచ్చితంగా దోపిడీదారులుగా మిగిలిపోతారని మీకందరకూ తెలియచేస్తున్నాను. మరొక ముఖ్యమైన అంశం సంక్షేమం . మీకు ఈనాడు వనరులు పెరిగాయి. వాటికి కారణాలు ఏమైనా వనరులు వచ్చాయి. లక్షకోట్లకు పైగా వనరులు వచ్చాయి . ఇక చూడండి ఈ యుగం ఎలా మారిపోతోందో అని రోశయ్యగారు అన్నారు. అలా ఐతే మీరు ఇచ్చిన బడ్జెట్‌లో ఎవరికి ముందు కేటాయింపులు ఇవ్వాలి? సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న పేదలకు కేటాయింపులు చేస్తారా? లేదా నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా కోట్ల రూపాయలు కమీషన్లు కొట్టి సొమ్ము చేసుకుంటున్న కాంట్రాక్టర్లకు దోచిపెడతారా? ఏ విధంగా మీ కేటాయింపులు ఉన్నాయో మీరే ఆలోచించండి. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు రెండు మూడు సార్లు స్పెసిఫిక్‌గా చెప్పారు – నా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఏ ఇతర రాష్ట్రాలలోను జరగడం లేదని. కావాలంటే మీరు విమానంలో వెడతారా? బస్సులో వెడతారా?, రైలులో వెడతారా? అన్ని రాష్ట్రాలు తిరిగి చూసి రండి అని సెలవిచ్చారు. నేనెక్కడికీ తిరగవలసిన అవసరం లేదు. ఆర్.బి.ఐ వాళ్లేమీ తప్పుడు లెక్కలు ఇవ్వరు కదా. ఈనాడు వాళ్లిచ్చిన రిపోర్ట్ ప్రకారం percentage of expenditure on social sectors లో ఆంధ్రప్రదేశ్ తొమ్మిదవ స్థానంలో ఉన్నది. ఈ రిపోర్ట్ అంతా ఇప్పుడు సభలో చదవడానికి నాకు టైమ్ సరిపోదు. 1998-99 నుండి తీసుకుంటే ఆ నాడు మా ప్రభుత్వ హయాంలో మేము 40 శాతం కేటాయింపులు పెట్టాము. ఆ విధమైన కేటాయింపులు తీసుకుంటే 2007-08 నాటికి మీరు 36.1 శాతానికి తగ్గించారు. నేను హెల్త్ రంగంలో మీ కంటే ఎక్కువ కోట్లు పెట్టాను కదా ఇంకో చోట ఇన్ని కోట్లు ఇచ్చాను కదా అంటారు, కానీ మాకు కావలసింది కోట్లు కాదు

what is the percentage you are giving? మీకు వచ్చిన నిధులలో మాకు కేటాయించిన నిధులెన్ని? అని అడుగుతున్నాను. ఈ నాడు బీహార్, జార్ఖండ్, కర్నాటక, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళ్ నాడు రాష్ట్రాలకంటే కూడా మన రాష్ట్రం తక్కువ కేటాయింపులు చేసిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాయింట్ అవుట్ చేసింది.

ఛైర్మన్ః తొందరంగా కంప్లీట్ చెయ్యండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అప్పుడే ఎక్కడ సార్. ఇంకా సోషల్ వెల్ఫేర్ కు ఇప్పుడే వచ్చాము. సమాజంలో అనేక రకాల వివక్షతకు గురైన పేద ప్రజల సమస్య ఇప్పుడు మొదలయింది. అప్పుడే కంప్లీట్ చెయ్యమంటే ఎట్లా సార్? ఇంకొక గంట పడుతుంది.

ఛైర్మన్ః కానివ్వండి 2 గంటలు అయిపోయింది. లాస్ట్ 5 నిముషాలు తొందరగా పూర్తి చెయ్యండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః భారత దేశంలో అరవై సంవత్సరాల స్వాతంత్ర్య చరిత్రలో ఇప్పటికీ అత్యంత దయనీయ స్థితిలో ఉన్నటువంటివారు దళితులు. కేంద్రంలో కూడా పరిపాలన చేసినటువంటి మహానుభావులు మీరు. ఈ 40 సంవత్సరాల పాలనలో వారి చేత ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చారు ఐనా వారి పరిస్థితి ఏమైనా మారిందా? రాజ్యాంగ బద్ధంగా జనాభా ప్రాతిపదికన వారి సంక్షేమానికి నిధులు పెంచాలి కదా అదేమైనా పాటిస్తున్నారా? నోడల్ ఏజెన్సీ పెట్టమని అందరూ ఉద్యమాలు చేపడుతూ ఉంటే ఆ నాడు పెడతామన్నారు. నోడల్ ఏజెన్సీ పెట్టాక ఇంత వరకూ ఏమి జరుగుతోంది? ఇప్పుడన్నా కనీసం బడ్జెట్ కేటాయింపులు పెంచాలి కదా? సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో 30, 40 శాతం పెంచామని బ్రహ్మాండంగా మాట్లాడుతున్నారు కానీ ధరలు కూడా బ్రహ్మాండంగా పెరిగాయి. ఈ నాడు టాక్సుల పేరుతో, వ్యాట్ పేరుతో ఇన్‌డైరెక్ట్‌గా ప్రతి సంవత్సరం 22 శాతానికి పైగా గ్రోత్ రేట్ పేరుతో పన్నులు వసూలు చేసుకుంటున్నారు. ఈ నాడు జనాభా ప్రాతిపదికన ఇవ్వాలని, కేటాయింపులు చెయ్యాలని ఉన్నా మీరెందుకు చెయ్యడంలేదు? ఈ నాడు 320 మంది పిల్లలు సరైన తిండి లేకుండా, కనీస వసతులు లేకుండా చనిపోయిన సంగతి వాస్తవం కాదా? ఇదే మాట మేము ఇదివరలో అంటే ప్రభుత్వం స్పందించలేదు. నిరంకుశంగా ఎదురుదాడి చేశారు. మమ్మల్ని అనేక రకాలుగా విమర్శించారు. మేమందరం సంక్షేమ యాత్ర చేపట్టి మహబూబ్ నగర్, నల్గొండ రాష్ట్రాలలో సంక్షేమ వసతి గృహాలలో మేము పడుకొన్నాం . మా నియోజక వర్గంలోనే ఒక్కొక్క హాస్టల్‌ను చూసినట్లైతే కళ్లవెంట నీళ్లు వస్తాయి . మహ బూబ్ నగర్ హాస్టల్‌లో పిల్లలు పొద్దున 4 గంటలకు లేచి ఒకటే నల్లా దగ్గర స్నానాలు చేస్తున్నారు. కొంతమంది పిల్లలైతే నీళ్లు లేక 8 రోజులకు ఒకసారి స్నానం చేస్తున్నారు. మరి ఈ పరిస్థితులు ఇలా ఉంటే వచ్చిన నిధులు ఏంచేస్తున్నారండీ? ఎవరికి పంచి పెట్టడానికి ఈ లక్ష కోట్లు?

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః మీరు పరిపాలనలో ఉన్న 10 సంవత్సరాలు ఏం చేశారు?

ఛైర్మన్ః లాస్ట్ 2 నిముషాలు. తొందరగా కంప్లీట్ చెయ్యండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, హాస్టల్స్ లో పరిస్థితి దారుణంగా ఉందని చెపితే ఆ రోజు జరిగిన డిబేటులో స్పీకరు గారి డైరెక్షన్ల మేరకు కొందరు వెళ్లి పడుకుంటామని చెప్పారు, ఆ విధంగా పడుకున్నారు. We are all very grateful to him.

మ.1.00

ఈ ప్రభుత్వం మొండి ప్రభుత్వం, గుడ్డి ప్రభుత్వం, ఏది పట్టదు, ఫ్యూడల్ ప్రభుత్వం ఇది ,ఆలోచన కూడా వుండదు, పేదలకు సాయంచేద్దామని ఆలోచన వీళ్లకు వుండదు. మా పార్టీ తరుపున మేము అందరం కూడా చలికి పిల్లలు అందరు బాధ పడుతావుంటే ఎన్‌టిఆర్ ట్రస్టు తరుపున 3 లక్షల దుప్పట్లు అన్ని హాస్టల్సులో పంచినాము. మేము పంచుతావుంటే అనేక రకాలుగా మాట్లాడారు, మాట్లాడితే మాట్లాడారు మేము చేయల్చుకున్న దగ్గర చేశాము. It is a token protest as well as the reminding responsibility to the Government. మళ్లీ మాట్లాడుతున్నారు ఒకటో తారీఖునుంచి పోతామని చెబుతూవున్నారు, సంతోషమే పొండి. అధికారంలో ఉన్న వాళ్లు వెళ్లడం చాలా అవసరం . వాస్తవాలు అన్నా కనీసం తెలుసుకొనే అవకాశం వుంటుంది. మీరు వెళుతున్నారు అంటే అధికారులు అన్నా పని చేస్తారు. ఎన్నికల సంవత్సరం కాబట్టి ఎక్కువ బడ్జెటు పెడతారని, మళ్లీ అధికారంలోకి వస్తామని ఉవ్విళ్లూరుతున్నారు. కనీసం కేటాయింపులు పెంచుతారని అనుకుంటే, కేటాయింపులు పెంచలేదు. మసిపూసి మారేడుకాయ చేసినట్టుగా మనకు పెరిగిన ధరలకు అనుగుణంగా వరల్డు హెల్త్ ఆర్గనైజేషన్ చెబుతుంది ఎదుగుతున్న పిల్లవాడికి ఖచ్చితంగా 2600 కాలరీస్ కావాలని చెబుతూవుంటే వెయ్యి కాలరీస్ సరిగా ఇవ్వడం లే దు. మీ నాణ్యత ఈ విధంగా వుంది. కనుక దీనిపైన మేము వారిని కోరాము మీరు ఈసారి పెంచమని చెప్పి అది పెంచలేదు. గిరిజనులకు అనేక విధాల వాగ్దానాలు చేసినారు. ఇదే ముఖ్యమంత్రి, ఆ రోజు అపోజిషన్ లీడరుగా గిరిజనుల దగ్గరకు పోయినారు. అయ్యా లంబాడాలకు తాండాలు ఏర్పాటు చేస్తామని, స్వయంపరిపాలన మీకు ఇస్తామని, మేము అధికారంలోకి రాగానే తాండాలు అన్నీటిని గ్రామ పంచాయితీలుగా డిక్లేర్ చేస్తామని చెప్పారు. 4 సంవత్సరాలు అయినది, తాండాలు ఎక్కడికి పోయినాయి, గ్రామ పంచాయితీలు ఎక్కడికి పోయినాయి. నిన్న అక్కడకు పోతే వాళ్లు అందరు అమరణనిరాహార దీక్షకు కూర్చొని ఈ విధంగా ప్రభుత్వం మోసం చేస్తుంది. వాళ్లు ఏమి అడిగారు అంటే డెమాక్రసీ లోపల మేము పరిపాలనలో భాగస్వాములము అవుతాము. మా తాండాలో ఏదో ఒక తృప్తి. మా పరిపాలన మేము చేసుకుంటాము. ప్రజాస్వామ్యంలో తృప్తిని కల్గ చేయడానికి ఏర్పాటు చేయమని అందరు కూడా రిక్వెస్టు చేస్తే అతిలేదు, గతిలేదు, మోసపూరితమైన మాటలు మాట్లాడారు. ఓట్లు అయితే వేయించుకున్నారు కాని ఒక్క విషయంలో వారికి సరైన సాయం చేయడంలేదు. అదే విధంగా గోండ్లు, కోయలు కాని అటవి ప్రాంతంలో ఉన్నటువంటి వాళ్లు , అమాయిక ప్రజానీకానికి సంబంధించిన కార్యక్రమాలు. ఐటిడిఏలను ఎవరైనాపోయి చూస్తున్నారా? రెవ్యూ చేస్తున్నారా? దానికి ఏమైనా నిధులు ఇస్తున్నారా? కేటాయింపులు ఏమైనా చేశారా? ఐటిడిఎలు అన్నీ కూడా ఎక్కడికక్కడ పడుకున్నాయి. అక్కడ ఏమైనా సరైన పర్యవేక్షణ లేకుండా ఈ నాడు మొత్తం ఐటిడిఎల పరిస్థితి దారుణంగా తయారు అయినది.

CHAIRMAN:- Please sit down. You spoke 2 hours 25 minutes. Please conclude.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: ఆ విధంగా దుర్మార్గమైన పరిపాలన చేసిన మీరు, గిరిజన తాండాలకు కాని లంబాడా తాండాలలోగాని గ్రామ పంచాయితీలు చేస్తారా? చేయరా? మీ పాలసీ ఏమిటో చెప్పాలి, చేయవలసిన అవసరం వున్నది. ఖచ్చితంగా చేసి తీరాలి, మా డిమాండ్. ఐటిడిఎలకు మీరు నిధులు పెంచాలి. అటు కేంద్రం ఇవ్వదు. కేంద్ర ప్రభుత్వం ఎంత బాధ్యతారాహిత్యంగా ఉంది. He may be an economist. అక్కడ ఉన్న ప్రధాన మంత్రికి తెలియదు. వారు అంటారు ఫస్టు క్లాస్ 60 శాతం మార్కులు వస్తే తప్పా స్కాలర్‌షిప్పు మేము ఇవ్వము, రిఎంబర్సు చేయమని చెప్పి రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు ఇస్తున్నారు. ఇక్కడ ఉన్న ప్రభుత్వం మాట్లాడదు. ఇప్పు టికి 40 శాతం పిల్లలు స్కూలుకు పోవడం లేదు. హాస్టలుకు రావడం లేదు ఆ పరిస్థితి వున్నది. అందులో గిరిజనులలో ఇంకా దారుణం ఇప్పటికి 75 శాతం నుంచి 80 శాతం గిరిజనులు ఇప్పటికి చదువులేదు, అటువంటి దారుణమైన పరిస్థితిలో వాళ్లు వుంటే 60 శాతం మార్కులు వచ్చిన వాళ్లకు స్కాలర్‌షిప్పు ఇస్తాము లేని వాళ్లకు గాలికి వదిలివేస్తామంటే ఇది బాధ్యతా రాహిత్యం కాకపోతే ఏమి అవుతుందో చెప్పాలని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. We all give respect to the chair. అదే విధంగా వెనుకబడిన తరగతుల పరిస్థితి ఎంత దారుణంగా వుందో ఒకసారి ఆలోచన చేయండి. 2005-06 లో 355 కోట్ల రూపాయలు కేటాయిస్తే 298 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 2006-07లొ 391 కోట్ల రూపాయలు కేటాయిస్తే 172 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. అదే విధంగా 2007-08లో 537 కోట్ల రూపాయలు కేటాయిస్తే 188 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అంటే దీనితో ఏమి అర్థం చేసుకోవాలి. ఫస్టు ఆఫ్ ఆల్ దీనికి సరిపోయిన కేటాయింపులు ఇచ్చినా మీరు సరిగా ఖర్చు పెట్టకపోవడం ఏదో రకంగా ప్రతిసారి సంక్షేమానికి ఏదో విధంగా కట్ చేయండి, *వరికి వచ్చే సరికి మీరు నిధులు విడుదల చేయకుండా నిలుపుదల చేస్తావున్నది వాస్తవం కాదా చెప్పవలసిందిగా తెలిచేస్తున్నాను. ఒకవైపు వికలాంగులు ఇబ్బందులు పడుతావుంటే, ఉద్యమాలు చేపడుతావుంటే వాళ్లకు అనేక రకాలైనా హామీలు ఇచ్చారు. వాళ్లకి పెన్షన్ను, మిగతా సదుపాయాలు కల్పుచేస్తామని చెప్పి ప్రభుత్వం ఇంతవరకు వారికి బడ్జెటు కేటాయింపులు చేయకపోవడం వల్ల ఏవిధంగా హామీ నెరవేరుస్తారో ఆ విషయాన్ని ఫైనాన్సు మినిష్టర్ చెప్పాలని తెలియచేస్తున్నాను. ఆ రోజు మేము ప్రవేశపెట్టిన డ్వాక్రా గురించి ఇవాళ గొప్పగా చెప్పుకున్నారు. డ్వాక్రా* గ్రూపులకు మేము ఏదో చేసినామని చెప్పి. దేశం అంతా పాలిస్తున్నారు కదా మీరు పరిపాలించే రాష్ట్రాలలో ఎందుకు లేవు? ఎంతో నిబద్ధతతో పేద మహిళలను ఐక్యం చేయాలని వాళ్లను అనేక రకాలుగా ఆదుకోవడానికి ఏర్పాటు చేసిన ఆ గ్రూపులను మీరు ఏవిధంగా ఆదుకుంటున్నారు, ఏదో పావల వడ్డీ ఇచ్చి దులిపివేసుకోవడం కాదు. It is a social revolution in this State. దానిని మీరు జాగ్రత్తగా అర్థం చేసుకొని దానికి తగ్గట్టుగా వాళ్లకు సహకరించాలని చెప్పి తెలియచేసుకుంటున్నాను. మొత్తం పెద్ద మోసం ఏమంటే మైనారిటీలకు సంబంధించి ఇద్దరు అమ్మాయిలను ముఖ్యమంత్రిగారు వాళ్లను ఆశ్వీరదిస్తున్నట్లు ఫోటో తీయించుకున్నారు. ఎన్నో లక్షల మంది మైనారిటి సోదరులకు కేటాయింపులు ఏమి ఇస్తారు? మీరు ప్రచారం చేసుకోడానికి 10 కోట్ల రూపాయలు పెట్టి స్టూడియో కట్టేసుకొని అక్కడికి పిలిపించుకొని ఫోటోలు తీయడానికి ఈ నాడు మైనారిటీస్ పనికి వచ్చేది. తరతరాలుగా మీకు ఓట్లు వేసి గెలిపిస్తున్నారు. వాళ్లకి బడ్జెట్ కేటాయింపులు ఏ మాత్రం ఉన్నాయి, వాళ్లకి మీరు ఏ విధంగా చేస్తున్నారో మీరు చెప్పాలని చెప్పి తెలియచేస్తున్నాను.

మ.1.10

పెరిగిన బడ్జెటు అయిన కనీసం వారికి ఎందుకు ఇవ్వలేకబోతున్నారో ఆ విషయం కూడా చెప్పాలని తెలియజేస్తున్నాను. అదే విధంగా సెంట్రల్ అసిస్టెన్స్ గురించి పెద్దగా చెప్పుతూ వుంటారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఎవరికి మెజారిటీ వచ్చి పార్లమెంట్ మెంబరులు ఎవరు ఎక్కువ వుంటే కేంద్రములో వారి ప్రభుత్వం

ఏర్పడడానికి అవకాశం వుంది. కనుక ఎంతో శక్తి వంతమైన యం.పి.,లు వున్నందున మీరు కేంద్రము నుంచి ఎక్కువ నిధులు తేవాలి. మరి ఏమి చేసినారండీ? నిన్న సెంట్రల్ అసిస్టెన్స్‌తో 90 శాతం సబ్సిడీతో మొత్తం ప్రాజెక్టులు చేపట్టడానికి కేంద్రం కొన్ని ప్రాజెక్టులు ప్రకటిస్తే, ఒక్కగానొక్క ప్రాజెక్టు లేదండి మన ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఇరిగేషన్ ప్రాజెక్టులలో మీరు ఈ రోజు మాట్లాడుతున్నారు. మేము కేంద్రములో ఎలగబెట్టుతున్నామని చెప్పి ఏ ఒకటి కూడా పూర్తి చేయకపోవడం తీవ్ర అన్యాయం. కాంగ్రెస్ పార్టీ కేంద్రములో అధికారములోకి వస్తే, రాష్ట్రం అన్యాయమునకు గురి అయింది. ప్రతిసారి రాష్ట్రాన్ని అన్యాయమునకు గురి చేస్తుంది. ఈ సారి కూడా తీవ్రమైన అన్యాయమునకు గురి చేస్తున్నారని తెలియజేస్తున్నాను. రెల్వేలు గాని, ప్రతి దగ్గర కూడా అన్యాయానికి గురి చేస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్లు పరిస్థితి ఎంతో దారుణంగా వున్నది. పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, మేము ఏదో నిర్వీర్యము చేసినట్లు, వీరు ఏదో బలోపేతం చేస్తున్నట్లు మాట్లాడిన మహానుభావులు ఈనాడు పంచాయితీ రాజ్ వ్యవస్థలో మొన్న మా వారి నాయకత్వంలో including Congress party కి సంబంధించిన యం.పి.టి.సి.,లు నాయకులు పోతే వారిని తీసుకొని పోయి జైలులో పెడుతున్నారు. మహిళలు అనే గౌరవము లేకుండా పుస్తెలు తెంపుకొని వాళ్లను జైలులో పెట్టిన దుర్మార్గమైన ప్రభుత్వం మీది. వాళ్లకు ఏవిధంగానూ లోకల్ బాడీస్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. ఖచ్చితంగా లోకల్ బ్యాడీస్‌కు అధికారాలు, నిధులు, విధులు కేటాయిస్తే తప్ప సమస్యలు పరిష్కారము కావు. ఆ విషయాలు కూడా చెప్పాలని కోరుతున్నాను.

(INTERRUPTIONS)

ఈ రోజు unorganised సెక్టారు వున్నది. చాలా మంది కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ,అనార్గనైజ్డ్ సెక్టార్స్ వాళ్ల నెవరిని కూడా మీరు పట్టించుకున్న పాపాన పోలేదు. హౌజింగ్ మీద నిన్న చాలా చర్చ జరిగింది. ఇప్పుడు మీరు ఏమో, సమయం లేదని అంటున్నారు. నా దగ్గర చాలా కథ వున్నది. ఆ హౌజింగ్‌ను మీరు మొత్తం మోస పూరితమైన కార్యక్రమంగా మార్చి వేసినారు, దానికి కూడా జవాబు చెప్పాలని తెలియజేస్తున్నాను. ఈ నాలుగు సంవత్సరాలలో లక్ష ముప్పయి వేల మంది గవర్నమెంట్ ఎంప్లాయిస్ రిటైర్ అయినారు. మీరు ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు? మేము అప్పుడు ఏమో ఉద్యోగాలు ఇవ్వనట్లుగా, మీరు ఊరు ఊరు తిరిగి ప్రచారము చేసుకున్నారు. రెండున్నర లక్షల మందికి కొత్తగా ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రకటన చేశారు, ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో, వున్న వారిని కూడా ఏ విధంగా తీసివేస్తున్నారో, దానికి కూడా మీరు జవాబు చెప్పాలని, సింగరేణి కాలరీస్‌ను గాని పబ్లిక్ అండర్ టేకింగ్స్‌లో గాన ఏ విధంగా మీరు మోసము చేస్తున్నారో అవన్నీ కూడా చెప్పాలని కోరుతున్నాను.. ఈనాడు స్వర్ణ యుగం గురించి ముఖ్య మంత్రి గారు చెబుతున్నారు. నాది గుప్తుల స్వర్ణ యుగమని చెబుతున్నారు. అధ్యక్షా, ఎప్పుడైనా గానీ పరిపాలన చేసే వ్యక్తులకు తప్పనిసరిగా ప్రజల యొక్క పరిస్థితులు, నైసర్గిక పరిస్థితి, వాళ్ల యొక్క కల్చర్, వాళ్ల యొక్క హిస్టరి అన్ని తెలిసి వుండాలి. మరి ఆయనకు తెలిసి మాట్లాడుతున్నారో, తెలియక మాట్లాడుతున్నారో తెలియదు గాని, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినటువంటి యొక్క వాస్తవం the so called Golden Era of the India history అక్కడ దళితులు, అక్కడ వున్నటువంటి అట్టడుగు వర్గాల పేద ప్రజలు పడిన అవస్థలు ఒకసారి చదివి నేర్చుకుంటే కనుక ఖచ్చితముగా ఇదే స్వర్ణ యుగం అంటే మీకు, మీ కుటుంబానికి, మీకు సంబంధించిన వ్యక్తులకు, మీ వర్గానికి ఇది స్వర్ణ యుగంగా వుండవచ్చు గాని పేద ప్రజలకు ఇది స్వర్ణ యుగం కాదు. వారి పాలిట శాపంగా మారింది. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, చరిత్రకారులు సరిగా గుర్తించకపోవచ్చు. చరిత్రకారులు కొన్ని మాటలు వ్రాయకపోవచ్చును. మహానుబావుడు శ్రీ శ్రీ అనట్లుగా " ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం నర జాతి చరిత్ర సమస్తం పర పీడన

పరాయణత్వం " అనే విధంగా ప్రజలు అనేక రకాలుగా ఇబ్బంది పడినట్లుగా తెలుస్తుంది. ఈ చరిత్రను ఎవరు వ్రాసారండి? వాళ్ల కడుపు కోసమో, వాళ్ల తిండి కోసమో, existence కోసము బాధపడుతున్నటువంటి ఆ జనాల తరుపున ఈనాడు మీరు ఏ విధంగా చరిత్ర లేకుండా తెలియని చరిత్ర ఏదో వక్రీకరించే పద్ధతిలో మనకు ఏదో పెద్దగా విషయాలు తెలిసినట్లుగా ఈనాడు వాళ్లు మాట్లాడుతున్నారు. ఇది స్వర్ణ యుగం కాదు. ఆ విషయాన్ని ఒక సారి మీరు తెలుసుకోవాలి. మీకు వుండ వచ్చు స్వర్ణ యుగం నాకు ఎలాంటి అభ్యంతరము లేదు. మీ మట్టుకు, మీ కుటుంబం మట్టుకు, మీకు సంబంధించనటు వంటి అందరికి మీరు దోచిపెడుతున్నారు. మొన్న ఒక మిత్రుడు చెప్పుతున్నాడు. 500 మంది 100 కోట్ల కంటే ఎక్కువ సంపాదించారు. అదే విధంగా 100 మంది 500 కోట్లు సంపాదించారని. ఈ విధంగా రాష్ట్రాన్ని నిలువు దోపిడి చేసుకుంటూ దానిని మీరు స్వర్ణ యుగంగా మీ మట్టుకు, మీ చుట్టు వున్న వ్యక్తుల స్వర్ణ యుగం మీకు కనబడుతు వుండవచ్చుమో, గాని పేద ప్రజలకు సంబంధించినంత వరకు ఇది స్వర్ణ యుగం కాదు. చావోలాంటి మహానుభావుడిని కోట్ చేయండి. మహా రాజు అతను పేదల కోసం తపించినాడు. రాజ్యంలో సమానత్వం తీసుకొని రావడానికి చావో లాంటి వ్యక్తుల యుగాన్ని స్వర్ణయుగంగా భావిస్తాము. అలాంటి వ్యక్తులు చేసినటువంటి ప్రయత్నాలను మేము కొనియాడుతాము. చరిత్ర నేర్చుకొని మాట్లాడండని నేను చెప్పదలుచుకున్నాను అధ్యక్షా, ఈనాడు తనకు, తన చుట్టు వున్న వ్యక్తుల కోసమే ఈనాడు పరిపాలన చేయాలిసింది కాదు. ఆ రోజు చాణిక్యుడు ఒక విషయం చెప్పారు. చేప నీళ్ల కోసం తన నోరు తెరచి నోరును మూసినప్పుడ్లు మనకు చాలా అనుమానాలు కలుగుతుంటాయి. ఆ విధంగా పరిపాలన చేసే వ్యక్తులు ఏదో చేస్తున్నారని అనుమానంగా చూస్తుంటారు. దాని గురించి పెద్దగా పట్టించుకోవలసిన అవసరం లేదు. కాని, ఎప్పుడైతే నీ అవినీతి హద్దు మీరినటువంటి అవినీతి ప్రజా జీవితాన్ని మొత్తం ఎప్పుడైతే నీవు భ్రష్టు పట్టించి పాలన చేసినావో, ఆ పరిపాలనను ఏ మాత్రము కూడా క్షమించ కూడదని చాణిక్యుడు ఎప్పుడో చెప్పాడు. ఈనాడు మీరు చేస్తున్నటువంటిది ఏమిటి? మొత్తం వ్యవస్థను నాశనం చేస్తున్నావు. నీకు వచ్చిన అధికారముతో, నీకు వచ్చిన సంపాదనతో, డబ్బుతో మొత్తం వ్యవస్థను నాశనం చేస్తున్నావు. అన్ని వ్యవస్థలను నాశం చేస్తున్నావు.

ఛైర్మన్ః దేవేందర్ గౌడ్ గారు please sit down.

మ.1.20

కాని ఆ దొంగలు ఏమి చేస్తారంటే, కౌటిల్యుడి ఇంటికి పోయి....

ఛైర్మన్ : పాటూరి రామయ్యగారూ..... మీరు నాన్‌అఫీషియల్ రిజల్యూషన్ మూవ్ చేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఇదెట్లా సార్?

ఛైర్మన్ : గౌడ్‌గారూ ప్లీజ్ కూర్చోండి.

(శ్రీ టి. దేవేందర్ గౌడ్ తన చర్చను ముగించేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా శాసనసభ్యురాళ్లు పోడియం దగ్గరకు వచ్చి అంతరాయం కల్గించసాగారు)

# అనధికార తీర్మానాలు

శ్రీ  పాటూరు రామయ్య : అధ్యక్షా "ఎస్.సి.లు, ఎస్.టి.లు, బి.సి.లకు, అల్ప సంఖ్యాక వర్గాల వారికీ జనాభాలో వారి వారి నిష్పత్తికి అనుగుణంగా నిధులను కేటాయించేందుకూ ఎస్.సి.లు, ఎస్.టి.ల విషయంలో చేసిన విధంగా అల్ప సంఖ్యాక వర్గాలకు కూడా ఉప ప్రణాళిక రూపొందించేందుకూ, మహిళల, వికలాంగుల ప్రత్యేక సమస్యలను దృష్టిలో వుంచుకుని ప్రస్తుత బడ్జెటులో వారికి కేటాయింపులను పెంచేందుకూ తక్షణ చర్యలను తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది. "

ఛైర్మన్ః మోషన్ మూవ్డ్

(పోడియం దగ్గర ఉన్న గౌ.సభ్యురాళ్లు అంతరాయం కల్గిస్తూనే ఉన్నారు)

శ్రీ సున్నం రాజయ్య : "వృత్తులను పరిరక్షించేందుకు,  చేతి వృత్తుల వారి సంక్షేమం కొరకు బడ్జెటులో నిధులను పెంచేందుకూ, వారి ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలను రూపొందించేందుకూ, చేతి వృత్తుల వారి సమస్యలను అధ్యయనం చేసేందుకు నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయుటకూ, ప్రతి కుటుంబానికి గృహాన్ని , 2.5 ఎకరాల మాగాణి భూమి లేదా 5 ఎకరాల మెట్టభూమిని ఇచ్చేందుకూ, పింఛనులు ఇచ్చేందుకూ, పని షెడ్లు, ఉమ్మడి షెడ్లు నిర్మించేందుకూ, పావలా వడ్డీకే ఋణాలను ఇచ్చేందుకూ, వృత్తులపై విధిస్తున్న పన్నును రద్దు చేసేందుకూ, ఉచిత బీమా సౌకర్యం కల్పించేందుకూ, ప్రమాదాలలో మరణించిన వారికి రూ. 2.00 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేందుకూ, వారిపై జరుగుతున్న సామాజిక దాడులను, అత్యాచారాలను, సాంఘిక బహిష్కరణలను నిరోధించేందుకూ తక్షణ చర్యలను తీసుకోవాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.  "

ఛైర్మన్ : మోషన్ మూవ్డ్ డి. కె. అరుణగారూ మాట్లాడండి....

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు,  శ్రీ దేవేందర్ గౌడ్‌కు అవకాశం ఇవ్వవలసిందిగా అంతరాయం కల్గించసాగారు)

(ఈ దశలో సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీలకు చెందిన గౌ.సభ్యులు కూడా శ్రీ దేవేందర్ గౌడ్‌కు అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు)

ఛైర్మన్ : దేవేందర్ గౌడ్‌గారూ  రెండు నిమిషాల్లో ముగించండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :  స్పీకర్ సార్, ఒక వ్యక్తికి అధికారం ఇస్తే ఏమి చేస్తారు అధ్యక్షా?  ఆ అధికారాన్ని దుర్వినియోగపరిచే పద్ధతిలో వ్యవహరిస్తాడు.  నా దగ్గరేమో లిస్టు ఉంది.  మీరు టైమ్ లేదంటున్నారు.

ఈ రోజు కూడా దినపత్రికలో వచ్చింది. పులివెందుల నియోజకవర్గానికి సంబంధించి పేపర్లో వచ్చింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ. 1023 కోట్ల అంచనాలతో రైల్వే ట్రాక్ వేస్తుండగా, అందులో 50 శాతం స్టేట్ గవర్నమెంట్ ఇస్తానని ఒప్పుకుంది. ఎవరైనా రైల్వే ట్రాక్ కోసం ఖర్చు పెట్టారా గతంలో? స్టేట్ గవర్నమెంట్ తరఫున రూ. 500 కోట్లు ఇస్తామని ఎవరైనా వ్రాసి ఇస్తారా? ఐఐఐటి లు అక్కడనే, రింగు రోడ్డులు అక్కడే. మొత్తం అన్నీ అక్కడే. మా దగ్గరేమో భూములు అమ్మాలి, అక్కడేమో పెట్టాలా? ......

ఛైర్మన్ : కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఏదేమైనా అధ్యక్షా, వీళ్లు చేస్తున్న పాపాలకు రేపు తప్పకుండా మూల్యం చెల్లించుకుంటారు. విజయదశమి వస్తాది. ఆ రోజున ఆయుధాలు పట్టుకుని పేద ప్రజలందరూ కదిలిన నాడు, ఓటు అనే ఆయుధాన్ని తీసుకుని బయటకెళ్లిన నాడు దుర్యోధనుడు, తన 99 మంది తమ్ముళ్లు ఉన్నా, వాళ్లందర్నీ నమ్ముకున్నా, ఆ రోజు ఏ విధంగా అయితే దుర్యోధనుడు నీళ్లల్లో దాక్కున్నాడో ఆ పరిస్థితి ఏర్పడుతుంది రాజశేఖర్ రెడ్డిగారూ. వీళ్లందరూ మీ వెంట వస్తారని అనుకోవడం పొరపాటు. నువ్వు చేస్తున్న దుర్మార్గపు పనులకు నువ్వు ఖచ్చితంగా మూల్యం చెల్లించుకుంటావు. You are the last Mount Baton. లార్డ్ మౌంట్ బాటన్‌లాగా చిట్టచివరి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా చరిత్రలోకి ఎక్కిపోతారు. నమ్మిన ప్రజలకు చేసిన ద్రోహానికి, నమ్మిన ప్రజానీకాన్ని అడ్డం పెట్టుకుని, ప్రజాస్వామ్య ముసుగులో , ముఖ్యమంత్రి కావాలనే ఏకైక ధ్యేయంతో అధికారంలోకి వచ్చి చేస్తున్న లూటీకి తగిన మూల్యం మీరు చెల్లించుకుంటారు. ఆనాడు సహజ కవచ కుండలాలతో ఉన్న కర్ణుడు దుర్యోధనుడికి సహాయపడలేదు. అదే విధంగా ఆనాడు శకుని నాకు తెలివితేటలు ఉన్నాయి కదా అనుకున్నా, ఆ శకుని కూడా అడ్డం రాలేదు. కాబట్టి ఈనాడు మీకు డప్పు కొడుతున్న ఎమ్.ఎల్.ఏ.లు ఎవరూ మీకు అడ్డం రారు. ఆ నూరు మంది కౌరవుల్లాగా మీరూ రేపు కనుమరగయిపోతారనే విషయాన్ని మరచిపోవద్దు. ఒకవైపేమో 610 జి.ఓ. అమలు చేయరు. తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తారు. ప్రతి దానికీ రాజీవ్ గాంధీ పేరు, సోనియా గాంధీ పేరు పెడతారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎన్టీఆర్ పేరు పెట్టమంటే, రాజీవ్ గాంధీ పేరు పెడతారు...........

(మైక్ కట్ చేయబడింది )

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఛైర్మన్ : డి.కె. అరుణగారు ......

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మీకు ధన్యవాదాలూ కూడా చెప్పొద్దా అధ్యక్షా?

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, 2008-09 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేశంలోనే అతి పెద్ద బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రిగారు సభలో ప్రవేశపెట్టారు. ఒక కోటి, నాలుగు వందల ముప్పై ఆరు లక్షల ఏభై అయిదు వేల రూ.లతో ప్రతిపాదించిన రాష్ట్ర బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు సంతోషిస్తున్నాను.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

అలాగే, ఈ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి గౌ.ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు.....

Mr Speaker: The House is adjourned to meet again at 8.30 A.M. on Monday the 25th February, 2008.

(Then the House adjourned at 1.29 P.M. to meet again at 8.30 A.M. on Monday the 25th Feb, 2008)